Scott. II—48—21,640-19-1-17.

# Home (1918) Department.

Miscellaneous

Ordinary SERIES.

**G.O. No.** 1312

**DATED** 15-7-18

INDEXED

416

**[Despatch Abstract.]**

Guntur district conference

Recording the resolutions passed at the 27th ------ held at Sattenapalli in June 1918.

C No. 4317 Home 1
12. 5. 19

W. V. G.

10 MAY 1919

FROM

The President / Secretaries,

*The District Association,*

GUNTUR.

To The Secretary to the Government of Madras.

Sir,

I have the honour to submit herewith a copy of the report of the 27th District Conference held at Sattenapalli last year and invite your kind consideration particularly in regard to resolutions 10, 11, & 13 to 19 printed on pages 8 to 12 and also resolutions 22, 24 & 26 printed on pages 15, 16, & 17 respectively.

I pray, in conclusion, that the Government may be pleased to take such steps as are necessary to remove the evils complained of.

I have the honour to be
Sir
Your most obedient servant
V. Subba Rao
Secretary
8. 5. 1919.

Scott. II 8 (c).—12-1-15.

# NOTES.



Home Ms. Dept

Letter. Rc 4317-1 / 20.5.19

To Ref

The Secretary,

The Dt. Association,

Guntur.

Sir,

I am directed to acknowledge receipt of your letter dated the 8th May 19, forwarding a copy of the ~~resolutions~~ report of the 27th Dt. Conference held at Sattenapalli last year.

Tel 14.5.19

Sd 20.5.19

Pred 17.5.19

O.M. Rc 4317-2 / 20.5.19

~~In forwarding herewith a copy of the report of the 27th Dt. Conference held at Sattenapalli last year,~~ ~~the~~ the Telugu Translator to Coll.r is requested to furnish the Coll.r with translations of resolution nos. 10, 11, 13 to 19, 22, 24 and 26 contained ~~therein~~ in the accompanying report of the 27th Dt. Conference held at Sattenapalli last year.

Tel 14.5.19

Pred 17.5.19

Sd 20.5.19

244

Desp 7/s 20.5.19

To The Telugu Translator to Coll.

O.M. with report.

Desp 7/s 20.5.19

Sd 20/5

C.No 4868 H Misc

C.F. 29—9,886—22-1-18

28.8.4
3

Home ( Miscellaneous ) DEPARTMENT

P.R.S.

Received ................ 191    Registered 22 JUN 1919 191

Subject

Furnishing translations in English of certain resolutions.

| Enclosures. |
|---|
| No. |
| Spare copies |

Dis No. 149 of 1919.

Station Madras    Dated the 20th June 1919.

From (Name) M.R.Ry. C.Bhaskara Rao Nayudu Garu, B.A.,

(Designation) Acting Telugu Translator to Government,

To The Secretary to the Government of Madras,

Home (Miscellaneous ) Department.

Sir,

I have the honour to furnish translations of certain resolutions in the report of the 27th Guntur District Conference received with Memorandum No. 4317-2, dated the 20th May 1919 and returned herewith.

I have the honour to be,
Sir,
Your most obedient servant,

C Bhaskara Row.
21-6-19.

Ag. Telugu Translator to Government.

Resolution No. 10.

Compulsory Education.

---

This meeting recommends to the Government that, as the giving of free and compulsory education is essential for the spread of education among the people, it is necessary for the imparting of such education, that a proper law should soon be enacted, and that it is necessary that at least the Municipalities should be duly empowered to give such education and be provided with funds and other facilities.

Mover.- Mr. Nyapati Narayana Row.
Seconder.- ,, Tulluri Mukteswara Row.

Resolution No. 11.

1. This meeting urges on the Government the necessity of opening Telegraph Offices in the villages of Sattenapalli and Macherla.

2. This meeting recommends to the Government that, as the present system of the post intended for Sattenapalli being conveyed first to Narasaraopet and thence to Sattenapalli is a source of unnecessary delay and loss to the people, to trade and to commerce, it is very necessary to arrange for the post being taken direct from the Sattenapalli station to Sattenapalli.

Mover.- Mr. Kota Chidambara Row.
Seconder.- ,, Kattamudi Narasimham.

Resolution No. 13.

Forests.

(a) This meeting urges on the Government that in reserving forests, it is necessary that a forest in the vicinity of a particular

particular village should be made a reserve attached to that village and that pasture lands therein should be leased out to that village;

(b) and prays to Government that, as under the present system of 'coupes' for dry fuel, the people ordinarily find it difficult to obtain fuel, arrangements may be made for granting permits for head-loads in forests in the vicinity of villages;

(c) that, as the time limit of six months for the lease of pasture lands causes inconvenience in the matter of cattle-grazing, it may be increased taking into consideration the condition of the different villages.

Mover.- Mr. Battula Chinavenkayya.
Seconder.- ,, Battula Pitchayya.

Resolution No.14.

As medical aid in this District is inadequate, this meeting is of opinion that it is necessary to open medical dispensaries in the villages of Prattipadu, Karempudi, Amaravati, Krosuru, Chimakurti, Kollipara, Kanagala, Nizampatnam, Chilukaluripeta, Pedanandipadu, Tadikonda, Duggirala, Amritaluru, and Pedacherakuru, and it requests the Government and the District Board to establish such medical institutions.

President.

Resolution No.15.
Anent water sluices in wet lands.

(a) As under the resluicing system the old sluices were removed, the extent of the ayacut was increased and the number of sluices decreased, and as a consequence of this, the channels do not contain the full supply that ought to be in them, and the F.L.S. water level is not maintained, as the water supply provided by the authorities without considering the nature of the lands, is inadequate for them; as under the new arrangements (re-sluicing system), the former



former water channels had to be given up; and as the owners of adjoining lands not allowing channels being dug from the new sluices through their lands, some lands do not get any supply at all, and many do not get a supply in time with the result that great loss is caused to crops, this meeting urges the necessity of changing the present re-sluicing system and constituting a committee comprised of leading ryots and officials to rectify the defects.

(b) It prays to Government that, as on account of the natural flow of water in certain tracts in the Kistna Western Delta, without any exertion on the part of the ryot, those lands have become unfit for dry cultivation and as on account of water running over them certain lands have become brackish and great loss is caused owing to dry crops not growing on them, those lands also may be classed under wet and water supplied.

(c) As Mr. J.B.Lutman has arranged with the Executive Engineer for the introduction of the re-sluicing system referred to in Resolution No.15 (a), as the former officer has not listened to the many representations made in person and in writing regarding the troubles which the ryots directly experience owing to defects in such arrangement, and as he, without complying with the request of the ryots asking him to make an inspection personally, has rejected the memorials of the ryots with an unreasonable obstinacy to see that his arrangements are carried out, there can be no room for justice being done so long as he remains in power in this Delta. This meeting therefore urges on the Government the necessity of transferring him from here.

(d) As the drainage channels in the Kistna Western Delta are in disrepair and as the drains have not been increased in proportion to the great increase in the extent of the wet ayacut, loss is caused to the crops by inundation. This meeting therefore urges on the Government the great necessity of providing facilities for drainage

drainage by widening old drains and digging new ones.

Mover.- Mr. Chintamneni Bhavayya.

Supporters.- Mr. Saranam Ramaswami Choudari.
Mr. Mandava Venkayya.
Mr. Abbineni Raghava Chowdari
Mr. Konda Venkatappayya.

Resolution No.16.

This meeting is of opinion that it is unnecessary that the Madras Government should reside on the Nilgiris every year from April to September during the summer, that that is a source of pecuniary loss, and that it is necessary to put a stop to the practice.

Mover.- The President.

Resolution No. 17.

The absence of an embankment from Sitanagaram to the Vykunthapuram hill, causes trouble to the people frequently going to the villages of Penumaka, Vundavalli, Krishtayapalem, Venkatapalem, Yerrapalem, Nowluru, Betapudi, Nirukonda, Ragipudi, Mandadam, Malkapuram, etc. and entails a great loss both of crops and cattle. This meeting therefore prays that the Government may get the embankment constructed immediately.

Mover.- Mr. Penumaka Narasimham, Penumaka.

Seconder.- Mr. Nallapati Hanumanta Row, Nowluru.

Resolution No.18.

This meeting recommends to the Government that, as the present pay of village officers is very low, it should be raised by 35 per cent., that they should be paid batta when they go to the Taluk office etc., on Government business, and that Karnams who have once passed the Survey Training Test should not be again and again made to go through the course.

This meeting states that the reasons adduced by the Hon'ble Mr. Atkinson in this connection in the Legislative Council are not proper and



and expressed its disapproval of the same.

Mover.- Mr. Puchcha Sriramasarma.

Seconder.- Mr. Tondapi Suryanarayana.

Resolution No.19.

This meeting requests the Government to approve of the Kistna Reservoir Irrigation Project and begin work as early as possible in order to develop agriculture in the dry taluks of this district and improve their economic condition.

Mover.- Mr. Attaluri Hayagriva Rao.

Supporters.-Mr. Bhimavaram Salakshana Row.
Mr. Battula Pichchayya.

Resolution No.22.

The D.P.W have abolished the wooden rafts (ballakats) in use formerly and gave first class iron rafts at first to some villages and assigned subsequently second class iron rafts for the whole delta. As these are small, it is not possible for many to get into it and great loss is caused to the ryots and coolies going to fields during agricultural seasons. It has happened that these rafts have been drowned and the people of some villages have thus died. This meeting therefore prays that the former wooden rafts should again be introduced or at least the first class rafts at first granted should be supplied at once.

Mover.-Mr. Puchcha Sriramasarma.

Seconder.-Mr. Uppuluri Kesava Rao.

Resolution No.24.

This meeting prays that as the spread of education is retarded though there are 1, 2 or 3 Result Schools in each of the big villages of Amritaluru, Modukuru, Kollipara, Kanagala, Karempudi,

Amaravati

Amaravati and Tadikonda, all the schools in the various villages may all be combined and converted into Elementary Higher Grade Schools at once.

Mover.- Mr. Yellepaddi Sambasiva Sastri.

Seconder.- Mr. Saram Ramaswami.

Resolution No.26.

As the drain called Tungabhadra between Jagarlamudi, Tenali Taluk, and Machavaram, Repalli Taluk, and the drain called Kollimarla drain which starts from Kollimarla, Bapatla Taluk and flows into the Tungabhadra have not been repaired for a long time, the crops on the dry and wet lands in villages adjoining these drains suffer. The meeting therefore requests the Government to widen the above drains and save the ryots from the loss caused to them.

Mover.- Mr. Manda Chinavenkayya.

Seconder.- Mr. Nyapati Narayana Rao.

~~Amendment.-~~

Amendment.- We pray that as the sluice between the drain in the village of Pedapalem in the Tenali Taluk and the big canal is small, and the water overflows and collects in the village, the Government may widen the sluice in order to remove that difficulty.

Mover.- Mr. Puchcha Sriramasarma.

Seconder.- Mr. Attaluru Venkatasubba Rao.

---

10 MAY 1919

# 1918. సంవత్సరములో

# జరిగిన

# 27వ గుంటూరుమండలసభ

# నివేదికము.

## సత్తెనపల్లి.

GOVERNMENT TRANSLATOR'S OFFICE ... 12 MAY 1919 ... MADRAS.

గుంటూరు వాణీముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.

1919.

# ౨౭వ గుంటూరు మండల సభ.

## అవతారిక.

27వ గుంటూరు మండలసభ శ్రీయుత న్యాపతి హనుమంతరావు పంతులుగారి యాజమాన్యముక్రింద సత్తెనపల్లిలో యెడ్వర్డు పార్కు హాలున కెదురుగ నుండు ప్రదేశములో నమర్చబడిన గొప్ప పందిలిలో 1918 సం॥ 5వ జూను తారీఖు సాయంకాలము 4 గంటలకు సమావేశమైనది. క్రిందటిరోజు(4-6-18)సాయంత్రము నియుక్తాధ్యక్షుల పిలుచుకొని వచ్చుటకు గుంటూరునకు మోటారుబండిని ఆహ్వానసంఘమువారు పంపియుండిరి. అందు రాజకీయ సభానియుక్తాధ్యక్షులు శ్రీయుత న్యాపతి హనుమంతరావుపంతులుగారును, జిల్లాగ్రంథాలయసభానియుక్తాధ్యక్షులు శ్రీయుత రాయసం వేంకటశివుడుపంతులుగారును శ్రీయుత కొండ వేంకటప్పయ్యపంతులుగారును మొదలగు ప్రముఖులు సాయంత్రంబయలుదేరి వచ్చియుండిరి. ఆ రాత్రి 12 గంటల రయిలుమీద, గుంటూరు, తూర్పుతాలూకాలనుంచి ప్రతినిధులు వచ్చియుండిరి. ప్రప్రథమమున 5వ తేది ఉదయం 7 గంటలకు సభ ప్రారంభమగునని ప్రకటింపబడినను ఆ రోజు రాదలచుకొన్న ప్రతినిధుల సౌకర్యమునకుగాను ఉదయమునకుమారుగ సాయంత్రం 2 గంటలకు సభ జరుపుటకు ఆహ్వానసంఘమువారు నిశ్చయించిరి. ప్రథమమున నగర సంకీర్తన గావింపబడినది. అధ్యక్షులు పట్టణ ముఖ్యవీధులగుండా గొప్ప ఉత్సవముతో సభామందిరమునకు గొంపోబడిరి. జను లందు

అత్యుత్సాహమును గనుబరచిరి. అన్ని వర్ణములవారును సభ నలంకరించిరి. అధ్యక్షులను వందేమాతరంకీర్తనలతో సభాభవనమునకు గొని వచ్చిరి. బందరు ఆంధ్రజాతీయకళాశాల విద్యార్థియగు శరణు రామస్వామిచౌదరిగారిచే జేయబడిన సంకీర్తన జాతీయగీతములతో సభ ప్రారంభమయ్యెను. సన్మానసభాధ్యక్షులగు ఉన్నవ లక్ష్మీనారాయణ, బారిష్టరుగారు హృదయపూర్వకముగ ప్రతినిధులకు స్వాగతమొనర్చి తమ వ్యాసమును మృదుమధురవాక్యములతో జదివి ప్రేక్షకుల నానందింపజేసిరి. తదుపరి శ్రీయుత కొండ వేంకటప్పయ్యపంతులుగారు అధ్యక్షు నెన్నుకొను తీర్మానము నుపపాదించు సందర్భమున ఇట్లనుడివిరి. "భ్రాతృప్రతినిధులారా! శ్రీయుత న్యాపతి హనుమంతరావుగారును, నేనును చిన్నతనమునుండియు ముఖ్యస్నేహితులము. వారిని నేను బాగా నెరుగుదును. ఈజిల్లాలో వారి నెరుగనివారు లేరని జెప్పుటకు నా కమితానందము గలుగుచున్నది. దేశసేవాతత్పరత్వముగల శాంతి స్వభావులు 17 సంవత్సరము లేక దీక్షతో గుంటూరుపట్టణ పారిశుధ్యసంఘసభ్యుడుగ నుండి యెడతెగని అభిలాషతో మానవసేవ జేసెను. పట్టణపారిశుధ్యసంఘోపాధ్యక్షుడుగను, పిమ్మట అధ్యక్షుడుగను స్వార్థత్యాగముతో జనరంజకముగ పనిజేసి ప్రభుత్వమువారి మన్ననకు, బాత్రులయిరి. దేశాభివృద్ధికి ప్రతి గొప్ప యుద్యమమును వారు లేనిది సాగించబడి నిర్వర్తింపబడి యుండలేదు. అందువలన వారి నీ సభాధ్యక్షతను స్వీకరించమని కోరుటకు నాకు అధికానందము గలుగుచున్నది." ఈతీర్మానము సక్రమముగా శ్రీయుత బి. యల్. నరసింహం బి. ఎ., బి. యల్. గారిచే నామోదింపబడి శ్రీయుత వెచ్చా లక్ష్మీనరసింహం, తిరుపతిరాయుడుగార్లచే బలపర్చబడినది. తరువాత సభాధ్యక్షులు న్యాపతి హనుమంతరావు పంతులుగారు సభావేదికపై నిలువబడి తమ గంభీరోపన్యాసమును 2 గంటల కాలమును జదివి ప్రేక్షకుల హృదయముల రంజింపజేసిరి. జాతీయసమస్యలను, స్థానికావసరముల సంక్షిప్తముగా విమర్శించి వారియభిప్రాయముల వెలిబుచ్చిరి. వారి యుపన్యాసము పూర్తియైన పిమ్మట విషయ నిర్ణయసభ్యుల



నెన్నుకొనబడి మరునాడు సభావేదికపై జర్చించవలసిన తీర్మానముల స్థిరపరుచుటకుగూడ పనిజేసిరి. ఈ సభ అవిఘ్నముగా 3 రోజులు ఎక్కువ యుత్సాహముతో, జరిగెను. ఆహ్వాన సంఘమువారు ఎక్కువశ్రమజేసి ప్రతినిధులకును ప్రేక్షకులకును తగిన వసతుల నేర్పరచిరి. సత్తెనపల్లి తాలూకా విద్యావంతులు, ధనవంతులు ఆహ్వానసంఘసభ్యులుగ జేరి తమ అపార దేశభక్తిని వెల్లడిజేసిరి. కార్యదర్శులు కోట చిదంబరం, వెచ్చా లక్ష్మీనరసింహంగార్లు మొదలగుప్రముఖులు ఎక్కువ నుత్సాహముతో పనిజేసి సభను జయప్రదముగావించిరి.

ఈ సభానిర్వహణమునకై విశేషించి పాటుబడినవారును మండలసంఘ కార్యదర్శియునైన నేతి హనుమంతరావు బి. ఎ., బి. యల్., గారు సభాకాలముననే కొంత రుగ్మతకులోనైరి గాని దాని సరకుసేయక సభాకార్యముల నిర్వర్తింపుచు సభను నిర్విఘ్నముగ సాగించిరిగాని ఆవ్యాధియే ప్రబలి తరువాత కొద్దిరోజులకు పరలోకగతులనుచేసెను. వారి కార్యదీక్ష ఓపిక మొదలగు సద్గుణములు వారి నెరింగిన వారలందరకును తెలిసియేయున్నవి. వారి మరణమున కెంతయు వగచుచు వారియాత్మకు శాంతిచేకూరుగాతయని ప్రార్థించుచున్నాము.

ఏకా లక్ష్మీనరసింహం,
మండలసంఘ కార్యదర్శి.

# తీర్మానములు.

---

### 1 వ తీర్మానము.

ప్రస్తుతపు మహాసంగ్రామములో మనప్రభుత్వమువారికిని మిత్రమండలివారికిని జయముగలుగుటకై యీసభవారు దైవమును ప్రార్థిస్తూవున్నారు.

అగ్రాసనాధిపతిగారు
సర్వజనాంగీకృతమయినది

### 2 వ తీర్మానము.

#### దేశభక్తుల మరణము.

భారతీయుల రాజకీయాందోళనకు స్వయముగతోడ్పడి, ద్రవ్యమునిచ్చి సహాయము చేసి భారతజాతీయాభివృద్ధికి బహువిధముల సహాయముగావించిన పరోపకారధురీణుడగు సర్ విలియం వెడర్ బర్న్ గారి మరణమువలన భారతలోకమునకు కలిగిన నష్టమునకు సభవారు చింతించుచున్నారు.

2 ప్రజ్ఞానిధులును ఆంధ్రఆంగ్లేయభాషలయందు పండితులునై గ్రంధరచనగావించి ఆంధ్రులకు గౌరవము కలిగించిన రెంటాల వేంకట సుబ్బారావుగారు పరలోకప్రాప్తిజెందినందులకు ఈసభవారుమిక్కిలి చింతించుచున్నారు.

అగ్రాసనాధిపతిగారు
సర్వజనాంగీకృతమయినది

### 3 వ తీర్మానము.

#### యుద్ధసహాయతీర్మానము,

భారతీయులకు సహేతుకమగు నిర్ణీత కాలములో స్వరాజ్యమొసంగుటకు నొక చిత్తు చట్టమును వెంటనే పార్లమెంటులో



ప్రవేశబెట్టి సాధ్యమయినంత త్వరలో దానిని శాసనముగా జేసి దేశీయ మహాజన సభ వారును మహమ్మదీయ సమితి వారును నిర్వచించిన రాజ్యాంగ సంస్కరణ విధానము నైనను వెంటనే అమలులోకి పెట్టియు, ఆయుధచట్టమును రద్దుచేసియు, రాజకీయ నేరారోపణలమీద శిక్షవిధించబడినవారిని వదలివేసి విచారణ లేకయే నిర్బంధప్రవాసము మొదలగు శిక్షలననుభవించుచున్న వారిని విడుదల చేసి దేశమున శాంతిరప్పించినారేకాని జనులు మనఃపూర్వకమైనయుత్సాహముతో ప్రకృతమున బ్రిటిషుసామ్రాజ్యమునకును, మనదేశమునకును సంప్రాప్తమైన యుపద్రవమును నివారించుటకు దొరతనమువారికి ధనసహాయముగాని జనసహాయముగాని నొసంగుటకవకాశముండదని వారికి యీసభవారు మనవిజేయుచున్నారు.

ఉ॥ చింతమనేని భావయ్యగారు
శ. స్వామిచౌదరిగారు
ఆ॥ వెలగపూడి సుబ్బారావుగారు
చీమకుర్తి బసవయ్యగారు
నండూరి పట్టాభిరామరాజుగారు
కోన వేంకటరాయశర్మగారు

### 4 వ తీర్మానము.

#### రాజ్యాంగ సంస్కరణములు.

(క) భారతీయులకు సహేతుకమగు నిర్ణీతకాలములో స్వరాజ్యమొసంగుటకు నొకచిత్తుచట్టమును వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి సాధ్యమైనంతత్వరలో శాసనముగా చేయవలెననియు, అందుప్రథమమున అధమము దేశీయసభవారిచేతను అఖిలభారతమహమ్మదీయ సంఘమువారిచేతను నిర్వచితమైన రాజ్యాంగసంస్కరణములనైనను వెంటనే అమలులోనికి వచ్చునట్లుశాసించుట అవసరమనియు ఈసభవారభిప్రాయపడుచున్నారు.

(చ )ఇదివరలో ఇండియాదేశపు మంత్రిగారు ప్రకటించెదమని వాగ్దానముచేసిన సంస్కరణ విధానమును ప్రస్తుతము ప్రకటించుట ఆపి

తిమని పార్లమెంటుసభలో వారు చెప్పిన వాక్యములను ఈ సభవారు అమితమైన అసంతృప్తిని తెల్పుచు అట్టి సంస్కరణములను వెంటనే ప్రచురింపవలెనని ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ఉపపాదకులు—కొండ వేంకటప్పయ్యపంతులుగారు
ఆమోదకులు—అబ్బినేని రాఘవ చౌదరిగారు
నండూరి పట్టాభిరామరాజుగారు

## 5 వ తీర్మానము.

### దేశరక్షకబలము.

(క) దేశసంరక్షణార్థము ఇండియా డిఫెన్సు ఫోర్సును (దేశసంరక్షక సేనను) బలపరచి అభివృద్ధిచేసి పౌరసేనగా (Citizen Army) నేర్పాటుచేయుట ఆవశ్యకమనియు.

(చ) దొరతనమువారు కోరినప్రకారం ఇండియా సంరక్షణార్థమును సామ్రాజ్య సంరక్షణార్థమును యుద్ధభటులుగ చేరుట అవసరమని ప్రజల ప్రబోధించుచు ఆంధ్రులే సైనికులుగానుండి ఆంధ్రులేకమీషన్ నాయకులగానుండు పటాలములను కొన్నిటిని ఏర్పరుచు టావశ్యకమనియు ఈ సభవారభిప్రాయపడుచున్నారు.

ఉ॥ ఉన్నవ లక్ష్మీనారాయణగారు
ఆ॥ అత్తలూరి వేంకటసుబ్బారావుగారు
అక్కిరాజు వాసుదేవరావుగారు

## 6 వ తీర్మానము.

### ఆంధ్రరాష్ట్ర తీర్మానము.

పరిపాలనా సౌష్టవమునకును స్వరాజ్యాదర్శము లనుభవించుటకునుతత్ ఫల ప్రాప్తికిని అవసరమైన కార్యపద్ధతులను ఆచరించుటకును సాధ్యమైనంతవరకు రాష్ట్రనిర్మాణము భాషాప్రయుక్తపద్ధతిని అనుసరించి యుండవలయును గావున ఆంధ్రభాషాభూయిష్టమగు గంజాం,



10

విశాఖపట్నం, గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, చెన్నపట్నం, కడప, కర్నూలు, బళ్ళారి, చిత్తూరు, అనంతపూరు, మొదలగు 12 జిల్లాలను ప్రత్యేకరాష్ట్రముగా ఏర్పరుచుట, యుత్తమము. అత్యావశ్యకము గావున భారతీయులకు ప్రసాదింపబోవు స్వరాజ్యప్రణాళికలో అట్టి ఏర్పాటు చేయింపుడని ప్రభుత్వమువారిని ఈ సభవారు ప్రార్థిస్తూ వున్నారు.

ఉపపాదకులు— మద్ది రాధాకృష్ణయ్యగారు
ఆమోదకులు— చట్టి నరసింహారావుగారు

## 7 వ తీర్మానము.

### జాతీయవిద్య.

విద్యావ్యాపనమునకును భావమునకును బాగుగ తెలియుటకును సాధ్యమైనంతవరకు భాషాసంబంధము లేని విషయములను పాఠశాలాంత్యతరగతివరకైనను దేశభాష మూలకముగా విద్యగరపుటయు దేశచారిత్రములను, సాంప్రదాయములును, తెలిపి జాతీయభావమును పోషించు విషయముల బోధించుటయును, కేవలము సాహిత్యము శాస్త్రసిద్ధాంతములు మాత్రమేగాక జీవనోపాయమును కల్పించుటకు తగిన పరిశ్రామిక విద్యలనుగూడ నేర్పుటావశ్యకమని యీ సభవారు దొరతనమువారికి మనవి జేయుచున్నారు.

ఉపపాదకులు— యల్లాప్రెద్ది సాంబశివశాస్త్రిగారు
ఆమోదకులు— దడుగు వేంకట నరసింహారావుగారు
వెచ్చా లక్ష్మీనరసింహంగారు

## 8 వ తీర్మానము.

### భారత రాయబారము.

ఆంగ్లదేశమున భారతీయుల పక్షమున స్వరాజ్యాందోళనము జరుపుటకై బయలువెడలిన భారతీయ ప్రముఖులలో ముఖ్యులగు లోక

మాన్యతిలకు మొదలగువారి ప్రయాణముల కడ్డముగావించుచు రహదారీలను రద్దుపరచుచు భారతీయాదర్శములకు విరుద్ధముగ పనిచేయుచున్న డాక్టరు నాయుడుగారికి రహదారీనిచ్చి ఆంగ్లదేశమునకు పోవుటకనుమతించిన ఆంగ్లదేశమందలియుద్ధ మంత్రివర్గమువారి నిరంకుశ చర్యలు సామాన్య మానవస్వాతంత్ర్యమునకే భంగము గావించునవియును పక్షపాతమును సూచించునవియునై భారతీయులకు ఆశాభంగము కలిగించినందులకు ఈ సభవారు తీవ్రమగు తమ యసమ్మతిని ఇందుమూలకముగ ప్రకటించుచు అట్టి యుత్తర్వును వెంటనే రద్దుపరపింపవలెననియు యీసభవారు దొరతనమువారిని ప్రార్థింపుచున్నారు.

ఉ॥ కోట చిదంబరరావుగారు

ఆ॥ మండవ చినవెంకయ్యగారు

## 9 వ తీర్మానము.

### స్వదేశవస్తుప్రోత్సాహము.

స్వదేశవస్తు ప్రోత్సాహమును విదేశవస్తు బహిష్కారమును మన ఆర్థికాభివృద్ధి కవసరముగాన, అట్టి బహిష్కారమును దీక్షగా ప్రజలువహించుటకును స్వదేశవస్తు నిర్మాణమునకు దగిన ఏర్పాటులను చేయుటకు యీ సభవారు కోరుచున్నారు.

ఉపాదకులు— కొమ్మమూరి లక్ష్మీనారాయణగారు

ఆమోదకులు— అత్తలూరి హయగ్రీవరావుగారు

భీమవరపు సలక్షణరావుగారు

నల్లపాటి హనుమంతరావుగారు

## 10 వ తీర్మానము.

### నిర్బంధవిద్య.

జనులయందు విద్యావ్యాప్తి నిమిత్తము నిర్బంధోచిత ప్రాథమిక విద్య ఆవశ్యకముగాన అట్టివిద్య నొసంగుటకు తగిన శాసనము సాధ్యమైనంత త్వరలో చేయుట ఆవశ్యకమనియు పురపాలక సంఘములకైనను అట్టివిద్య నొసంగుటకు తగిన అధికారములనిచ్చి ధనసహాయము



ను యితర సౌకర్యములను కల్పించు టావశ్యకమని యీ సభవారు దొరతనమువారికి తెలియజేయుచున్నారు.

ఉపపాదకులు—న్యాపతి నారాయణరావుగారు

ఆమోదకులు—తుళ్ళూరి ముక్తేశ్వరరావుగారు

## 11 వ తీర్మానము.

1 సత్తెనపల్లి మాచర్లగ్రామములలో తంతి ఆఫీసులను ఏర్పరుచుటవసరమని యీ సభవారు దొరతనంవారిని కోరుచున్నారు.

2 ప్రకృతమున సత్తెనపల్లికి రావలసిన టపా నరసారావుపేటకుపోయి అచ్చటనుండి సత్తెనపల్లికివచ్చుచుండుటచేత వ్యర్థముగ కాలవ్యవధి జనులకును వర్తకవ్యాపారమునకును నష్టదాయకముగా నున్నదిగావున సత్తెనపల్లి స్టేషనునుండి సరాసరిని సత్తెనపల్లికే టపావచ్చునట్లు ఏర్పాటుచేయు టత్యావశ్యకమని యీ సభవారు దొరతనమువారికి తెలియజేయుచున్నారు.

ఉ॥ కోట చిదంబరరావుగారు

ఆ॥ కట్టమూడి నరసింహంగారు

## 12 వ తీర్మానము.

సత్తెనపల్లి గ్రామములో ఒక కంప్లీట్ శెకండరీ స్కూల్ అయినను లేకపోవుటవిద్యావ్యాప్తికి అవకాశము లేక శోచనీయముగా నున్నది గావున అట్టి పాఠశాలను స్థాపించుటకై యీ తాలూకావారు తగిన ప్రయత్నములు వెంటనే చేయవలసినదని యీ సభవారు తాలూకా జనులను కోరుచున్నారు.

ఉపపాదకులు—కోట చిదంబరరావుగారు

ఆమోదకులు— భవిరిశెట్టి బాపయ్యగారు

వెచ్చా లక్ష్మీనరసింహంగారు

## 13 వ తీర్మానము.

### అడవులు.

(క) అడవులను రిజర్వుచేయుటలో ఏయేగ్రామముల సమీపము

నన్నున్న అడవిని ఆయా గ్రామమునకు సంబంధించిన రిజర్వుగా జేసి అందులో ఆయా గ్రామాదులకు పుల్లరి ఇచ్చునట్లు తగిన ఏర్పాటు చేయుటావశ్యకమనియు

(చ) ప్రకృతమున ఎండు వంటచెరుకుకు పెద్ద పెద్ద కూపులుగా ఏర్పాటుచేయుటవలన సామాన్యముగా జనులకు వంటచెరుకు దొరుకుట కష్టసాధ్యముగా నున్నది గావున నెత్తిమోపులకు ఆయాగ్రామ సమీపపు అడవులలో పర్మిట్లను ఇచ్చుటకు ఏర్పాటు చేయుటకున్ను

(ట) ఆరుమాసముల గడువునకే పుల్లరికిచ్చుటవలన పశువుల మేతకు ఇబ్బందిగానున్నది గనుక ఆయాగ్రామపరిస్థితుల నాలోచించి కాలపరిమితిని హెచ్చుచేయుటకును ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ఉ॥ బత్తుల చినవెంకయ్యగారు.

ఆ॥ బత్తుల పిచ్చయ్యగారు.

## 14వ తీర్మానము.

ఈ మండలములో వైద్యసహాయము చాలియుండనందున ప్రత్తిపాడు, కారెంపూడి, అమరావతి, క్రోసూరు, చీమకుర్తి, కొల్లిపర, కనగాల, నిజాంపట్నము, చిలకలూరిపేట, పెదనందిపాడు, తాడికొండ, దుగ్గిరాల, అమృతలూరు, పెదచెఱుకూరు గ్రామములలో మంగలిచ్చు వైద్యాలయములను స్థాపించుట అవసరమని ఈసభవారభిప్రాయపడుచు ప్రభుత్వమువారిని జిల్లాబోర్డువారిని అట్టి వైద్యాలయములను స్థాపింపవలెనని కోరుచున్నారు.

అగ్రాసనాధిపతి

## 15వ తీర్మానము.

### మాగాణి నీటితూములనుగురించి.

(క) ప్రాతతూములు తీసివేసి అచ్చుకట్టుపరిమితిని హెచ్చించి తూములసంఖ్యను తగ్గించుచూ చేసిన నూతనఏర్పాటు వలన (Resluicing system) కాలవలలో నుండవలసినపూర్తిసప్లై యుండక F. L. S. నీటిమట్టము నిలవకపోవుటచేతను భూమియొక్క స్వభావమును గమనింపక అధికారులు ఏర్పరచిన నీటిసప్లైభూములకు చాలకపోవుటవలనను నూతనఏర్పాటువలనను పూర్వపునీటిబోదెలు వదలివేయవలసివచ్చుటచేతను క్రొత్తతూములయొద్దనుంచి పారుగునున్న భూమిఖామందులు తమభూములగుండా బోదెలు త్రవ్వనియ్యకపోవుటవలన కొన్ని భూములకునీరు బొత్తుగా సప్లయికాక చాలాభూములకు సకాలములో సప్లయికాకపోవుటయు సంభవించి పంటలుచాలానష్టమైపోవుచున్నవిగాన ప్రస్తుతము ఏర్పడియున్న క్రొత్తతూములఏర్పాటును మార్చి ప్రత్యేకముగా రహితులలో ప్రముఖులగు వారును ఉద్యోగులునుకలసిన యొకకమిటీనిఏర్పరచి కలిగియున్న లోపములను సవరించుట ఆవశ్యకమని ఈసభవారు కోరుచున్నారు.



(చ) కృష్ణాపశ్చిమడెల్టాలో కొన్నిప్రదేశములలో (involuntary flow) రహితుప్రయత్నము లేకనే తనంతటతాను నీరుప్రవహించుటచేత ఆభూములు మెట్టసాగుకు లాయఖుగాకను కొన్నిభూములు నీరుయురకవలన చవుడువేసి మెట్టపైరులు పెరుగకపోవుటచేతను విశేషనష్టము కలుగుచున్నందున అట్టి భూములనుకూడా మాగాణి హెడ్లోచేర్చి నీటిసప్లయి చేయించుటకు దొరతనమువారిని కోరుచున్నారు.

(ట) J. B. Lutman జె. బీ. లట్మన్‌గారు ఎగ్జిక్యూటివుఇంజనీరుగారికే పైన నె (15 క.) రు తీరుమానములో నుదహరించిన క్రొత్తతూముల ఏర్పాటు చేసియుండుటచేతను ఆఏర్పాటులోని లోపమువలన రహితులకు ప్రత్యక్షానుభవమున కలుగుచున్న కష్టములను గూర్చి స్వయముగను వ్రాతమూలకముగను ఎన్ని సారులు మొరలుపెట్టికొనినను వినకయు స్వయముగావచ్చి తనిఖీ చేయవలసినదని కోరినను చేయకయు తాను చేసిన ఏర్పాటులే నెగ్గవలయునను నిర్హేతుకమును పట్టుదలతో రహితుల విన్నపముల నిరాకరించుచున్నందున ఈయన ఈ డెల్టాలో నధికారములో నున్నంతకాలము రహితులకు న్యాయము కలుగుటకు అవకాశము లేదు. కావున వారిని ఇచ్చటనుండి ట్రాన్సుఫరుచేయుట అవసరమని ఈ సభవారు మరల దొరతనమువారిని కోరుచున్నారు.

(బ) కృష్ణా పడమటిడెల్టాలో మురుగుకాలువలు చాలా మరమ్మతులేక శికస్తులోనున్నందునను మాగాణి ఆయకట్టు నానాటికి విశేషముగా నభివృద్ధియైనను దానికి తగినట్లు మురుగు కాలువలు హెచ్చుచేయక యుపేక్షచేసినందున నీటిముంపువలన పైరులు నష్టమై పోవుచున్నవి గనుక పాత మురుగుకాలువలను వెడల్పుచేసియు క్రొత్త మురుగుకాలువలను త్రవ్వించియు డెల్టాను తగిన మురుగునీరు పోవు వసతుల జేయుట మిక్కిలి ఆవశ్యకమని ఈ సభవారు దొరతనము వారిని కోరుచున్నారు.

ఉ॥ చింతంనేని భావయ్యగారు
ఆ॥ శరణం రామస్వామిచౌదరిగారు
మండవ వెంకయ్యగారు
అబ్బినేని రాఘవచౌదరిగారు
కొండ వెంకటప్పయ్యగారు

16 వ తీర్మానము.

వేసవికాలమున చెన్నపురిప్రభుత్వమువారు నీలగిరిలో ప్రతి వత్సరము యేప్రియల్ మొదలుకొని సెప్టెంబరువరకును నివాసము జేయుట అనవసరమనియు ద్రవ్యవ్యయమునకు కారణమనియు ఆ పద్ధతిని మాన్పివేయుట అవసరమనియు ఈ సభవా రభిప్రాయపడుచున్నారు.

ఉ॥ అధ్యక్షుడు

17 వ తీర్మానము.

సీతానగరముదగ్గరనుండి వైకుంఠపురంకొండవరకు కరకట్ట లేనందున పెనుమాక, ఉండవల్లి, క్రిష్ణాయపాలెం, వెంకటపాలెం, ఎఱ్ఱపాలెం, నౌలూరు, బేతపూడి, నీరుకొండ, రాగిపూడి, మందడం, మల్కాపురం మొదలగు గ్రామములకు మాటిమాటికి వచ్చుచుండు ప్రజలకు కష్టమును వరదవల్ల పైరులకు పశువులకు చాల నష్టము కలుగుచున్నది. కాబట్టి వెంటనే కరకట్ట వేయించవలెనని ఈ సభవారు



13

దొరతనమువారిని ప్రార్థించు చున్నారు.

ఉ॥ పెనుమాక నరశింహ్వాం, పెనుమాక
ఆ॥ నల్లపాటి హనుమంతరావు, నౌలూరు

18 వ తీర్మానము.

గ్రామోద్యోగులకు నిప్పుడీయబడుచున్న వేతనములు బహు స్వల్పముగా నున్నవిగాన వాటిని ౧౦౦కి 3౫లు చొ॥ అభివృద్ధిపరుచుటకును దొరతనమువారిపనిమీద పైతాలూకాఫీసుమున్నగు ప్రదేశములకువెళ్ళినప్పుడు భత్యము లిప్పింపవలయుననియు, ఒకతూరి సర్వేట్రెయినింగునందు తీర్ణులయిన కరణములను మరల మరల పంపకుండుటకును దొరతనమువారిని యీ సభవారు కోరుచున్నారు.

యీ సందర్భమున శాసన నిర్మాణసభలో గౌ॥ అట్కిన్సన్ దొరవారు చెప్పిన కారణములు సక్రమముగా లేవని, యీ సభవారు తమ అసమ్మతిని తెలియజేయుచున్నారు.

ఉ॥ పుచ్చా శ్రీరామశర్మగారు
ఆ॥ తొండపి సూర్యనారాయణగారు

19 వ తీర్మానము.

ఈ జిల్లాలో మెట్ట తాలూకాలకు వ్యవసాయభివృద్ధి గావించి అర్థికస్థితి నభివృద్ధి చేయుటకు క్రిష్ణా రిజర్వాయర్ ప్రాజెక్టను నీటివసతిని దొరతనమువారు అంగీకరించి సాధ్యమైనంత త్వరలో పనులు ప్రారంభించు టవసరమని యీ సభవారు దొరతనమువారిని కోరుచున్నారు.

ఉ॥ అత్తలూరి హయగ్రీవరావుగారు
ఆ॥ భీమవరం సలక్షణరావుగారు
బత్తుల పిచ్చయ్యగారు

20 వ తీర్మానము.

(క) బాపట్ల తాలూకా, పెదచెఱుకూరునందొక బ్రాంచి పోస్టాఫీసు పెట్టవలసినదనియు, అందుకుదగిన సెక్యూరిటీ యిచ్చెదమని

గ్రామస్థులు అర్జీ యిచ్చుకొనినప్పటికి యింతవరకును పెట్టి యుండక పోవుట కడు శోచనీయమనియు, త్వరలో నీవిషయమై పోస్టల్ అధికారులు యోచించి ఒక బ్రాంచి పోస్టాఫీసు సంస్థాపింపవలెననియు,

(చ) గుంటూరుజిల్లా తెనాలితాలూకా, పెదపాలెంనందొక పోస్టాఫీసును, బాపట్ల తాలూకా, వంగిపురంనందొక పోస్టాఫీసును, ఇనగల్లునందొక పోస్టాఫీసును, రేపల్లె తాలూకా, నల్లూరునందొక పోస్టాఫీసును, గుంటూరు తాలూకా, బండారుపల్లి యందొక పోస్టాఫీసును, సత్తెనపల్లి తాలూకా, అత్తలూరునందు ఒకపోస్టాఫీసును పెట్టుట అవసరమనియు, సెక్యూరిటీ చెల్లించుటకు ప్రజలు సిద్ధముగా నున్నారనియు, పోస్టల్ అధికారులను యీ సభవారు కోరుచున్నారు.

ఉ॥ కోన వేంకట రాయశర్మగారు
ఆ॥ తుమ్మలగుంట కేశవరావుగారు

## 21 వ తీర్మానము.

### చేబ్రోలు వంతెన.

గుంటూరు బాపట్ల రోడ్డు చేబ్రోలువద్ద పదో మైలులో కొమ్మమూరు కెనాల్ పైన వంతెన ఎక్కువ కోరాటముగా నుండుటచేతను తగినంత వెడల్పు లేకపోవుటచేతను ప్రక్కన ఏవిధమైన కటకటాలు లేకపోవుటచేతను దానిపై ప్రయాణముచేయు బండ్లకును ప్రయాణికులకును విశేష ఉపద్రవము కలుగుచున్నది గావున వంతెనను వెడల్పు చేసియు కోరాటము తగ్గించియు ప్రక్కన కటకటాలు ఏర్పరుచుటయు మిక్కిలి అవశ్యకమని ఇదివరలో అనేకపర్యాయములు అర్జీ ఇచ్చియు జిల్లా సంఘమువారి తరఫున విజ్ఞాపనము పంపినప్పటికిని ఇంతవరకును అందు విషయమై ఏవిధమైన ప్రయత్నము చేయకుండుట శోచనీయముగా నున్నదనియును ఇంతనైనను సాధ్యమైనంత త్వరలో పైన చెప్పినరీతిని వంతెన బాగుచేయించి ఉపద్రవము మాన్పించుట అవసరమని యీ సభవారు దొరతనమువారిని కోరుచున్నారు.

ఉ॥ మండవ వెంకయ్యగారు
ఆ॥ కొండ వెంకటప్పయ్యగారు



## 22 వ తీర్మానము.

డీ. పీ. డబ్లియువారు పూర్వమున్న కొయ్యబల్లకట్లను తీసివేసి ప్రథమమున ఒకటవక్లాసు యినపబల్లకట్లను కొద్దిగ్రామములకిచ్చియు తదుపరి రెండవ తరగతి యినపబల్లకట్లను డెల్టాకంతకు యేర్పరచుటచే యివి చిన్నవగుటచే విశేషమంది ప్రజలెక్కుటకు వీలులేకపోవుటయు వ్యవసాయ తరుణములయందు పొలములకువెళ్ళే రైతులకు కూలీలకువిశేషనష్టమువాటిల్లుచున్నది. యివిమునిగి కొన్నిగ్రామములయందు జనులుచనిపోవుటయు సంభవించియున్నది. గనుక తిరిగిపూర్వపు కొయ్యల బల్లకట్లనే యేర్పరచవలయుననియు లేనిచో ప్రథమమున యేర్పరచిన ఒకటవతరగతి బల్లకట్లనయినను వెంటనే యేర్పరచవలెనని యీసభవారు ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు.

ఉ॥ పుచ్చా శ్రీరామశర్మగారు
ఆ॥ ఉప్పలూరి కేశవరావుగారు

## 23 వ తీర్మానము.

సత్తెనపల్లితాలూకా నెమలికల్లు శివారు మండెపూడి గ్రామంలో మంచినీళ్ళబావులు లేక ఆగ్రామప్రజనులు అనేకకష్టములకు పాలగుచున్నందున ఆగ్రామమునకు ఆనుకొనియున్న చెరువును వెంటనే లోతుగాత్రవ్వించి బాగుచేయించి యెక్కువనీరు నిల్చునట్లు చేయవలయుననిన్ని, సత్తెనపల్లిగ్రామములోని నాగన్నకుంటచెర్వును బాగుచేయించవలయుననిన్ని, సత్తెనపల్లిమాగానిచెర్వును మాగానిలేకుండాచేసి చెర్వును లోతుచేయించి గ్రామ యుపయోగము నిమిత్తం వదలవలసినదనిన్ని, యీసభవారు తీర్మానించుచు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ఉ॥ బండ్లమూడి వెంకయ్యగారు
ఆ॥ భీమవరపు సలక్షణరావుగారు
అత్తలూరి హయగ్రీవరావుగారు

## 24 వ తీర్మానము.

యీ మండలమునందున్న పెద్ద పెద్ద గ్రామములలో అనగా అమృతలూరు, మోదుకూరు, కొల్లిపర, కనగాల, కారెంపూడి, అమరావతి తాడికొండగ్రామములయందున్న రిజల్టుస్కూల్లు గ్రామమునకు 1, 2, 3 కూడయుండియు విద్యాభివృద్ధికి భంగకరముగా నున్నందున ఆయాగ్రామాదులలో నిస్కూళ్ళనన్నిటినికలిపి యెలిమెంటరీహైయ్యరు గ్రేడు పాఠశాలలుగా వెంటనేమార్చుట ఆవశ్యకమని యీసభవారు కోరుచున్నారు.

ఉ॥ మెల్లేపద్ది సాంబశివశాస్త్రిగారు
ఆ॥ శరణు రామస్వామిగారు

## 25 వ తీర్మానము.

యీ జిల్లాయందు ప్రయాణ సౌకర్యములకున్నూ వర్తక సౌకర్యములకున్నూ యీదిగు నుదహరించినరోడ్లు అవసరమనిన్ని వాటిని వెంటనె వేయించుట అవసరమని యీసభవారు అభిప్రాయపడుచున్నారు.

సత్తెనపల్లినుంచి వేమవరం, యరగుంటపాడుమీందుగా ఫిరంగిపురమునకును, పెదకూరపాడుమీందుగ అమరావతికిన్ని, పల్నాడురోడ్డునుండి బెల్లంకొండరాజుపాలెమునకున్నూ, నెకరికల్లునుంచి గొల్లప్రోలు వద్దనున్న ముప్పాళమీందుగ ఫిరంగిపురమునకున్నూ, సత్తెనపల్లిరోడ్డునుంచి సిరిపురం నందిగామ గ్రామములకున్నూ, మంగళగిరి నిడుమర్రు రోడ్డును తాడికొండవరకున్నూ అక్కడనుండి నిడుముక్కలనెమలికల్లుమీందుగా సరాసరి అచ్చమ్మపేటకున్నూ, నర్సారావుపేటనుండి కోటప్పకొండకున్నూ, తెనాలితాలూకా పెదపాలెంరోడ్డును చినపాలెంవరకు పెంచవలశినదనిన్ని, పొలసనుండి కొండవీటిమీందుగ ఫిరంగిపురమునకున్నూ, గుంటూరు నర్సారావుపేటరోడ్డుమీందనున్న వేములూరుపాటినుంచి అమీన్‌బాదాకున్నూ, బాపట్లనుండి జమ్ములపాటివరకు వేశినరోడ్డును పెద చెరుకూరుమీందుగా పసుమర్తివద్ద చిలకలూరిపేటరో




డ్డులో కలుపుటకున్నూ, చీరాలనుండి వాడరేవుకు వేయుటకు మొదలుపెట్టినరోడ్డును పూర్తిచేయుటకున్నూ, బాపట్ల ముత్తాయపాలెం రోడ్డును సముద్రమువరకు వేయుటకున్నూ, సత్తెనపల్లి కొర్రపాడుగ్రామములచెర్వుకట్టమీందుగానున్న రోడ్డును వెడల్పుచేయించి మరమ్మతుచేయించవలయుననిన్ని, రేపల్లెజక్కుపేటరోడ్డును నల్లూరువరకు పెంచుటకున్నూ, గుంటూరునుంచి ప్రత్తిపాడుపోయె రోడ్డుమీద కర్నూలుకలదగ్గరనున్న వంతెన బే మరమ్మతులోవుండి పడిపోవుటకు సిద్ధముగానుండి యుపద్రవకరముగానున్నందున వెంటనే బాగుచేయించవలయుననిన్ని, పొన్నూరునుండి పెదనందిపాడుమీందుగా చిలకలూరిపేటవరకున్నూ రోడ్డును వేయించవలయుననిన్ని గుంటూరు మద్రాసురోడ్డును గుంటూరునుంచి 7 మైలునుండి 24 మైలువరకు కంకరవేసి వెంటనే బాగుచేయించవలయుననిన్ని తెనాలినుండి పెదపూడివరకున్న రోడ్డును అమృతలూరువరకు పెంచవలయుననిన్ని అచ్చమ్మపేటనుండి అమరావతివరకున్నూ అచ్చమ్మపేటనుండి బెల్లంకొండవరకున్నూ వేయించవలయునని యీసభవారు కోరుచున్నారు.

ఉ॥ బండారుపల్లె వెంకటప్పారావుగారు
ఆ॥ తుమ్మలగుంట కేశవరావుగారు

## 26 వ తీర్మానము.

తెనాలితాలూకా జాగర్లమూడివద్దనుండి రేపల్లెతాలూకా మాచవరంవరకున్న తుంగభద్ర అనే మురుగు కాల్వయున్నూ, బాపట్లతాలూకా కొల్లిమర్లవద్దనుండి బయలుదేరి తుంగభద్రలో కలియు కొల్లిమర్లడ్రయిను అనే మురుగుకాల్వయున్నూ చిరకాలమునుండి మరమ్మతు చేయనందువల్ల యీ కాల్వల నంటియున్న గ్రామములతాలూకు మెట్ట మాగాణీభూములలోని పైర్లు నష్టపరచుచున్నవి గాన సదరు కాల్వలు వెడల్పుచేసి రయితులకు కలిగేనష్టమును తొల

గించుడని గవర్నమెంటువారిని యీ సభవారు ప్రార్థించుచున్నారు.

ప్ర॥ మండ చినవెంకయ్య
ఆ॥ న్యాపతి నారాయణరావుగారు

సవరణ — తెనాలితాలూకా పెదపాలెం గ్రామంలో గల మురుగుకాలువనుండి పెదకాలువలోనికి పోవు తూము చిన్నదవుట వలన నీరుపార్లి గ్రామములో నిల్చుచుండుటచేత అట్టి అవస్థ తొలగించగలందులకు సదరు తూమును పెద్దది చేయవలయునని దొరతనమువారిని ప్రార్థించుచున్నాము.

ఉ॥ పుచ్చా శ్రీరామశర్మగారు
ఆ॥ అత్తలూరు వెంకటసుబ్బారావుగారు

27 వ తీర్మానము.

(క) గుంటూరుమండలమునకంతకును, ప్రాముఖ్యమగు గుంటూరుపట్నమున నొక జాతీయవిద్యాలయము, (మన దేశీయస్థితిగతుల ననుసరించి బోధించునట్టిదిగా) సంస్థాపింపవలెననియు,

(చ) జాతీయవిద్యావారమునందు వసూలు చేయు ద్రవ్యము నీ విద్యాలయమున కుపయోగింపవలెననియు, గుంటూరుప్రజలను యీ సభవారు కోరుచున్నారు.

ఉ॥ రత్నాకరం వేంకటప్పయ్యగారు
ఆ॥ కోన వేంకటరాయశర్మగారు

28 వ తీర్మానము.

ఇండియామంత్రిగారు ప్రకటింపనున్న హిందూదేశ రాజ్యాంగ సంస్కరణముల గూర్చి చర్చించుటకు జరుపనున్న అవసర దేశీయ మహాసభను సంస్కరణముల ప్రచురణ పిమ్మట ప్రజావిమర్శకు తగిన కాలమునిచ్చి జరుపవలెననియు, ఆ సభకు దేశనాయకాగ్రేసరుడైన లోకమాన్యులయిన బాలగంగాధరతిలకు మహాశయుడే అధ్యక్షుడు



గానుండుట యుక్తమని ఈ సభవారభిప్రాయపడుచున్నారు.

ఉ॥ కొండ వెంకటప్పయ్యగారు
ఆ॥ చీమకుర్తి బసవయ్యగుప్తగారు
చింతంనేని భావయ్యచౌదరిగారు
తొండపి సూర్యనారాయణగారు
మాండా పట్టాభిరామరాజుగారు

29 వ తీర్మానము.

28 వ తీర్మానములో నుదహరించిన అవసర దేశీయ మహాసభను ఆంధ్రదేశమునందు జరుపుటకు తగిన ప్రయత్నములు చేయవలెననియు ఆంధ్రప్రముఖులను ఆంధ్రరాష్ట్ర జాతీయోపసంఘమువారిని ఈసభవారు కోరుచున్నారు.

ఉ॥ పున్నవ లక్ష్మీనారాయణగారు
ఆ॥ వెలగపూడి సుబ్బారావుగారు
శరణు రామస్వామిచౌదరిగారు

30 వ తీర్మానము.

ఈ మండలములోనున్న తెనాలితాలూకా అమృతలూరు, తెనాలిపురములందున్న సంస్కృతపాఠశాలలకు మున్సిపాలిటీలనుండియు జిల్లాతాలూకాబోర్డులనుండియు ద్రవ్యసహాయ మిప్పించవలెనని యీ సభవారు కోరుచున్నారు.

ఉ॥ శరణు రామస్వామిచౌదరిగారు
ఆ॥ అబ్బినేని రాఘవచౌదరిగారు

31 వ తీర్మానము.

మండలసభాకార్యముల నిర్వహింపుటకు సంచారకార్యదర్శిని తప్పక నియమింపవలెననియు వారిని కనీసము తాలూకాలో పని చేయింపవలెననియు ఈ సభవారు తీర్మానించుచున్నారు.

ఉ॥ అధ్యక్షులు.

### 32 వ తీర్మానము.

గుంటూరుమండల రాజకీయసభ ముందుసంవత్సరం పల్నాడు తాలూకాలో జరుపబడవలెనని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

ప్ర॥ అక్కిరాజు వాసుదేవరావు

ఆ॥ పున్నవ లక్ష్మీనారాయణగారు

ఈతీర్మానములైనపిదప కొండ వేంకటప్పయ్య పంతులు గారు ఆహ్వానసంఘమువారికి, కృతజ్ఞతావందనములర్పించిరి. అధ్యక్షులు, సభ్యులకును, ఆహ్వానసంఘకార్యనిర్వాహకులకును స్వచ్ఛందసైనికులకును, వందనములర్పించిరి. కోట చిదంబరంగారు, భవిరిశెట్టి లక్ష్మీనరసింహ్వాంగారు, వెచ్చా లక్ష్మీనరసింహ్వాంగారును, అధ్యక్షులకును, ప్రతినిధులకును, వందనములర్పించిరి. అంతటితో సభ ముగింపబడినది.

ఓమ్ తత్సత్.

---

## స్వాగతోపన్యాసము.

---

ఆహ్వానసంఘాధ్యక్షులగు ఉన్నవ లక్ష్మీనారాయణ బార్. అట్-లా-గారు స్వాగతోపన్యాసము నీవిధముగ చదివిరి.

సోదరసోదరీప్రతినిధులారా, ఆర్యులారా !

ఈ దినము మా తాలూకాయొక్క చరిత్రములో ఉత్తమదినమని చెప్పవలసియున్నది. మన మండలములోని పలువురు ప్రముఖులు, విద్యాధురీణులు, దేశభక్తులు, స్వార్థత్యాగులు, తమపాదరజముచే మమ్ము పవిత్రులంజేయుటచే మేమెంతయు కృతజ్ఞులమైయున్నారము. ఈ మండు వేసవిలో శ్రమయనక మాయాహ్వానము నంగీకరించి మమ్ము బహూకరించితిరిగాని ఆగర్భశ్రీమంతులగు మీయందఱకును తగినసాకర్యములను జేయుటకు మేమశక్తులము. మాతాలూకాలో విద్యఅత్యల్పము. రాజకీయపరిజ్ఞానములేదు. కొండవీటి కొండలకుతూర్పుతాలూకాలలోనుండు మహాజనులను బాధించు ఆధునికసమస్యలన్నియు మాకు దూరముననున్నవి. కొండపడమటి యూళ్ళన్నీ అనాగరకమునకును మోటుతనమునకును అజ్ఞానమునకును మారుపేళ్ళని మీరంద ఱెఱింగిన విషయమె. ఇట్టిస్థితిలో మాచేయుసత్కృతులు లోపభూయిష్టములని మేమెఱుంగుదుము. మీకు అర్ఘ్యోపచారములను క్రియారూపమున జేయలేకున్నను అనాగరకులకు సహజములగు కల్మషరహిత హృదయములతో మీకు స్వాగతమిచ్చుచున్నారము. మాయుద్దేశములను మాత్రమే పరిగణించి మమ్ము కృతకృత్యులజేయ ప్రార్థితులు.

### మాతాలూకాయొక్క పూర్వచరిత్రము.

ప్రస్తుతకాలమున మిక్కిలి వెనుకబడియున్నను మాతాలూకా

కాంతవరకు సుప్రసిద్ధమగు పూర్వచరిత్రమును గలిగియున్నది. క్రీస్తు
శకప్రారంభమున భరతఖండమునంతటను వ్యాపించి ఆంధ్రులప్రతి
భను నాల్గుశతాబ్దములకాలది విస్తరింపజేసి ఆంధ్రరాజ్యమును పాలించి
శాలివాహనశకపురుషులైన శాతవాహనచక్రవర్తులకు ప్రధాననగర
మగు ధనకటకము మూతాలూకాలో కృష్ణానదీపరిసరంబున శిథిలరూప
ముగ ధరణికోటయను నామముతో రాజ్యములెంతవిస్తరములయినను
నశింపక మానవనియు కీర్తియొక్కటియేనిలుచుననియుచాటుచున్నది.
తత్సమీపమున నిప్పుడమరావతియనంబరగు కుగ్రామము పూర్వమొ
కప్పుడు శాతవాహనునకు రాజగురువై రసవాదశాస్త్రకారుడై
మహాయనబౌద్ధమతమునకు స్థాపనాచార్యుడైన నాగార్జును నకావాస
మయ్యెను. ఇచ్చటనె దిగంతవిశ్రాంతకీర్తిమంతమై తక్షశిలా, నలం
దా కళాశాలలకు చెలియలై నాగార్జునపండితునియొక్క ప్రధానా
చార్యత్వమును బడసినయొక మహాకళాశాల విరాజిల్లుచుండెను. ఈ
కళాశాలభవనముయొక్క రూపమెద్దియును ప్రస్తుతము గానంబడదు
గాని టిబెట్టులోని లాసానగరముననుండునొక మహాకళాశాలభవనము
మనధనకటకములోని కళాశాలయొక్క మాతృకరూపమున గట్టబడె
నని అచ్చటి శాసనమువలన దెలియవచ్చుచున్నది. మఱియును
ఇప్పటికి షుమారు 22 శతాబ్దములకు పూర్వము హిందూదేశమును
బాలించిన అశోకచక్రవర్తిచే ప్రతిష్ఠింపబడిన చలువరాళ్ళస్తంభంబును
శిలాశాసనంబును మనపూర్వవైభవంబుతోబాటు ధనకటకమును
విడిచి లండనునగరమున నావాసమేర్పరచుకొని అప్పుడప్పుడగంతుక
ముగ గానవచ్చు హైందవప్రేక్షకులకు దుఃఖభాజనములైయున్నవి. ఇటీ
వల యమరావతీనగరము దేశముఖులలో నగ్రగణ్యుండనందగు
వాసిరెడ్డి వెంకటాద్రిప్రభువర్యుండు ఇంద్రునకు ప్రతిగా నమరావతిని
నిర్మించెనోయన ఇంద్రవైభవమనుభవించి పండితకల్పకమై కమ్మవారి
యొక్కప్రాభవమున కాలవాలమై ప్రతిష్ఠగాంచెను. వీరివంశీయులు
తరువాత తమరాజధానిని చింతపల్లికోటకుమార్చుకొని ఇప్పటికిఅచ్చట
నేయున్నారు. వెంకటాద్రినాయునియొక్క దానరాధేయతయు పండిత





పోషణంబును ప్రశంసింపవలయునన్న నాయుడుగారిచే నియ్యబడిన
పండితాగ్రహారములు ఒక్క ఈతాలూకాయందే 27 కి అధికముగా
ఇప్పటికిని నిలచియున్నవని చెప్పినంతనేచాలునని భావించెదను.
మఱియును ఈసత్తెనపల్లిపట్టణము మానూరివారను బ్రాహ్మణప్రభు
వులకు ప్రధానపట్టణమై యుండెను. వీరు బహుకాలము దేశపాండ్యా
లుగను దేశముఖులుగను ఈప్రాంతమునుపాలించి విద్యాపోషకులై
కీర్తిగాంచిరి. మఱియును వీరలలోనొక్కరగు రాజాగోపాలరాయణం
గారు సుప్రసిద్ధదాతలును పండితులును కవియునై కీర్తిగాంచెను.
వీరు కీర్తికాంతాపరిణయమను గ్రంథమునురచించి మైసూరుప్రభువు
నకు అంకితముచేసెను. ప్రసిద్ధికెక్కిన ఈరెండుజమీందారీలును ఇప్పు
డంతరించి కాలము తనచంచలస్వభావముచే ఎట్టి యొడుదొడుకులను
బుట్టించునో చాటుచున్నవి. శ్రీనాథునిచే విరచించబడిన నైషధ
కావ్యమునకు కృతిభర్తయై అనవేమారెడ్డికి ప్రధానమంత్రియై కొండ
వీడురాజ్యమును బాలించిన మామిడి సింగన్నమంత్రి ఈ యూరికి
రెండుక్రోసులలోనుండు బలిజేపల్లిగ్రామమునకు కరణముగానుండెను.
వారివంశీయు లిప్పటికిని అచ్చటనే కరణములుగనున్నారు. 32 మం
త్రులలో నొకరగు బండా పరదేశిమంత్రి దాతృత్వమున కర్ణునితో
సమానుడని పేరుగాంచి కాశీరామేశ్వరపర్యంతమును కీర్తివడసెను.
ఈయన ఇచ్చటికి సమీపముననుండు సరిపూడివాస్తవ్యుడు కొండవీటి
రాజ్యమును రెడ్లుబాలించుకాలమున మంత్రులుగను సేనానాయకులు
గను బ్రసిద్ధిజెందిననామములెన్నియో సీతాలూకాకు జెందియున్నవి.
పూర్వులును ఆధునికులునైన పెక్కు కవులయొక్కయు పండితుల
యొక్కయు నామములును చరిత్రములును వర్ణించిచెప్పుట ఈ
తాలూకావాడనగు నాకెంతఆనందదాయకమయినను మిమ్మువిసిగించు
టకు ఇష్టములేక ఇంతటితో విరమించుచున్నాడను. ఈతాలూకా
లోని అమీనాబాదాయనుగ్రామములోని మూలాంకురాంబయను
పేరుతోబరగు దుర్గాదేవియొక్క ఆలయము ప్రాచీనతయందును శిల్ప
కళానైపుణ్యమునందును హిందూదేశములోని దేవాలయములకు దేని

కిని దీసిపోదని చెప్పుచు నీచరిత్ర నింతటితో ముగించెదను.

## మహాసంగ్రామము.

ప్రస్తుతము ప్రపంచము నంతయు ఘోరసంగ్రామమున మునిగి తేలియాడుచున్నది. పాశ్చాత్య దేశములయొక్క పరరాజ్య కాంక్షయు పరధనాపహరణ చింతయు ఈ మహాసంగ్రామమునకు మూలకారణములు. కరుణావిరహితమై ఐహికవాంఛాసిద్ధియె ప్రధానధర్మముగాగల పాశ్చాత్యనాగరికముయొక్క నిష్ప్రయోజనత్వమును ఋజువుపరచి దానినాముష్మికధర్మమునకై నిలువబెట్టుటకె భగవంతుడీసంగ్రామమును గల్పించియున్నాడు. పాశ్చాత్యులయొక్క వత్తిడికి ఆగజాలక అమెరికా, ఆఫ్రికా మున్నగు ఖండములయొక్క ఆదిమజాతులు అనేకము నశించినవి. ఇప్పుడును నశించుచున్నవి. ఈ యుద్ధమువలన కొంతకాలమువరకు వత్తిడి కొంతతగ్గి ఆదిమజాతులు బలపడునని తలంచెదను. నిరంకుశ ప్రభుత్వములలోకెల్ల నిరంకుశమైన రష్యాప్రభుత్వము ప్రజాస్వామికమగుటచే మానవజాతులకెన్నిటికో భగవంతుడు స్వాతంత్ర్యమును ప్రసాదించి యున్నాడు. బోల్షెవిక్కులు శుద్ధాద్వైత భావముతో తమ ప్రభుత్వముక్రింద నుండనిచ్చగింపని జాతులన్నియు స్వాతంత్ర్యము బొందవచ్చునని ప్రకటించియున్నారు ఉక్రేనియా స్వతంత్ర రాజ్యమైనది. రుష్యా నోటిలోనుండి రుష్యన్ తుర్కిస్థానమును ఉత్తరపరిషియాయును ఇవతలబడినవి. పోలెండునకు విరామము గలిగినది. ఫిన్లండు స్వాతంత్ర్యమును బొందినది. యెరూషలేము క్రైస్తవుల కైవశమయినది. మంగోలియా, మంచూరియాలు రుష్యాదేశముయొక్క రాజ్యతృష్ణ కింధనములుగాక తప్పించుకొనినవి. సైబీరియా సహితము ఐరోపీయుల బారినుండి తప్పించుకొన ప్రయత్నించుచున్నట్లు తంతివార్తలవలన తెలియవచ్చుచున్నది. ఇందఱికి మోక్షమిచ్చిన భగవానుడు పోలండు, ఇస్తోనియా, ఫ్రాన్సు, బెల్జియములను జర్మను నిరంకుశాధి కారమునకు లోబరచునని నే నమ్మను. తుదకు అపజయము జర్మనికి కలుగకతప్పదు. అట్లుగానిచో భగవంతునియొక్క ఉద్దే



శముతో నెరవేరవు. పారతంత్ర్యమన నేమియో స్వయముగా రుచిజూచుచున్న బెల్జియము ఫ్రాన్సు ఇటలీదేశములు జ్ఞానవంతములయి తమకులోబడి ఇక్కట్టుల పాలగుచున్న దేశములకు ముక్తి నియ్యక తప్పదు. అమెరికా ప్రెసిడెంటగు విల్సనుగారు ఒక్క ఐరోపీయుల స్వాతంత్ర్య ధర్మములకు మాత్రమే బోరాడుచుండ లేదు. ఐరోపాఖండమునకు వర్తించు స్వయం నిర్ణయధర్మము తక్కిన ఖండములకు వర్తింపచేయక తప్పదు. ఈ యుద్ధము నిరంకుశాధికారములయొక్క వినాశము, ప్రజాస్వామికముయొక్క ఉద్ధరణముల కొరకై యేర్పడినది. ప్రస్తుతము యుద్ధముయొక్క జయాపజయములెట్టి మెలికలు పడినను తుదకు నిరంకుశాధికార విధ్వంసమే దీని గమ్యస్థానము ఇది చేరక తప్పదు.

## స్వరాజ్యము.

ఏదేశమయినను స్వరాజ్యమునకర్హమయినది యగునా కాదా యనువిషయము నిర్ణయించవలసినవారెవరు ? ఒకజాతి మఱియొక జాతిని పాలించుటకర్హమయినదిగాదని మిల్ అను తత్వశాస్త్రజ్ఞుడు చెప్పియున్నాడు రాజ్యతృష్ణచే బీడింపబడు నీకాలములో స్వపరిపాలనార్హతను నిర్ణయించు అధికారము పాలకదేశమునకిచ్చినచో పర్యవసానము ముందుగ నేజెప్పవచ్చును. స్వపరిపాలనమునకు పోలెండు,ఫిన్లెండు దేశములు అర్హమయినవికావాయను నిర్ధారణాధికారము రష్యాకిచ్చినయెడల మోక్షమెన్నటికయినను సంభవించియుండునా? ఐర్లండుయొక్క స్వపరిపాలనాధికారము ఇప్పటికొకశతాబ్దముక్రింద అపహరింపబడినది.ఐర్లండు-ఈశతాబ్దమునుండియుస్వరాజ్యమునకైపడుచున్న బాధలు కఠినహృదయునకైనను జాలిగలిగింపకమానవు. కానిఇంగ్లండు, స్కాట్లండులయొక్కహృదయములు ఇంకనుచలింపకనేయున్నవి. అనేక పర్యాయములు ఐర్లండుయొక్కస్వరాజ్యపక్షమువారమనిచెప్పుకొనుఉదారపక్షమువారు పార్లమెంటునందధికారమువహించిరి. అనేకపర్యాయములుస్వపరిపాలనాచట్టములుసంపాదింపబడిఉపసంహరించుకొనబడినవి.

తుదకొక కురూపియగు చట్టము చేయబడెనుగాని అదియింకను అమలులో
నికిరాలేదు. కమిషనులు ఏర్పాటుచేయబడినవి. కమీషను లెందునిమిత్త
మేర్పాటు జేయబడునో మనమందర మెరింగియేయున్నాము. ఇవి యన్ని
యు బోయి ఎప్పటివలెనే మొదటికివచ్చియున్నారు. తిరిగిహోమురూ
ల్ చట్టము చిత్తుతయారగుచున్నదని వినుచున్నారము. ఇది ఐరిషు
హోమురూలుచరిత్రము. కనుక ఐర్లండుహోమురూలునకు అర్హమయి
నదా కాదా యనువిషయమును ఇంగ్లండు పైవిధముగ పరిష్కరించు
చున్నది. ఇక యిండియాయొక్క గతి యేమగునో మీరేనిర్ధారణ
చేసికొనవలసియున్నది. మనము స్వరాజ్యమునకర్హులమా కామా
యను విషయము ఇండియాలోని అధికారవర్గమువారు పరిష్కరించెద
రట. వీరేమనయొక్క లాభనష్టములను యోచించుటకర్హులట. సిడెన్
హాము వెల్బిప్రభృతులే మనకు క్షేమప్రదాతలట. ఇట్టిస్థితిగతులలో
ప్రభుత్వమువారు మనకేమో ఇత్తురనియు మనమేమో పుచ్చుకొందుమని
యు భావించుటకల్ల. ఇకమీద మనయాందోళనపద్ధతులన్నియు మార్చ
వలసియున్నవి. ఇప్పుడు మనదేశములోని రాజకీయజీవితము దుర్భర
ముగనున్నది. మనఆంధ్రదేశములో దేశక్షేమమే ప్రధానముగా
గలిగి దేశములోని ప్రజాశక్తిని సరియైనమార్గమున నడిపించుచు,
స్వబుద్ధిచేత ప్రజాశక్తినిపోషించి వృద్ధిసేయగలమార్గములగల్పించు
కొనుచు, ధైర్యముతో నూతనమార్గముల నవలంబింప సమర్థుడగు
నాయకుడొక్కడును లేడు. మనయాంధ్రులలో చట్టనిర్మాణసభ్యత్వ
మును బొందుటయె నాయకత్వమునకు ప్రథమసోపానముగ పరిగణింప
బడుచున్నది. ఇతరులకు దురుద్దేశముల నారోపింపరాదుగాని మన
మాననీయసభ్యులకు పైయాసలు లేనిచో మనయాంధ్రదేశములోని రాజ
కీయజీవితము ఇప్పటిదుస్థితికి వచ్చియుండదు. ఇప్పటిమనయాంధ్రజను
లహృదయములను గీలించుచున్న రెండుముఖ్యమయిన ఉద్యమము
ల నారసిన నిజస్థితి వెలువడును ఆంధ్రరాష్ట్రోద్యమము సామాన్యజ
నులకు సులభముగనె అర్థమయినదిగాని మననాయకులకు బోధపర
చుట కెంతకాలముబట్టినదో మనమెరుంగుదుము రాష్ట్రోద్యమమును



ఆమోదించుట స్వోపయోగకరమని దలచినమీదటనే మననాయకులు
తమయంగీకారమును వెలిబుచ్చిరి. రాష్ట్రోద్యమమునుతమమాననీయసభ్య
త్వమునకు దోడ్పడునని యెంచినమీదటనే మాననీయులు తమఆమో
దమును దెలిపిరి. రాష్ట్రోద్యమమును ఆమోదించినచో అరవవారిలో
పరపతిచెడునని తోచునట్టి దత్తమండలములోని పరిస్థితుల మనమెఱిం
గియున్నాము. ఈచరిత్రమే స్వరాజ్యోద్యమమునకు ప్రతిఫలించినది.
ఈయుద్యమమునుగూర్చి నిజముగ యోచించు ఆంధ్రనాయకులెవ్వరు ?
మననాయకులెందరు హోమురూలు సంఘములకు సభ్యులైరి? మనజిల్లా
లలో స్వరాజ్యోద్యమమును వ్యాపింపజేయుటకుగాని సంఘములుస్థాపిం
చుటకుగాని ప్రయత్నించువారొక్కరయినను గలరా ? మనయాంధ్ర
దేశము నాయకులులేనిలోపముచే మిక్కిలిహైన్యస్థితి యందున్నది.
ఇట్టిలోపములున్నను మనముప్రయత్నముపడి దేశములోని ఆందోళ
నపద్ధతులను మార్చవలసియున్నది. ఇదివరకు అవలంబింపబడు పద్ధతు
లన్నియు అధికారవర్గమువారు ప్రభువులనియు ప్రజలువారినౌకరు
లనియుభావించి మనమువారికి దరఖాస్తులను బంపుకొనుచుంటిమి.
అవియన్నియు నిష్ఫలములయ్యెను. అధికారవర్గమువారు ఆంగ్లేయులా
హిందువులాయను భేదమవసరము లేదు. మనమువారికి నౌకరులుగ పరి
గణించుకొనుచున్నంతకాలము ఈభేదముల మనము బాటింప నవసరము
లేదు. మనదృక్కోణము మారవలసియున్నది. మనలను నౌకరు
లుగ బరగణించుకొనక నిజమయిన ప్రభువులు ప్రజలెయనియు అధికా
రవర్గమువారు మనము జీతములిచ్చు నౌకరులనియు మనము భావించ
వలసియున్నది. అధికారవర్గమువారు సులభముగ తమఅధికారము
లనుత్యజింపరు. వారికిని మనకును పోరాటములు జరుగవలసియు
న్నవి: ఈపోరాటమున విజయముగాంచినప్పుడే మనకు స్వరాజ్య
మబ్బినట్లెంచవలసినది. స్వరాజ్యమనగా తెల్లఉద్యోగులను తీసివైచి
మనవారిని నియమించుటగాదు తెల్లఉద్యోగస్థులకంటెను మనవారుమ
నకెక్కువఉపకారులుగారు. మనముకోరునది స్వరాజ్యము. దీనినిసంపా
దించుకొనుటకు ఇండియాలోని అధికారవర్గముపై ఆధారపడి

యుండగూడదు. ఇంగ్లండులోని లిబరల్ పక్షమువారు త్రవ్వితలకెత్తుదురనియు కన్సర్వేటివ్ పక్షమువారు మనకు శత్రువులనియు భావించుట వెఱ్ఱితనము. నిజమయిన రాజకీయపరిస్థితులను గుర్తింపమియె ఇప్పటి మనయాందోళనా పద్ధతులకు కారణము. స్వరాజ్యమును మనస్వశక్తివలననే సంపాదించుకొనవలసియున్నది. మనముకోరునది అధికారులు తమకు యుక్తమనితోచి ప్రసాదించునదిగా నుండగూడదు. మనకుయుక్తమని మనముగోరునదియె మనము పొందవలయును. ఇదియే మనయాందోళనపద్ధతులలో గలగవలసినమార్పు. ఇది బాహ్యమైన మార్పుగాదు. ఈమార్పు మనభావములలో ముందు కలుగవలసియున్నది. ఎప్పుడు మనకీయాంతరంగిక భావములలో మార్పుగలిగి దృఢసంకల్పులముగుదుమో అప్పుడే మనకు స్వరాజ్యము చేగూరును.

## బ్రాహ్మణేతరోద్యమము.

దీనియందు కొన్ని లోపములున్నను మొత్తమున నీయుద్యమము సక్రమముగను పట్టుదలతోడను నడచినయెడల దేశమునకు మహోపకారము కలుగగలదు. సాంఘిక మతవిషయముల విషయము ముస్వలాభాపేక్షనువదలి ఈయుద్యమనాయకులు బనిచేసినచో పంచములకు విశేషలాభము కలుగగలదు. రాచకీయ విషయములలో వీరు తక్కినవారినుండి విడివడుట వారికీర్తికిని దేశక్షేమమునకును భంగకరము. ప్రజాస్వామికోద్యమము ప్రబలినయెడల అధికధనవంతులును భూస్వాములును బ్రాహ్మణేతరులగుటచే బ్రాహ్మణుల కన్యాయము గలుగగలదనియు ప్రజాప్రభుత్వము ప్రబలినచో బ్రాహ్మణులు వెనుకబడుదురనియు కొందరు బ్రాహ్మణులు సంకోచించుచు ఆత్మవిఘాతకరమగు స్వపాలనోద్యమమునకు బ్రాహ్మణులేల పాటుపడవలయుననియు అల్పసంఖ్యాకులు ప్రశ్నించుచున్నారు. ఇప్పటి వర్ణవ్యవస్థలే ఇకముందును ఉండుట తటస్థించినను బ్రాహ్మణులు బీదలగుటచే కొంతవరకు వెనుకపడినను బ్రాహ్మణులెల్లరును దేశక్షేమమే ప్రధానముగనెంచి యథాప్రకారము పాటుపడుట తాము గ్రహించిన విద్యకును పూర్వపు ఋషుల గౌరవమునకును అనుగుణ్యముగనుండి విద్యాధికులైనందుకు తమ ధర్మమును నెరవేర్చినవారగుదురు. మఱియును మనదేశమెప్పుడు బ్రాహ్మణేతరులె పాలించిరిగాని బ్రాహ్మణులు పాలించియుండలేదు. పూర్వము సహితము వాణిజ్యధనమును భూధనమును పశుధనమును ఇప్పటివలెనే బ్రాహ్మణేతరుల చేతులలో నున్నవి. పూర్వమెప్పుడును బ్రాహ్మణులకు బ్రాహ్మణేతర ప్రభువులు అపకారమొనర్చి యుండలేదు. ఇకముందును అట్టివి జరుగుననుటకు అవకాశములేదు. ఒక్కవిషయము మాత్రము గమనించవలసి యున్నది. హిందూసంఘమును బ్రాహ్మణులకు లోబడియుండుటనుమాన్పి అన్నితరగతులకును సమానస్వత్వము లియ్యవలయునని ప్రజాస్వామికమును గోరు ప్రతివారును అభిలషించుదురుగాని విద్యాధికులై మతధర్మములననుసరించి అధికారమును గోరు బ్రాహ్మణ నిరంకుశులను దొలగించి ధనాధిక్యముచే ఔన్నత్యమును గోరు అధునిక నిరంకుశులను నూతన బ్రాహ్మణ తెగగా జేసి నిరంకుశాధికార మిచ్చుట జనసామాన్యమునకు ఎక్కువ ఉపద్రవకరమగును. కనుక ప్రజాస్వామికవాదులు కనులుదెరచి హీనజాతులనుద్ధరించి పాశ్చాత్యసంఘములో మహోపకారము జేయుచున్న ధనాధికుల నిరంకుశ ప్రభుత్వమునకు అడ్డుపడవలయును. ప్రథమమునుండియు పంచములు మున్నగు వెనుకపడిన జాతులకు దేశపాలనమున క్రమమయిన భాగమిచ్చి ధనరాజ్యముయొక్క ద్రవ్యము నాపవలయును. బ్రాహ్మణేతర నాయకులలో ప్రజాస్వామికులగువారు ఈవిషయమును గుర్తించి పనిజేయవలయును. కొన్ని లోపములున్నను బ్రాహ్మణేతరోద్యమము తుదకు ప్రజాస్వామికాభివృద్ధికి దోడ్పడుట నిశ్చయము.



## ఆంధ్రోద్యమము.

ఆంధ్రోద్యమము ఆంధ్రులలో గొప్ప ప్రబోధమును గలిగించినది. ఆంధ్రుల ఆశయములు విస్తరించినవి. బ్రిటిషురాజ్యమునకు వెలుపలనుండు ఆంధ్రులలో సహితము సఖ్యమును బురికొల్పుచున్నది. మనకు దేశీయ మహాసభవారు ప్రత్యేక రాష్ట్రీయసంఘము నొసంగు

టచే మన యాశయములు పుష్పింప నారంభించుచున్నవి. ఈసుధ్య
దోమకాటు దగులునని భయమందితిమిగాని న్యాయమైన మన యుద్య
మమునకు భగవంతుడు తోడ్పెను. మొన్న దత్తమండలములలో జరి
గిన ఆంధ్రమహాసభయొక్క చర్యావిధానమును బరికించినచో
నామండల మహాజనులలో ఆంధ్రోద్యమమెంత బలపడియున్నదో గ్రహిం
పగలము. ఆహ్వాన సంఘాధ్యక్షులగు నరసింహాచార్యులుగారు ఆంధ్రో
ద్యమము నెడల గనుపరచిన ఉత్సాహము మన ఆంధ్రోద్యమముయొక్క
ఉన్నతాదర్శములకు గొప్ప యోగ్యతాపత్రమై దత్తమండల వాసు
లగు ద్రావిడుల సందేహములును భయమును బోగొట్టగలదు. ఈ సం
దర్భమున ఆంధ్రులు గ్రహింపవలసిన కొన్ని ధర్మములు గలవు. ఆంధ్ర
నాయకులు, ఆంధ్రదేశము, ఆంధ్రభాష, ఆంధ్రులు అను భావము సం
కుచితముగాక, భారత దేశము, భారతీయులు, భారతమాత, అను
భావములకు వ్యతిరేకింపక, అఖిలభారతజాతీయతకు ప్రతిబంధకము
గాక జాతీయ సమ్మేళమునకు దోడ్పడవలయును. రాష్ట్రీయ భావమతిశ
యించి దేశీయ భావము సన్నగిలినచో ఆంధ్రులును బంగాళీలవలెనే
నిందాపాత్రులగుదురు. బంగాళీయులెంత సంకుచితభావము గలిగియు
న్నను మహోద్యమములు వారిలో జన్మించి వానినివ్యాపింపజేయు భార
ము కొంతవారిపై బడియుండుటచే వారిభావమునకు కొంతవికాసము
గలిగినది. ఆంధ్రోద్యమము ఆంధ్రులకొరకేగాదు మనదేశము
నందలి వివిధభాషల మాట్లాడువారిలో సంఘీభావము గల్పించి
దేశీయతకును రాష్ట్రీయతకునుగల సంబంధమును వ్యక్తపర
చుచున్నది. పలుభాషలుగల దేశములలో ఏక దేశీయతను సము
పార్జించుమార్గ మెయ్యదియో యను సమస్యను తీర్మానము జేయు
చున్నది. హిందీ, బంగాళీ, పంజాబీ, గుజరాతీ, మహారాష్ట్రము,
ఆంధ్రము, ద్రావిడము, కన్నడము, మళయాళము మాట్లాడునట్లి పది
జాతులను పదిరాష్ట్రములుగ విభజించి వానికి పూర్ణమయిన రాష్ట్రీ
యస్వరాజ్యము నిచ్చి ఆ యా రాష్ట్రములలో ఆ యా భాషలకు
రాజభాషలుగ సంపూర్ణప్రచారము గలిగి యుండవలయును. అఖిల



22

భారతవ్యవహారములన్నియు రాష్ట్రీయప్రతినిధులు గల సార్వభౌమిక
సభచే పాలింపబడుచు ఆంగ్లేయులు మన దేశమును పాలించినంత
కాలము ఆంగ్లభాషయు తరువాత హిందీభాషయు అఖిల భారత
భాషగా నుండవలయును. ఇండియాలో నున్న హిందూరాజ్యముల
తోడి సంబంధము విచారించవలసిన ప్రసక్తి మనకు లేదు. సార్వ
భౌమికసభలో హిందూరాజులకు సంబంధ ముండగూడదు. హిందూ
రాజు లందరును జార్జిసార్వభౌమునకు లోబడినవారుగాని స్వతం
త్రవ్యక్తులుగారు, స్వతంత్రవ్యక్తు లగుటయు దేశక్షేమమునకు గాదు.
హిందూరాజు లనుమతించినచో ఆ యా రాజ్యములలోని ప్రజలు
తమ జనసంఖ్యకును ప్రాముఖ్యతకును దగినట్లు సార్వభౌమికసభకు
ప్రతినిధుల బంపుచు ఒక్కొక్క ప్రధానరాజ్యము ప్రత్యేకముగా పరి
గణింపనగు పంజాబు మొదలగు దేశములలోని చిన్న రాజ్యములను
సంఘములుగ జేసి ఒక ప్రత్యేక రాష్ట్రముగా నెంచి సార్వభౌమిక సభకు
ప్రతినిధుల నంపవచ్చును. జర్మనురాజ్యములోని బవేరియామున్నగు
చిన్న రాజ్యములకును సార్వభౌమిక సభకును ఇట్టి సంబంధమే కలదు.
మన ఆంగ్లేయప్రభువులు సార్వభౌమిక విషయములలో హిందూ
రాజ్యములలోని ప్రజలకు సంబంధముగలిగించుటకుమారుగా మహా
రాజులతో సంబంధము గలిగించుట గొప్ప పొరపాటై యున్నది.
హిందూరాజ్యములలోని జనులు తూష్ణీంభావమును వహించి తమ
రాజ్యములలో స్వరాజ్యమును బడయుటకును తన్మూలమున
సార్వభౌమిక సభతో సంబంధము గలిగించుకొనుటకును ప్రయ
త్నింపక ఊరకుండుటయే దీనికింగల కారణము. ఈకడపటిసమస్యలు
యుద్ధ సమయమున పరిష్కరింపబూనుట న్యాయముగాదు. హిం
దూరాజ్యములు తక్కిన రాష్ట్రములతో సంఘీభవించుట కనుమతిం
చిన యెడల హిందూదేశమున మొత్తమున నన్నియును గలిసి 25
రాష్ట్రములకంటె నెక్కుడుగ నుండవు. భాషాప్రయుక్తరాష్ట్రవిభ
జనమువలన రాజ్యపాలనము మిక్కిలి సులభమార్గమున నిర్వహింప
వచ్చును.

## సభలు—జిల్లాసంఘములు.

ఇప్పుడు మన దేశమున ఆందోళనము జిల్లాసభలవల్లను వీనికి స్థాయిసంఘములుగ నుండు జిల్లాసంఘములవల్లను జరుపబడుచున్నది. మన తెలుగు జిల్లాలలో ననేక జిల్లాలయందు జిల్లాసంఘము లేర్పడి సభలు జరుపబడుచున్నవి. వీనియొక్క కృషివలని ఫలితములను యోచింపగోరుదుమేని గోదావరి, కృష్ణా, గుంటూరు మండలములలోని ప్రతిష్ఠాపనలయొక్కయు వాని చర్యావిధానములయొక్క ఫలితముల యోచింపనగు. అన్ని జిల్లాసభలయొక్కయు తీర్మానములు ఇప్పుడు కొంచె మించుమించుగా నొక్క విధముననే నున్నవి. ప్రథమమున ముఖ్యముగ జిల్లాలకుసంబంధించిన తీర్మానములే అధికముగ నుండెను అధ్యక్షుల ఉపన్యాసములు Land Revenue, Irrigation, Currency మున్నగు ప్రశ్నములను పూర్ణముగతర్కించుచుండెడివి. ఇప్పటిఅధ్యక్షోపన్యాసములు వీనిని వదలి స్వరాజ్యము, స్వదేశి, జాతీయవిద్య మున్నగు మూలధర్మములను గురించి చర్చించుచున్నవి. గోదావరిజిల్లాసంఘము సంవత్సరము పొడుగునను జిల్లాలోని స్వల్పబాధలను నివర్తి చేయుటకు ప్రయత్నము సేయుచున్నది. ఈ సంఘచరిత్రమును యోచించినయెడల జిల్లా ఉద్యోగస్థులు ఈ సంఘముల కోరికెల యెడల తగినంత ఆదరమును జూపుచున్నట్లు గన్పట్టదు. ఈ జిల్లాసంఘమువారు ఆంధ్రదేశముయొక్క మొత్తమునకు సంబంధించిన విషయములలో విశేష ఉత్సాహము జరుపుచున్నట్లు గన్పట్టదు. కృష్ణా జిల్లాసంఘమును సభలును ప్రత్యేకజిల్లాకు సంబంధించిన విషయములందును దేశబాహుళ్య విషయమునను కొంతవరకు సమానముగనే పని చేయుచున్నవి. గుంటూరు జిల్లాసంఘము జిల్లాకు సంబంధించిన విషయములలో తగినంత శ్రద్ధ జూపుచున్నట్లు గన్పట్టదుగాని దేశీయ విషయములలో అధికోత్సాహమును జూపుచున్నది. గోదావరి కృష్ణా మండలములలోని జిల్లాసంఘములయొక్క కార్యదర్శులును ఇతర ఉద్యోగులును ఎక్కువ పట్టుదలయును శ్రద్ధయును ఓపికయును గనపరచునట్లు వారి సాంవత్సరిక నివేదికములవలన తెలియుచున్నది.



ఇతర మండలములలో నట్టి పరిస్థితు లేర్పడియుండలేదు. జిల్లాబోర్డులకో తాలూకా బోర్డులకో మునిసిపాలిటీలకో అధిపతులుగను సభ్యులుగను ఉండువారు చూపునంత శ్రద్ధయయిన జిల్లాసంఘములయొక్క ఉద్యోగులు జూపకుండుట శోచనీయము. జిల్లాసంఘములను తక్కిన వానితో సమానమయిన గౌరవము గలవిగానయినను భావింపకుండుట చింతనీయము. జిల్లాసంఘముల యొక్కయు సభలయొక్కయు పనులనుబట్టి యోచించిన యెడల వీరివలన విశేష ప్రయోజనము గలుగుచున్నట్లు గన్పట్టదు. వీనితీర్మానముల నంగీకరించినయెడల వీటిపరపతి వృద్ధియై ఆందోళన మెక్కువగునని జిల్లాఅధికారులు వీనిని నిరసింతురు. అందువలననే కాబోలు కొంత అనుభవముగల జిల్లాసంఘములు జిల్లా విషయములలో విశేషశ్రద్ధను జూపకుండుట. మొత్తముమీద విద్యాధికులకును తదితరులకును ఈ సభలయందాదరము తగ్గుచున్నది. జనులు తమయొక్క ప్రత్యేక శాఖాసభలయందు జూపుచున్న ఆదరము దేశమొత్తముయొక్క లాభమునకై పాటుపడు సభలపై జూపుటలేదు. కమ్మ, రెడ్డి, నియోగి, విశ్వబ్రాహ్మణ, గౌడ, యాదవ, పంచమ, క్షత్రియ, వైశ్య మున్నగు సభలలో ప్రాముఖ్యమగు పాత్రలెవ్వియును దేశీయసభలలో గాన్పింపవు. జనులు శాఖాసభలకు వచ్చునట్లు మొత్తపు సభలకు వచ్చుచుండలేదు. ఆంధ్రమహాసభలయెడలను అది స్థాపింపగోరు ప్రతిష్ఠాపనలయెడలను ఉత్సాహము లేకుండుట కిదియే కారణము. శాఖానిధులకువచ్చు ధనములో కొంతభాగమయినను వచ్చుచుండలేదు. శాఖాసభలు ప్రత్యేకపత్రికలను స్థాపించినయెడల ధనసహాయము గలుగగలదుగాని మొత్తము లాభమునుగోరు పత్రికల స్థాపించుటకు ధనసహాయమురాదు. ఇదియెంతయు శోచనీయస్థితి. అధికారుల నిరాదరణమును శాఖోద్యమములును కలిసి దేశీయప్రతిష్ఠాపనములను విరమింపజేయుచున్నవి. శాఖాభేదములచే నశించిన మన దేశములో నింకను ఈ స్థితులే నిలచియుండినచో ముప్పు వాటిల్లును. శాఖోద్యమములు సామాన్యజనులకు సభలయెడ నుత్సాహము గలిగించుటకు తోడ్పడుచున్నవిగాని ఈ యుద్యమములయొక్క

నాయకులు సంకుచితభావములను విడచి జాతీయసమ్మేళనమే ఆదర్శముగా నిడుకొని శాఖోద్యమములను దేశీయోద్యమములకు తోడ్పడునట్లు నడపించినచో నీ ప్రత్యేకోద్యమములు దేశమునకు మహోపకారమును జేయగలవు.

మన జిల్లాసభలయొక్క అనుభవమునుబట్టి యోచించినయెడల స్వల్పవిషయములకయి విశేష ప్రయాసపడిన ప్రయోజన మున్నట్లు గన్పట్టదు. శరీరమున పాదుకొనియుండు మూలరోగమునకు మందిడక తాత్కాలికోపశమనములవలన విశేషలాభము గన్పట్టని చందమున మన అన్ని బాధలకు మూలకారణమగు స్వరాజ్యాభావమును దొలగించుటకు ప్రయత్నింపవలయును. మన సర్వశక్తుల నుపయోగించి స్వరాజ్యమును బడయగల్గితిమేని మన బాధ లన్నియు చాలవరకు శీఘ్రముగ నివర్తియగును.

## విద్యాభివృద్ధి

మనజిల్లాలో విద్యాభివృద్ధికై జను లెక్కువగ బనిజేయుచున్నారు. కుగ్రామములలోని జనులు సహితము వేలకొలది ధనమును వెచ్చించి లోవరుసెకండరీ పాఠశాలల నెలకొల్పుటనుబట్టి చూడ మన గ్రామములలోని జనులకు మంచిమార్గములను జూపితిమేని వారెంత త్యాగమును జూపగలరో స్పష్టబడుచున్నది. కొన్ని సంవత్సరములలోనే వేటపాలెము, పొన్నూరు, తురిమెళ్ళ, ధూళిపూడి, రేపల్లె, దాచేపల్లి, ఫిరంగిపురము, చేబ్రోలు, మున్నగు గ్రామములలో లోవర్ సెకండరీ పాఠశాలలును సెకండరీపాఠశాలలును సామాన్యజనులు నెలకొల్పగలుగుట మిక్కిలి ప్రోత్సాహకరముగనున్నది. ఫిరంగిపురములో శ్రీ గుజ్జుల కోటివీరయ్యగారును, నూనెవారును ఒకపాఠశాలయును, వసతిగృహమును నిర్మించుటజూడ వైశ్యకులమున నెట్టిదాతృత్వమును విద్యాదరణయు గలవో వెల్లడియగుచున్నది. మన సత్తెనపల్లిగ్రామమున నెందరోధనికులుండియు ఒక్కలోవరసెకండరీ పాఠశాలయయినను



లేకుండుట మిక్కిలి సంతాపకరము. ఈలోపమును నివర్తిచేయు ప్రయత్నములు త్వరలో జరుగునని తలంచెదను.

ఆర్యులారా, నాశుష్కోపన్యాసముతో మీకాలమంతయువృధజేసితిని. మీరుశ్రద్ధాళువులై నామాటలవినినందుకై మీకెంతయు కృతజ్ఞుడను. మనతాలూకావారి పూర్వపుణ్యముచే మనకు లభించిన న్యాపతి హనుమంతరావుపంతులుగారిని అగ్రాసనాధిపతిగ నెన్నుకొని సభను జయప్రదముగ జరిగించవలయునని ప్రార్థించుచున్నాడను.

---

# అధ్యక్షకోపన్యాసము.

మహాజనులారా, సోదరప్రతినిధులారా,

ఈమండల సభాధ్యక్షతను నాకొసంగి గౌరవించినందులకు మీ కెల్లరకు హృదయపూర్వకంబగు వందనములర్పించుచున్నాను. విద్యాధికులును, రాజ్యాంగ వ్యవహార నిపుణులును, అనుభవశాలురునగు, దేశాభిమానులెందరో యిదివర కీస్థానము నలంకరించి సభలనుజయప్రదముగావించిరి. ఈపదవి ననుసరించు కార్యభారమును వహించి బాధ్యతలను నెఱవేర్పఁగల సమర్థతనాకు లేకున్నను, మాతృమండల సేవాపరత్వమే ప్రాముఖ్యముగ నెంచి మీరు దయతో నొసంగిన సభాధ్యక్షతను అంగీకరింప సాహసించితిని. నిర్ణీతమగు కార్యక్రమమును, దైవానుగ్రహమువల్లను, మీ సాహాయ్యము వల్లను నిర్విఘ్నముగ నడుపఁబ్రయత్నించెదను.

## కీర్తిశేషులగు మహనీయుల సంస్మరణము.

దేశసేవాధురంధరులగు కొందరు మహనీయుల నిర్యాణము భారతీయులెల్లరను విచారసాగరమున ముంచినది. వారిలో నగ్రగణ్యుఁడును, నవ్యభారత పితామహుఁడును, స్వరాజ్యతత్వమార్గదర్శియునగు దాదాభాయి నౌరోజినిర్యాణమువలనఁగలిగిన కొఱఁత వర్ణనాతీతము. దేశీయమహాసభను స్థాపించి యుద్ధరించిన మహామహులలో నొకరగు సర్ విలియం వెడ్డర్ బర్న్ గారు విదేశీయుఁడును విజాతీయుఁడు నయ్యును భారతవర్షమును స్వదేశముగనే భావించి మనజాత్యుద్ధరణకై పలువిధములఁబాటుపడి మన అనంతమగు కృతజ్ఞతకుఁబాత్రుఁడయ్యెను.



ఈ మహనీయుఁడు తన శక్తివంచనలేక తన ధనమును సామర్థ్యమును ఇచ్చటను ఇంగ్లాండునందును దేశోద్ధరణకై విరివిగ వినియోగించెను. వీరి మరణముచే నీతరుణమునఁ గలిగిన నష్టమిట్టిదని చెప్ప నలవిగాదు. అద్భుతమేధాశక్తియు, ఆంధ్రదేశాభిమానమును గలిగిన మనమిత్రులగు రెంటాల వేంకట సుబ్బారావుగారి మరణము మిగులదుఃఖకరము. సుస్వభావముచేతను, సుప్రసిద్ధ పాండిత్యముచేతను, శోభిల్లుచుండెడి జంధ్యాల గౌరీనాథశాస్త్రిగారును, వంకిపురం కృష్ణమాచార్యులుగారును, ఆంధ్రప్రచారిణీ గ్రంథమాల ప్రధానపోషకులగు కొవ్వూరు చంద్రారెడ్డిగారును పెక్కువిధముల దేశోపకార మొనర్చిన రావుబహదూర్ జాగర్లమూడి లక్ష్మయ్య నాయుఁడు గారును, మృతినొందుటవలన ఆంధ్రదేశమునకు మితిలేని నష్టము సంభవించినది.

## మహాసంగ్రామము.

సామాన్యముగ మండల సభలయందు మండలవిషయముల గూర్చియే ప్రశంసించుట యుచితమైనను, స్థానిక స్వపరిపాలనా విధానము స్వరాజ్యసౌధమునకు ప్రథమసోపానము గనుకను, ప్రపంచ చరిత్రయందు ఎన్నఁడును కనివినియుండని ఘోరసంగ్రామదవానలము ఇంకను అతితీవ్రముగ దగ్ధముచేయుచున్నది. గనుకను తత్సంబంధమగు సమస్యలనుగూర్చి ప్రప్రథమమున ప్రశంసించుట యత్యావశ్యకము. ఈ సంగ్రామము పెక్కుపరిశ్రమలు మున్నగువానిని రూపుమాపి మితిలేని ధనజననాశనమును గావించినదను విషయమెల్లరకును విశదమె. ఇట్టి దుస్సహములగు నాపత్తుల కెన్నిటికో సంగ్రామమాస్పదమైనను, చిరకాలమునుండి శక్తిసామర్థ్యములను యుద్ధనైపుణ్యమును జూప నవకాశములేని హైందవసైనికులకు మిత్రమండలివారి పక్షమునఁ బోరాటములోఁ బాల్గొని ధైర్యస్థైర్యములఁ జూపి పెక్కురంగస్థలములందు జయమువడసి రాజభక్తిని వెల్లడిజేయు నవకాశము కలిగినందులకు మనము మిగుల సంతసింపవలసియున్నది. ఘోరముగ ప్రేలుచున్న ఫిరంగులనైన లక్ష్యముచేయక, శత్రుసేనలపై తారసిల్లి తమ

బలపరాక్రమమును చూపిన హైందవవీరులకును పాశ్చాత్య వీరుల
కును భేదము లేదని స్పష్టమయినది. కాని మనకు మొదటినుండియు
ఆయుధప్రయోగనిషేధము లేక యుద్ధ విద్యాకౌశలము కలిగియుండి
నచో నీసమయమున మన ప్రభుత్వము వారికి మితిలేనిసహాయము
చేసి ఇదివఱకే జయముకలుగఁజేయు విషయమున మిగుల పాటుపడి
యుందుముగదా ! ఫ్లాండర్సు, ఫ్రాంసు, మెసపొటేమియా, దక్షిణ
ఆఫ్రికా మొదలగురంగస్థలములయందు మన హైందవ సోదరులుచూపిన
శౌర్యపరాక్రమము ఇరుపక్షముల పాశ్చాత్యసేనానీకములకు అత్యం
తాశ్చర్యము కలిగించెను.

ఏకారణమువల్లనో ఒకసంవత్సరము క్రిందటివఱకు ఆంధ్రులను
సేనలోఁ జేర్చుకొనుటమానిరి. ఈనిషేధమునుగూర్చి అవకాశము తట
స్థమయినప్పుడెల్ల ఆంధ్రదేశమందలి మండలసభలలోను, ఆంధ్రమహా
సభలలోను, తదితరసభలలోను పలువిధముల చర్చించి తీర్మానములఁ జేసి
ప్రభుత్వమువారికి విశదపఱచియున్నను మనకోరికలను మన్నించ
లేదు. కాని ఇప్పటి ప్రబలసంగ్రామావసరమునుబట్టి మనదొరతనము
వారు పైనిషేధమును ఒకవిధముగ మాన్పిరి. హైందవరక్షకసైన్యము
(Indian Defence Force) నొకదాని నేర్పఱచి మనయాంధ్రయువకు
లనుగూడఁ జేర్చుకొని దేశరక్షణకు అవసరమగు శిక్షనొసఁగుచున్నారు.
అట్టి శిక్షనుపొందిన కొందఱు దేశసేవఁ జేయనవకాశమెప్పుడు లభ్యమ
గునాయని కుతూహలపడుచున్నారు. ఇంతియెగాక, అసలుసేనలో
సైనికులను జేర్చుకొనుటకై ఆంధ్రమండలములలో ననేకప్రదేశములందు
దొరతనమువారు ప్రయత్నముఁ జేయుచున్నారు. ఇట్లు ఆంధ్రదేశీయు
లకు సేనలోఁ జేరితమబలపరాక్రమములను రాజభక్తియును ప్రచుర
పఱుప నవకాశము గలిగినందులకు మనమెంతయు సంతోషింపవలెను.

ప్రధానమంత్రిగారిటీవల మనుష్యబలమును ద్రవ్యసహాయ
మును ముందటికంటె హెచ్చుగా ప్రభుత్వమువారికి ప్రజలు యిచ్చి



నఁగాని యీ సందిగ్ధసమయమున సామ్రాజ్యము సురక్షితముగా నుం
డదను మొదలగు సంగతులతో నొక విజ్ఞప్తిని పంపిరి. రుష్యావిచ్ఛేద
మువలన మిత్రమండలి వారికిఁ గొంచెము దౌర్బల్యము కలిగినది. కాని
అమెరికా సంయుక్తరాష్ట్రములవారి సహాయమువలన ఎక్కువ వసతు
లేర్పడినవి. తురుష్కులు జర్మను లధీనమై యుండుటచేత పరిషియాదే
శముగుండ తూర్పు దేశములకు శత్రు నివహంబులతో వచ్చుటకు
మార్గమేర్పడునేమోయని భీతికలిగినది. అయినను మన ప్రభుత్వము
వారికి పరమమిత్రులగు ఆఫ్గన్ దేశప్రభువగు అమీరుగారును
జపాన్ ప్రభుత్వమువారును సంగ్రామములోఁ బాల్గొని శత్రువులను
వెంటనే మరలింపఁగలరు. కేవలము ఇతరులమీఁద ఆధారమైయుండక
మనమును మనయావచ్ఛక్తిని సామ్రాజ్య సంరక్షణ నిమిత్తము ధార
పోయవలయును. కాని మనము మాతృదేశారాధనకై పాటుపడుచు
న్నామను నుత్సాహము వారు మనకు మునుముందు కలుగఁజేయవ
లెను. భారతీయులకెల్లరకును యుద్ధాంతమున కెనడా, ఆస్ట్రేలియా
మున్నగు వలసరాజ్యములతోఁబాటు స్వపరిపాలన మొసంగునటుల నిశ్చ
యించి అందుకు మొదటిభాగముగ అఖిల భారతదేశీయ మహమ్మ
దీయ సభలలోఁ గోరినసంస్కరణలకుఁ దక్కువగాని సంస్కరణలనొసం
గఁబడునని శాసించుచు నొక చట్టమును పార్లమెంటులోఁ బెట్టవలెను.
మఱియు 1878సంవత్సరములో అములులోనికిఁ దేఁబడినఆయుధచట్టమును
వెంటనేరద్దుచేయవలెను. ఇటీవల ఢిల్లీలో రాజప్రతినిధిగారు జరిపినసా
మ్రాజ్యసమావేశసమయమున చేయఁబడినతీర్మానముల చొప్పున మనము
ప్రభుత్వమువారికి ధనసహాయ్యమునుచేసి మనుష్యబలమును సమకూ
ర్చవలయును. ఇదివఱకే మనము దొరతనమువారికెక్కువ ధనస
హాయము చేసి యున్నాము. కాని యిదిచాలదు. యుద్ధములో మిత్ర
మండలివారికి పరిపూర్ణజయము కలుగుటకు హైందవ ప్రజలు గూడ
ఆంగ్లప్రభుత్వమువారికి ఎక్కువ ధనసహాయము చేయవలెను. ముఖ్య
ముగ నూతనముగఁ ప్రకటింపఁబడిన హైందవదేశపు రెండవ యుద్ధఋ
ణము పూర్తిగా వారికి లభించునటులఁ దగుప్రయత్నముచేయవలెను.

అసలు సైన్యములోఁగూడ మన మండలమునుండి సైనికులు ఎక్కువగ చేరునట్లు మనము కృషిచేయవలెను అయినను, సేనలోఁ క్రొత్తవారిని చేర్చుటకై ప్రభుత్వమువారిచే నియమింపఁబడిన వారిలోని కొందఱి చర్యవలన, సేనలోఁ జేరుట కుత్సాహము కలుగుటకు మారుగఁ గొన్ని చోట్ల పామరజనులకు సేనలోని కొలువన భీతియు విముఖత్వమును కలుగుచున్నది. అట్టివారిని దొరతనమువారు తగినట్టుల మందలించి సౌమ్యమగు మార్గములనే ప్రజల నుత్సాహపఱచి సేనలోఁ జేర్పవలెను.

## స్వరాజ్యము.

ఈకాలము భారతీయుల హృదయములను స్వరాజ్యవాంఛాపూరితములఁ గావించుచున్నది. స్వరాజ్యమనినను స్వపరిపాలనమనినను ప్రజలు స్వయముగా నిర్వహించు పరిపాలనమని యర్థము. కాని అట్లనుటచేత మన కిప్పుడు ప్రభువులుగానున్న ఆంగ్లేయుల విడనాడుట కాదు. ఆంగ్లేయచక్రవర్తిగారి యాధిపత్యమునకు లోఁబడిన ప్రజాభిప్రాయమునకు చెల్లుబడి కలిగిన రాజ్యాంగపద్ధతి యని యర్థము. ప్రకృతమున మన దేశమున నమలులోనున్న రాజ్యాంగమునందు ప్రజాభిప్రాయము చెల్లుటకు అవకాశము లేదు. ప్రజలచేత నెన్నుకొనఁబడిన ప్రతినిధులు శాసనసభలలో సభ్యులుగానున్నను దొరతనమువారిచే నియమింపఁబడిన అధికారసభ్యులును అనధికారసభ్యులును కలసి హెచ్చుసంఖ్యాకులగుటచేతను సాధారణముగా వారెప్పుడును దొరతనమువారిపక్షము వహించుట సంభవించుచుండుటచేతను ప్రజాప్రతినిధులవాక్యములు వ్యర్థములగుచున్నవి. మఱియును శాసనసభలకు చట్టనిర్మాణము మొదలగు కార్యములతో సంబంధమేగాని రాచకార్యనిర్వాహణమునందు జోక్యము లేదు. అందునకు ప్రత్యేకముగాఁ గార్యనిర్వాహకసంఘ మొక్కటి గవర్నరుగారికిని మఱియొకటి గవర్నరుజనరల్ గారికిని సహాయముగానుండి పరిపాలనా కార్యములు నిర్వర్తించుచున్నవి. ఈకార్యనిర్వాహకసంఘములలో నొక్కొక్క యనధికారసభ్యు డుండును



26

గాని ఈయనయును దొరతనమువారిచే నియమితుఁడగుటచేతను తక్కిన సభ్యులందరును అధికారవర్గములోఁ జేరినవారగుటచేతను తా నొక్కఁడు ప్రజానుకూలముగాఁ గార్యము నిర్వహింపఁజాలని స్థితిలో నున్నాఁడు. ఇట్టి సందర్భములు గమనించియే స్వపరిపాలనాధికారము కావలయునని దేశీయమహాజనసభలోఁ దీరుమానము చేయుచు వచ్చిరి. దేశమునం దంతటను తదనుకూలమగు నాందోళనమునకై లోకమాన్యతిలకు, శ్రీ ఆనిబిసెంటుగార్లు స్వరాజ్యసమితుల స్థాపించి ఆందోళనము వ్యాపింపఁజేసిరి. ఐరోపామహాసంగ్రామములో భారతసైన్యములు పాశ్చాత్యసేనలతోఁబాటుగ యుద్ధభూమియందు పరాక్రమము ప్రదర్శించుటయును భారతీయులు యుద్ధమునకు సహాయము గావించి రాజభక్తి వెల్లడించుటయును గమనించి భారతీయులకు ఆంగ్లేయసామ్రాజ్యములోని స్వతంత్రరాజ్యములతోటిపాటుగ స్వత్వములఁ గల్పించుట సమంజసమని పాశ్చాత్యరాజ్యతంత్రకోవిదులును కొందఱు వ్రాక్రుచ్చిరి. మన దేశమందును స్వరాజ్యాందోళనము నానాఁటికి వ్యాపించి ప్రజ్వరిల్లసాగెను. ఈ దేశమునందలి అధికారవర్గమువారు స్వరాజ్యాభిలాష జనులయందు గాఢమగుటవల్లకాఁబోలును ఆ యాందోళనమునకు మూలకారకులైన శ్రీ ఆనిబిసెంటుగారిని వారికిఁదోడ్పడిన అరండేలు, వాడియాగార్లను మఱికొందఱిని నిర్బంధావాసశిక్షలయం దుంచిరి. రోషపూరితులైన ప్రజలు తీవ్రమగు నాందోళనము చేయుటచేతఁ గొందఱికి ప్రవాసశిక్షలఁ దొలఁగించిరి. స్వరాజ్యాందోళనము దేశమున మఱింత తీవ్రముగ సాగెను. హిందువులును మహమ్మదీయులు నేకమై దేశీయమహాసభలో స్వరాజ్యము ఆవశ్యకమని తీరుమానించుచు స్వపరిపాలనావిధాన మొక్కటి ప్రకృతమునకు అవలంబనీయముగాన దానినిప్పుడే యొసంగుఁడని దొరతనమువారికి విన్నవించిరి. ఆస్వపరిపాలనా విధానములోఁ బ్రస్తుతమున్న రాజ్యాంగపద్ధతులయందు ముఖ్యముగా నీదిగువనుదహరించినమార్పులు సూచింపఁబడినవి.

(1) రాష్ట్రీయ శాసనసభలలో సభ్యులు అయిదింట నాలుగుపాళ్ళు ప్రజలచే నెన్నుకొనఁబడినవారుగా నుండవలయు ననియును, సభాధ్యక్షులుకూడ సభ్యులెన్నుకొనినవారేగాని ఇప్పటివలె గవర్నరుగారు సభాధ్యక్షులుగ నుండఁగూడదనియును,

(2) రాష్ట్రీయ ప్రభుత్వవర్గము—ఇదియే రాచకార్యనిర్వాహకసంఘము. దీనిలో సగముమందిని శాసనసభ్యులలో ప్రజానియమితసభ్యులచే నెన్నుకొనినవారుండవలెననియును,

(3) సామ్రాజ్య శాసనసభలో నూటయేఁబదిమంది సభ్యులుండవలయుననియును, వీరిలో నూటయిరువదిమందిని వివిధరాష్ట్రీయ శాసనసభలలోఁ ప్రజానియమిత సభ్యులెన్నుకొనవలయు ననియును, అధ్యక్షులు గవర్నరుజనరలుగారుగాక సభ్యులెన్నుకొనినవారుండవలయుననియును,

(4) సామ్రాజ్యప్రభుత్వవర్గము:— అనఁగా గవర్నరు జనరల్ గారికిఁ దోడుగనుండు రాజకార్యనిర్వాహకసంఘము. దీనిలో సగముమందిని సామ్రాజ్య శాసనసభ్యులలోఁ ప్రజానియమితసభ్యులే యెన్నుకొనవలయుననియును,

(5) హిందూదేశమంత్రిగారికిఁ దోడుగనుండు సహాయసంఘము రద్దుచేసి మంత్రిగారిజీతము యిప్పటివలె హిందూదేశము భరింపనవసరము లేకుండ ఇంగ్లాండు రాజ్యమువారే భరింపవలెననియును,

ఈపైనసూచించిన మార్పులవలన శాసనసభలలోఁ ప్రజాప్రతినిధులు హెచ్చుసంఖ్యాకులుగా నుండుటచేత నిప్పటివలెఁగాక ప్రజాప్రతినిధుల సమ్మతులు హెచ్చై వారియభిప్రాయములు చెల్లుట కవకాశము కలుగుచున్నది.



అధికారములోనున్న గవర్నరుగారుగాని గవర్నరుజనరల్ గారుగాని అధ్యక్షులుగ నుండకపోవుటచేత స్వాతంత్ర్యము హెచ్చుటకవకాశము కలుగుచున్నది. మఱియును శాసనసభ్యులుచేసిన తీర్మానముల ననుసరించియే ప్రభుత్వవర్గము వారనఁగా రాచకార్యనిర్వాహకసంఘమువారు పరిపాలన కార్యముల నడుపుచుండవలయును. ఆదాయవ్యయముల పట్టీలు శాసనసభలలో నిర్ణయింపఁబడిన ప్రకారము అమలునకు రావలయును. ఇట్లు ప్రజాభిప్రాయము చెల్లుటకే యేర్పాటులు చేయబడినవి. ప్రభుత్వము ప్రజలనిమిత్తముగాని ప్రభువుల నిమిత్తముకాదుగాన ప్రజాభిప్రాయము ననుసరించియే చేతనైనంతవఱకు రాచకార్యము నిర్వహించుట ఉన్నత రాజ్యాంగ లక్షణము. పైనుడివిన ప్రకారము దేశీయ మహాజనసభచే నిర్మితమగు రాజ్యాంగవిధానము పూర్ణమైన స్వపరిపాలనావిధానమని భ్రమపడఁగూడదు. దేశసంరక్షణావశ్యకమగు సైన్యాధికారము అన్యరాజ్యములతోడి సంబంధములగు వ్యవహారము మొదలగు మఱికొన్ని ముఖ్యములగు అధికారములన్నియును ఆంగ్లేయ ప్రభుత్వమువారియందే యుంచఁబడినవిగాని శాసనసభలకట్టిజోక్యము కలుఁగజేసుకొనుటకును అవకాశము లేదు. ఇట్లు సంకుచితమగు స్వపరిపాలన మొసఁగుటకైనను తగదని వాదించువా రనేకులు గలరు. ఆంగ్లేయ దేశమున సిడెన్హాము ప్రభువును ఆయనతోఁ జేరిన మరికొందఱును మనదేశమున బ్రాహ్మణేతర నాయకుఁడగు డాక్టరు నాయరు ప్రభృతులు వీరి వ్యతిరేకాభిప్రాయము లట్లున్నను లయొనల్ కర్టిస్ అను పాశ్చాత్యులొకరు మనహిందూదేశ ప్రజలస్థితిగతుల విమర్శచేయుచుఁ గొన్నిగ్రంథములు వ్రాసి అందు రాజ్యాంగవిధానమును గూర్చి చర్చించి ప్రస్తుతము మనము గోరుచున్న స్వపరిపాలనావిధానము సంపూర్ణముగానిచ్చుటతగదని వక్కాణించుచు, రిజిష్ట్రేషను శాఖ, ఆరోగ్యశాఖ మొదలగుకొన్ని అముఖ్యములగు శాఖలలో నీశాసనసభ్యులకు సంపూర్ణాధికారమొసఁగి వారు దానినికొన్ని వత్సరములు నిర్వహించిన వెను

కవారి సామర్థ్యమును గమనించి తక్కిన శాఖలముందుగూడ అట్టిస్వతంత్రమును నూడగొట్టుటయును యుక్తమని వ్రాసెను. ద్వంద్వపరిపాలనముగుటచే ఇదిమిక్కిలి ఆక్షేపణార్హమైనఏర్పాటు. ఈప్రత్యేకశాఖాపరిపాలనకు వలయుద్రవ్యము సమకూర్చుటకు ఇదివఱకేపన్నులతో నణఁగిపోవుచున్న జనులకసంతృప్తి మున్నగు ఆటంకములు కలిగి పరిపాలనా సౌకర్యముతగ్గిపోవును. స్వతస్సిద్ధముగ లోపములు సిద్ధించుటచేతను సుకరముగ మనము స్వపరిపాలన కనర్హులమని తేలును. మనదేశమున స్వరాజ్యాందోళనము బలమైన పిమ్మటనే హిందూదేశమంత్రిగారయిన మాంటేగుగారు మనదేశమునకువచ్చి రాజప్రతినిధిగారితోఁగూడ దేశమునందు ముఖ్యస్థానములలోఁ బ్రజానాయకులొసంగిన విజ్ఞాపనములను గైకొని ప్రభుత్వవర్గమువారితో దీర్ఘముగ ఆలోచనలు చేసి ఇప్పుడు ఇంగ్లాండునకుఁజేరినారు. నేఁడో రేపో స్వపరిపాలనా విధానమేదో యొకదానిని శ్రీమాంటేగుగారు పార్లమెంటుసభలో వెల్లడించెదరని తెలియవచ్చుచున్నది. హైందవదేశ ప్రజలందఱును చెవులుసారించి వినుటకు సంసిద్ధులైయున్నారు. వారియాశలేమగునోగదా!

## రాయబారములు.

కర్టిసుగారు నివేదించిన విధానమే చాలునని మనదేశములో కొందఱి యభిప్రాయముగ నున్నట్లుకనుపించుచున్నది. వెల్బివర్గమువారు హిందూదేశ సమస్యలకు విరుద్ధభావమును వెల్లడి చేయుచున్నారు. ఇంగ్లాండు దేశమున సిడెన్‌హామ్ ప్రభువుమొదలగు కొందఱు యూరోపియను వర్గమువారు హైందవజాతీయసభ యొక్కయు మోస్లిమ్ సభయొక్కయు స్వరాజ్య సమితులయొక్కయు విధానమునకు విరుద్ధముగ అక్రమాందోళనము చేయుచున్నారు. ఈతరుణమున ఆంగ్లప్రజలకు మనదేశపరిస్థితులను చక్కఁగా బోధించుటకు స్వరాజ్యసమితులవలన నియమింపఁబడిన రాయబారులలో గా॥ బీ వి. నరసింహఅయ్యర్‌గారు మొదలగువారు ముందుగను లోకమాన్య తిలక్,



పాలు, కపర్దె, మున్నగువారు రాజప్రతినిధిగారి యాజ్ఞవడసిపిమ్మటను బయలువెడలిరి. మొదటబయలుదేరినవారు జిబ్రాల్టర్ వఱకును తక్కినవారు కొలంబోవరకును వెళ్లిరిగాని వారికొసంగఁబడిన యాజ్ఞాపత్రికలు యుద్ధమంత్రివర్గము వారివలన రద్దుచేయఁబడినందున వారు తిరిగి స్వదేశమునకు రావలసివచ్చినది. ఇందువలన భారతీయులకు మిగుల ఆశాభంగముకలిగినది. మాంటేగుగారు అప్పటికి హిందూదేశములో నుండిరి గనుకను సంగ్రామ మతితీవ్రముగ జరుగుచున్నందునను బ్రిటిషు ప్రజలు భరతవర్ష సందేశవాహకుల ప్రసంగములను వినఁజాలరని యుఁగాబోలు వారి ప్రయాణనిరోధమును గావించిరి. ఇదిబహు అక్రమము సిడెన్‌హామ్ మొదలగు వారు హిందూదేశమునకు విరుద్ధముగు నాందోళనము చేయుచున్నదియు ఆసమయముననేకదా ఇట్టితరి రాయబారుల ప్రయాణనిరోధము చేయుట, ప్రపంచ స్వాతంత్ర్యమును కాపాడునిమిత్తమే యుద్ధమునకుఁ బూనుకొంటిమని బహిరంగముగఁ జాటించిన ఆంగ్లప్రభుత్వమువారి కెంతమాత్రముతగదు. పైవారిని నిరోధించుచు డాక్టరునాయరుగారికి సెలవొసంగుటవలన ప్రభుత్వమువారు కేవలము పక్షపాతబుద్ధితోఁ బ్రవర్తించుచున్నారని ప్రపంచమునకు వెల్లడియగుచున్నది.

## పరిశ్రమలు.

అనాదిగ హైందవులలో నెక్కువమందికి వ్యవసాయమేముఖ్యవృత్తిఅయినను అవసరమగునంతవఱకు బట్టలనేత మొదలగుకొన్ని పరిశ్రమలుమ గలవు. ఇవి చేతితోనే చేయుచుండిరి. రానురానుపాశ్చాత్యులేర్పరచిన యంత్రస్థాపనములచేఁ బెక్కుచేతిపనులు మూలఁబడినవి. అట్టిచేతిపనులే ఆధారము గలవారనేకులు తమకులవిద్యను సిర్భంధముగమాని మరచి కూలి మొదలగు నితరవృత్తుల నవలంబించిరి. మన దేశమునఁ బండు ప్రత్తి, గనులలో దొరకు కొన్ని ఖనిజములను అత్యల్పధరలకు అన్యదేశములకుఁ గొనిపోయి వానిని యంత్రముల మూలమున కొలఁదికాలములో నూలుబట్టలు మొదలగు నుపయోగక

రములగు, వస్తువులుగ మార్చి వానిని అత్యమితమగు ధరలకు తిరిగి మనకే యిచ్చుట యెల్లరకుఁ దెలిసిన విషయమె. ఇటీవల మన దేశీయులలోఁ గొందఱు బుద్ధిమంతులు ఇందువలన మన దేశము క్రమక్రమముగ బీదస్థితిలోనికి వచ్చుచున్నదనియు, దీనిని మాన్పించుట శ్రేయోదాయకమగుననియు పలుభంగుల బోధించుటయెగాక స్వదేశవస్తు నిర్మాణమును ప్రోత్సాహపఱచి విదేశవస్తువుల బహిష్కరించుట యావశ్యమని ఎన్నిసభలలోనో గంభీరోపన్యాసముల సలిపి తీర్మానములఁ జేసిరి. ఇంతలో ఘోరసంగ్రామము సంభవించి యంత్రములు యంత్రముల సామానులు అన్నిచోట్లను కరవై యంత్రనిర్మితవస్తువులైనను, విరివిగ దొరకకయు దొరికిన వాని ధరలు విపరీతమగుటచేతను ప్రజలు మిక్కిలి బాధలుపడుచున్నారు. ఇదే సమయమని జపానువారు ఏమేమో వస్తువుల నిర్మించి మనమీఁదఁబడవేసి మితిలేనిలాభమును తీయుచున్నారు. కావున నీ తరుణమున మన దేశీయులు స్వదేశపరిశ్రమలను విరివిగ ప్రారంభించి దేశోపకారము చేయుట మిక్కిలి కర్తవ్యము.

### ఆంధ్రోద్యమము.

ఆంధ్రజాతీయభావ ముద్భవింపఁజేసి వృద్ధిపఱచుటయే ఈ యుద్యమమునకు ప్రధానోద్దేశము. ఇది భారతజాతీయోన్నతాదర్శమున కొకింత భంగకారి యని కొంద ఱందురు. ఈ ఆక్షేపణము సరికాదు. విషయమును సలక్షణముగ విమర్శించినవా రిట్టి ఆక్షేపణలను చేయరు. రేకులన్నియు రమ్యముగ నుండినగాని పుష్ప సుందరముగ నుండదు. అవయవములన్నియు బాగుగ నుండినగాని శరీరసౌష్ఠవ మేర్పడదు. అదే రీతిని హిందువులలోని వివిధజాతులవారి ప్రత్యేకాభివృద్ధి కలిగినగాని అఖిల భారతజాతీయాభివృద్ధి యేర్పడఁజాలదు. ఈ ఆంధ్రోద్యమము గుంటూరుపురముననే కొందఱు దేశభక్తుల మానసంబుల నుద్భవించి క్రమక్రమమున దేశమంతట వ్యాపించి వర్ధిల్లుచున్నది. ఈ యుద్యమ వ్యాపన మిటీవల పలుచోట్ల వెలువడుచున్న పుస్తకభాండాగారములు, గ్రంథమాలలు, వార్తాపత్రికలమూలమున వృద్ధిఁజెందుచు



న్నది. ఈ సందర్భమున ఆంధ్రపత్రిక ఆంధ్రలోకమునకుఁ జేయుచున్న సేవ మిగుల ప్రశంసనీయము. జనులలో దేశాభిమానమును భాషాభిమానమును హెచ్చినది. మఱియు బాగుగ విద్యవ్యాపించుటకును రాజకీయసాంఘిక ఆర్థికాభివృద్ధి కలుగుటకు నొకింత యవకాశము కలిగినది. ఆంధ్రజాతికి అన్నివిధములను అభివృద్ధి కలుగుటకు చెన్నరాజధానిలోనున్న పదునొకండు మండలములలోని తెలుఁగువారు చేరి యొక రాష్ట్రపు ప్రజలుగ నేర్పడుట అవసరమగు మొదలగు విషయములతో నొక విజ్ఞప్తిని చెన్నపురిలో హిందూదేశమంత్రి మాంటేగు గారికి ప్రదర్శింపఁ బ్రయత్నించినప్పుడు కొన్ని విఘ్నములు తటస్థించినవి గాని శ్రీ న్యాపతి సుబ్బారావుపంతులుగారు మొదలగు దేశనాయకుల ప్రబల ప్రయత్నములచే నంగీకృత మయ్యెను. అట్టి దేశవిభాజ్యమందలి తత్వమును రాజప్రతినిధి మొదలగు ప్రభుత్వోన్నతోద్యోగులును, ఆనిబిసెంటు, తిలక్ మొదలగు దేశసేవా ధురంధరులును ఒప్పుకొనుటయేగాక ప్రభుత్వమువారు వంగదేశవిభాజ్యమును రద్దుచేయుటయందును బీహారు రాష్ట్రనిర్మాణ మందును ఈ తత్వమునే వ్యక్తీకరించి యున్నారు.

### భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణము.

ఇందును గూర్చి గా॥ బయ్యా నరసింహేశ్వరశర్మగారు సామ్రాజ్యశాసన నిర్మాణసభయందు గడచిన ఫిబ్రవరి నెలలో స్వపరిపాలనాలభ్యత కొఱకాయా భాషలననుసరించి దేశమునంతయును తిరిగి విభజించుట అవశ్యకమని వ్యక్తీకరించుచు ఈక్రింది తీర్మానము నుపపాదించిరి.

"బ్రిటిషు ఇండియాయందు స్వపరిపాలనా ప్రతిష్ఠాపనలు ఫలప్రదములగుట రాష్ట్రప్రదేశములను పునర్విభజనమును చేయుచు అవసరమైనచోట నూతన రాష్ట్రముల నేర్పఱుపవలయును. (2) వీలయినచోట వీలైనంతవఱకును ముఖ్యముగ నొక భాష నే మాటలాడువారి సంఖ్య హెచ్చుగనున్నపుడును, అట్టిమార్పు వారుకోరునపుడును,

భాషాధారమునఁ జేయవలయునని ఈసభవారు గవర్నరు జనరల్ గారికి సూచించుచున్నారు."

ఇట్టి తీర్మానము నుపపాదించుటచే దేశమున కంతికును శ్రీ శర్మగారు యుత్కృష్టసేవ నొనర్చి దేశీయులెల్లర కృతజ్ఞతకుఁ బాత్రులైరిగాని ప్రజా ప్రతినిధులగు సామ్రాజ్యసభ్యుల మైకకంఠ్య మగు నామోదమునుఁ బొందజాలరైరి. దీనికి అధికార సభ్యులు తటస్థులుగ నుండిరి. ఇందలి సిద్ధాంతము నంగీకరించి గాని అంగీకరింపక గాని ప్రతికూలురుగ నున్నవారు విషయపరిజ్ఞానము లేకయే యటుల ప్రతి ఘటనఁ జేసిరని యెంచఁదగి యున్నది. ఈ విషయ చర్చసందర్భమున జిన్నాగారు శర్మగారిని అన్యాయముగ నిందించిరి. ఇందువలన శర్మగారికిఁ గలిగిన లోపమేమియు లేదు. తీర్మానవాడినను జరిగిన చర్చవలన అందలి సిద్ధాంతమునకు బలము గలిగినది. కేసరి, మరాటా పత్రికలమూలముననే గాక దేశమందంతటను సిద్ధాంత మామోదింపఁబడినది. కావున శర్మగారు నిరుత్సాహముఁ జెందక సాధ్యమైనంత త్వరలో నా తీర్మానమును దిరిగి సామ్రాజ్య శాసనసభలో నుపపాదించుట కర్తవ్యము.

## ఆంధ్ర జాతీయోపసంఘము.

రాజకీయాందోళనము నాంధ్రభాషలోఁ జరిగించుట యావశ్యకమనియును దీనికనుగుణ్యముగ నాంధ్రమండలము లన్నియును నొక్క రాష్ట్రముగఁ బరిగణింపఁ బడవలయు ననియును, కొన్ని సంవత్సరములనుండి మనము కోరఁగా గతసంవత్సరములోఁ జరిగిన దేశీయ మహాసభలోఁ బ్రత్యేకముగ నాంధ్రరాష్ట్రీయోపసంఘము నేర్పఱచుకొనుట కొప్పుకొనిరి. కాని, ఈ సంఘముయొక్క ఏర్పాటులకు విఘ్నము కలుగఁ జేయు నుద్దేశముతోఁ గొందఱు ప్రముఖులు పని చేసిరి. వారిలో దివాన్ బహదూరు కేశవపిళ్ళగారు ముఖ్యులు. బళ్లారి, అనంతపురము, చిత్తూరు జిల్లాలలోని కొన్ని సంఘములు



30

నూతనాంధ్రోపసంఘముతోఁ గలిసియుండుట కొప్పికొనినను ఆయా జిల్లాసంఘములవారు చెన్నపురిరాష్ట్రీయోపసంఘము నంటియుండుటకే ప్రయత్నించిరి. ఇది దేశీయసభావిధానమునకు విరుద్ధము. ఇందునుగుఱించి పిళ్ళగారు అఖిల భారతసభాస్థాయి సంఘమునకు వ్రాసిన లేఖ వలన వారికి ఆంధ్రోద్యమము పట్లఁగల సహజద్వేషము వెల్లడయినది. ఆమండలములవారు ఆంధ్రసంఘమువారితో నుండుటయే సరియని యభిప్రాయపడుచు అఖిలభారత సభాస్థాయిసంఘమువారు దీనినిగూర్చిన విమర్శనమును తిరిగి దేశీయసభకూడువఱకు నాపివేసిరి. ఆయామండలములలోని ఆంధ్రసోదరులు ఇతరుల దుర్బోధనలను వినక తక్కిన ఆంధ్రమండలములవారితో నేకీభవించియుండుట ధర్మము, శ్రేయోదాయకము.

## విద్యావ్యాపనము.

ఈ మండలములో 2000 (రెండువేలు మొదలు) 1000 ఒక వెయ్యి వఱకు జనసంఖ్య గల 407 గ్రామములలో 376 ప్రాథమిక పాఠశాలలు కలవు. 1000 వెయ్యి మొదలు 500 వరకు జనసంఖ్యగల 269 గ్రామములలో 208 యును. 500 మొదలు 200 వఱకు జనసంఖ్య గల 289 గ్రామములలో 110 పాఠశాలలును 200 కు తక్కువ జనసంఖ్యగల 123 గ్రామములలో 17 ప్రాథమిక పాఠశాలలును కలవు. కనుక పాఠశాలలుకావలసిన గ్రామము లింకను పెక్కుగలవని స్పష్టమగుచున్నది. మఱియు మన మండలమున పది గవర్నమెంటువారివి, మ్యునిసిపల్ వారివి 4, లోకల్ బోర్డువారివి 48, సహాయమును బొందుచున్న మిషనువగైరా ప్రైవేటు పాఠశాలలు 47 మొత్తము 109 బాలికా పాఠశాలలు గలవు. దీనిని బట్టి బాలికలకు విద్యనేర్పువసతులు ఎంత తక్కువగనున్నవో విశదమగును. మఱియు గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు పట్టణములలోఁ బూర్తియగు ఉన్నతపాఠశాలలును, నర్సారావుపేట, పొన్నూరు, రేపల్లెగ్రామములలో అసంపూర్తియగు ఉన్నత పాఠశాలలును, గుంటూరులో ఏ. ఇ. యల్. మిషనువారి

రెండవతరగతి కళాశాలయును, గలవు. కాని దేశమున సాధారణముగ రయితులు మొదలగువారిలో విద్యాగంధ మెఱుఁగనివారు పెక్కులుగలరు. కావున నిర్బంధప్రాథమిక విద్యను గుఱించిన నిబంధనలు త్వరలో రావలెను. మైసూరు, బరోడా మున్నగు స్వతంత్రసంస్థానములలో నిర్బంధప్రాథమికవిద్య గఱపఁబడుచున్నది. జనులందు కొంత మాత్రమును ప్రతికక్షులుగ లేరు. ఈ విద్యావ్యాపన సందర్భమున లండను టైమ్సు విద్యానుబంధ సంచికలో నిటుల వ్రాయఁబడినది. “ప్రాథమికపాఠశాలలను గుఱించి ప్రజలలో ననుకూల భావము వ్యాపింపకుండుట కొక కారణము గలదు. విద్యాపద్ధతి దైనిక జీవనమున కనుకూలింపదని తలిదండ్రులు తలంచుచున్నారు. అందుచే ప్రస్తుతపు విద్యతోపాటు పారిశ్రామిక విద్యగఱపి, లాభకరమగువిద్యను బోధించు టవసరము. ఇప్పటి పద్ధతిప్రకారము బాలురకు వ్రాఁతయు, చదువును, నేర్పఁబడును. కాని గృహమునకుఁబోయినపిమ్మట నివి అక్కఱ యుండదు”. మఱియు విద్యయెడల ప్రభుత్వ ధర్మమును గూర్చి ఈ పత్రికయే యిటుల వ్రాసినది. “హిందూదేశమున ఇంగ్లండు వేల్సులకన్న, ఏడురెట్లపైన జనసంఖ్య గలదు. కాని చదువుకొను పిల్లలీ దేశమునకంటె తక్కువమంది గలరు. కావున హిందూదేశమున విద్య వ్యాపింపవలయునని రాష్ట్రీయ ప్రభుత్వములకు పుష్కలముగ ధన మొసఁగవలయును. సామ్రాజ్యప్రభుత్వమువారు దయాధర్మముగ నిచ్చు గ్రాంటుల పద్ధతికన్న సౌష్టవమగు పద్ధతి యుండవలెను. విద్యకొఱకుఁ దగిన మొత్తమును ప్రభుత్వమువారు ప్రత్యేకించి యుంచవలెను. ఇష్టమువచ్చిన ధనమును వెచ్చించిన చాలదు. ఇందునకుఁ దగిన హామీని ప్రభుత్వమువారియ్యనిచో. త్రాడు బొంగరములేని కార్యక్రమము నేర్పఱచుటచే లాభమే మాత్రము నుండదు.”

ఈసంగతులన్నిటిని మనప్రభుత్వమువారును చక్కగ గమనించి యుద్ధానంతరమునైనను మనదేశమునకూడ ప్రాథమికవిద్యను నిర్బంధము చేయవలయును. ద్రవ్యలోపముచే నట్లు చేయసాధ్యముకాని



యెడల భూమిపన్నుమీఁద రూపాయి ఒకటింటికి దమ్మిడీవంతున నూతనముగ పన్నునైనను విధించి ఈయుద్యమము సాగించుట అవసరము.

## ఆంధ్ర విశ్వ విద్యాలయము.

ఈవిశ్వవిద్యాలయమును స్థాపించుట యావశ్యకమని ప్రభుత్వమువారు ఒప్పుకొనియు ఇంతవఱకు నట్టి ప్రయత్నము లేవియును జూపినట్లు కానరాదు. ఆంధ్రమండలములలోఁ దగినన్ని మొదటి తరగతి కళాశాలలు లేకపోవుటయొక అభ్యంతరమేమొ. మనజిల్లాలో ఏ. ఇ. యల్. మిషనువారు తమకళాశాలను మొదటి తరగతిలోనికి మార్చుటకు నుద్యుక్తులై యున్నట్టు వినుట కొంతయు సంతసింపవలసియున్నది. మనజిల్లాలో విద్యావ్యాపనమునకు ఈమిషను వారు మిగుల సహకారులు. వీరి కళాశాలకాక జిల్లాలో మనవారు మఱియొక కళాశాలనుకూడ స్థాపించుట యవసరము. ఇటులే తక్కిన ఆంధ్రమండలములలోనివారుకూడ మొదటితరగతి కళాశాలలను స్థాపించినచో ఆంధ్రవిశ్వవిద్యాలయస్థాపనమునకు మిగుల సహకారులగుదురు.

## జాతీయ విద్య.

పాఠశాలలెన్ని హెచ్చించినను, ఆంధ్రవిశ్వవిద్యాలయ మేర్పడినను, విద్యావ్యాపన విధానము ప్రస్తుతపురీతి నున్నంతవఱకు దేశమునకు సువ్యక్తమగు వికాసము, విజ్ఞానము కలుగునను విషయము సంశయాస్పదము.

ఇటీవల చెన్నపురిలో జరిగిన దేశీయవిద్యావారసభా సందర్భమున సర్. యస్. సుబ్రహ్మణ్యఅయ్యరుగారు, “ప్రస్తుతపు విద్యావిధానమున మనబుద్ధిబలమును కార్యతత్పరతనుకూడ కోల్పోవుచున్నామని చెప్పిరి. సత్పౌరత్వసిద్ధిని బడయుటయే సాధారణముగాఁ బ్రతిజాతివారి ముఖ్యాశయము. మనబాలురు సత్పౌరత్వసిద్ధినొంద

వలెనన్నచో, అట్టి ఆశయమునకుఁ దగినజాతీయవిద్య నేర్పవలెను. జాతీయవిద్య యన దేశముయొక్కయు జాతియొక్కయు స్థితిగతులను సంప్రదాయములను అనుసరించి స్వజనపరిపాలన క్రిందనే గఱపఁబడు విద్య. ఇప్పుడు మనము నేర్చుకొనువిద్య యిట్టిదికాదు. ఇప్పుడు మన పఠనీయ గ్రంథములు మనమెవ్వరిని లోకోపకారులగను, మహావీరులగను, స్వార్థత్యాగులగను, గమనించుచున్నామో, అట్టి మహనీయుల పేరులనయినఁ జెప్పకున్నవి. ఒకవేళ పేర్కొనినను, వారిలోకవిదితమగు సుగుణపుంజమును మఱుఁగుపఱచి లేనిదోషముల నారోపించి వారి యందసూయగలుగునటుల వారిని ముచ్చులనియు దొంగలనియు ద్రోహులనియు వర్ణించుచున్నవి. దీనికి శివాజీ మొదలగు వారి చరిత్రములే నిదర్శనములు. మనదేశమందు దేశస్థులయెడ గౌరవము కలిగింపని చదువు నిరర్థకము. కావున సుప్రసిద్ధమగు దేశీయవిద్య నేర్పుటయే ముఖ్యకర్తవ్యము. మఱియు నేర్పువిషయములను స్వభాషలో నేర్పవలెను అటుగాక అన్యభాషలో నేర్చుకొనుట చీఁకటిలోఁ గొత్తదారిని తడువుకొనుచు ప్రయాణము చేయుటవంటిది. మాతృభాషలో విద్యఁగఱపుట మిగుల లాభకారి యని భారతీయులే కాక విదేశీయ ప్రముఖుఁడు కలకత్తా విశ్వవిద్యాలయమును గూర్చి విచారించుట కేతెంచిన డాక్టరు శాడ్లరుగారు కూడ గురుకుల సంవత్సరోత్సవ సందర్భమున ఈ విధమునవుడివిరి. "ప్రతిబాలుఁడును, బాలికయును మాతృభాషాభ్యాసముఁగావింపవలెనని మాకుఁగల నమ్మకమే నాకునుగలదు. మానసవికాసమునకును, భావప్రకర్షమునకును, ఆధ్యాత్మికాభివృద్ధికిని, విద్యలో మాతృభాష కగ్రస్థానమిచ్చుటయే పరమసాధనము మాతృభాషలో నీవిధముగ శిక్షబడయుటచే విదేశభాషాధ్యయనమునకు విఘాతము కలుగ నవసరము లేదు. ఆంగ్లభాషను రెండవభాషగా నేర్పవచ్చును. మునుముందు గురుకుల ప్రతిష్ఠాపనము ప్రభుత్వమువారి పోషణబడయు విశ్వవిద్యాలయముగ మాఱునని మాకు విశ్వాసముకలదు." కావున భారతసోదరులారా, ఇట్టిమహనీయుల సుహృద్వచనముల మనమున నిడుకొని దేశనాయకులు సిద్ధాంతీ



32

కరించిన జాతీయపద్ధతుల ననుసరించి దేశహితైక జీవనము నంకురింపఁజేయు విద్యను మన బాలురకును బాలికలకును నేర్పి దేశసేవఁ జేయవేడెదను.

## గుంటూరు మండలము.

మండలవిస్తీర్ణము:—5764 చదరపు మైళ్ళు. దీనిలో 12 పట్టణములును 933 గ్రామములును 316885 గృహములును గలవు. జనసంఖ్య 16,97,551. వీరిలో 14,47,410 హిందువులు. 1,17,272 మహమ్మదీయులు. 1,23,707 క్రైస్తవులు. ,609 ఇతరులును కలరు. జనులసామాన్యవృత్తి : వ్యవసాయము.

అందఱిమేలును రయితుల యోగక్షేమములనుబట్టి యున్నది. గత రెండుసంవత్సరముల నుండియు అకాలపు అతివర్షములచే సరియగు పంటలు లేక మండలమంతయు లెక్కలేని ఇక్కట్టుల పాలైనది. ఈ మండలము మనరాజధానిలోని ముఖ్యములగు మండలములలో నొకటి. ఇదిచరిత్రయందును ఎక్కువ ప్రాముఖ్యతవహించియుండెను. రెడ్లపరిపాలనా కాలమున ఆంధ్రరాజ్యమునకు కొండవీడు రాజధానిగనుండెను. ఆప్పటి రాజగృహములు శిథిలమయ్యును యిప్పటికిని దర్శనీయములుగ నున్నవి. భాస్కరరామాయణమును రచియించిన సుప్రసిద్ధకవియగు మంత్రి భాస్కరుఁడు గుంటూరి విభుఁడు. తిక్కనసోమయాజిగూడ తన బాల్యమును గుంటూరు మండలముననే గడపినట్లూహింపఁదగియున్నది. మఱియు శ్రీనాథుఁడు తాను రచియించిన యుద్గ్రంథములన్నియు గుంటూరు మండలములోని యుద్యోగీయులకే అంకితమొనర్చెను. కృష్ణాతీరమున అమరావతికి సమీపమున లెక్కలేని భౌద్ధస్తూపములుండిన దీపాలదిన్నె యను ప్రదేశముగలదు. దానికనతిదూరమున పూర్వమాంధ్ర విశ్వవిద్యాలయ కార్యస్థానమని యెన్నఁబడెడి ధనకటకమను గ్రామముకలదు. పూర్వము సముద్రముపైని వ్యాపారమునకుఁ బ్రసిద్ధిఁగాంచిన వాడరేవు నిజాంపట్టము

మున్నగు గ్రామములు శిథిలగృహములుగఁ గూడి యిప్పటికిని నామ
మాత్రముననున్నవి. చీరాల, పేరాల, వేటపాలెమను గ్రామములిప్ప
టికి బట్టలనేఁతకును వర్తకవ్యాపారమునకునుఁ బ్రసిద్ధిఁ జెందియున్నవి.
ఇచ్చట నేయబడు రుమాళ్ళు మొదలగు వస్త్రములు మొరీషస్
మొదలగు దీవుల కెగుమతియగుచున్నవి. కొన్ని నూతనపరిశ్రమలలో
ముందంజ వేసినది. యీమండలమే ఆంధ్రదేశమునందు మొదట బియ్యపు
యంత్రమిచ్చటనే నెలకొల్పఁబడెను. అఖిలభారతదేశమునకు జిల్లాసంఘ
ము ప్రప్రథమమున స్థాపించుటలో దారిచూపించినది గుంటూరుపురమే.
ఆంధ్రోద్యమమునకు జన్మస్థానమిదియె. ఈపట్టణమున పెక్కు దూది
మరలు మొదలగు యంత్రాలయములుగలవు. ఇచ్చటగోతాలు నేయు
ఒకగొప్ప యంత్రశాలయుగలదు. ఈ మండలము మిగుల ఆరోగ్యప్రద
మై ఎక్కువగ వర్తకవ్యాపారము కలదైయున్నది. పావనముగుకృష్ణా
నది యీ మండలమునకు తూర్పునఁ బ్రవహించుచున్నది. ఈ నదీజల
ము వలన గుంటూరు తెనాలి, రేపల్లె, బాపట్ల తాలూకాలలోని
కొన్ని యూసరక్షేత్రములు సారవంతములైనవి. ఈ మండలములోఁ
బెక్కు జమీందారి సంస్థానములుండెను. ప్రభుత్వమువారికి జమీం
దారులియ్యవలసిన "పేష్కష్" ఆనుపన్ను సకాలములోఁ జెల్లించనం
దున సంస్థానములను ప్రభుత్వమువారు తీసికొని జమీందారుల జీవ
నోపాధికి గౌరవవేతనము నొసఁగిరి. కావున తక్కిన మండలములలోఁ
వలె జనోపయోగములగు యుద్యమములఁ బోషింపఁగల ధనాధిపు
లగు జమీందారులు లేక, అవి అన్నియు సామాన్యజనుల యాధీన
మైయున్నవి. ఇటీవలేర్పడిన హైందవరక్షక సైన్యమునకు యువకులను
అసలు సేనలోనికి సైనికులను నెక్కువగఁ బంపిన మండలములలో నిది
యొకటి. పెక్కు పుస్తకభాండాగారములు నేర్పఱిచి అందుమూల
ముగ విద్యావ్యాపనము చేయుటకు దారిచూపినదియు నీమండలమే.

### పశువుల స్థితి.

ఒంగోలునకు సామీప్యమున పశువుల వృద్ధినిలయము



(Cattle Breeding Farm) నొక దానిని స్థాపింపనెంచి యేఁబదివేల
రూపాయీలు అందునిమిత్తము వ్యయపెట్ట ప్రభుత్వమువారు నిశ్చ
యించిరని వింటిమి గాని అందును గూర్చి యింతవఱకు నెట్టి ప్రయ
త్నములును జరిగినట్లు గాన్పించదు. ఈ పట్టణమున నిప్పటికి
షుమారు 15 సంవత్సరములనుంచి పశువుల సంత నొకదానిని యేటే
టఁ బ్రభుత్వమువారి సహాయముచేఁ గమిటీవారు సాగించుచున్నారు.
దీని ముఖ్యోద్దేశము మంచిపుట్టుకగల పశువులను పెంచి యభివృద్ధి
కిఁదెచ్చి సేద్యమునకును పాడికిని యుక్తముగు వానిని హెచ్చించుట.
కాని అట్టి యుద్దేశము లేమియు నెఱవేఱక పోవుటయే గాక రయి
తులకు విశేషనష్టము గలుగు చున్నటులఁ గనుపించుచున్నది. ఈ
సంతల నడుపువారు ఈసంగతిని బాగుగ గమనించుచున్నటుల
గనఁబడదు. ఒంగోలుప్రాంతముల మునుపటివలె మంచి పశువులుఁ
దొరుకుటలేదు ఒకవేళ దొరికినను ధర లపరిమితముగ నున్నవి.
రయితులే పెంచుట శ్రేయోదాయకము. అట్లుగాక గొందఱు
వర్తకులు గ్రామముల వెంటఁ దిరిగి, కొని కొద్దికాల మెక్కువశ్రద్ధ
తో మేపి ఆస్ట్రేలియా, జావా, న్యూజీలెండు మొదలగు దేశముల
నుండి వచ్చిన వర్తకులకు వాని నమ్మి ద్రవ్యము స్వీకరించుకొను
చున్నారు. వీనిలోఁ గొన్నిటిని ఆయాదేశములలో ఆహారముగ
నుపయోగించుటకు మాత్రమే గొనిపోవుచున్నారని తెలియవచ్చు
చున్నది. ఇటుల మంచి వంగసముగల పశువులు అన్యదేశముల
పాలైనచో మనదేశములో పాడికిని సేద్యమునకును దగ్గిన పశువులకు
కరవగును. ఇటుల పశువులు విదేశీయుల పాలుగాకుండ మన
ప్రభుత్వమువారే కాపాడవలసియున్నది. దీనిని గూర్చి గా॥ భూపతి
రాజు వేంకటపతిరాజుగారు మదరాసు రాష్ట్రశాసన సభలోఁ బ్ర
శ్నించి యుండిరి గాని ఫలిత మేమియు నింకను గాన రాదయ్యె.
మైసూరు దొరతనమువారు తమ రాష్ట్రమునందు రయితులకు నొసఁ
గిన సౌకర్యములను మనమండల రయితులకును నొసఁగి మండల
ముందుఁ దగిన చోట్ల పశువృద్ధినిలయముల నేర్పఱిచి పశువులు విదే

శీయుల పాలుగాకుండ మన ప్రభుత్వమువారు గాపాడుట యత్యావశ్యకము.

### ఆరోగ్యము—వైద్యశాలలు

ఈమండలమున అమెరికన్ మిషన్ వారివియు, రైల్వేకంపెనివారివియుఁగాక 19 వైద్యశాలలుకలవు. మఱియు ప్రత్తిపాడు, కారెంపూడి, అమరావతి, క్రోసూరు, చీమకుర్తి, కొల్లిపర, కనగాల, నిజాంపట్నము, చిలకలూరుపేట, పెదనందిపాడు, తాడికొండ గ్రామములలోఁ గూడ వైద్యశాలలు స్థాపించుట ఆవశ్యకము. వీనిలోఁ గొన్నిచోట్ల వైద్యాలయముల యావశ్యకతనుగూర్చి యేటేట నీమండల సభలలోఁ దీర్మానములుచేసి ప్రభుత్వమువారికిని జిల్లాబోర్డువారికిని నివేదించుచుంటిమి గాని మనకోర్కెలింకను ఫలించలేదు. ఈస్థలములలో మందులనిచ్చు వైద్యాలయములను, ప్రస్తుతమట్టివి మాత్రమే యున్న స్థలములలో తాలూకా ముఖ్యపట్టణములందైనను రోగుల యునికికిని వసతులుగల పూర్తి వైద్యశాలలు స్థాపింప జిల్లాబోర్డువారు ప్రార్థితులు.

ఆయుర్వేద వైద్యమువలనఁ గలుగునంతలాభము మన కాంగ్ల వైద్యమువలనఁ గలుగదని మనలో ననేకుల నమ్మకము. మన దేశ శీతోష్ణస్థితులను బట్టియు శరీరతత్వముల ననుసరించియు మన దేశపు మూలికలు మున్నగువానిచే నొనర్పఁబడిన ఔషధములే ఎక్కువ యుపయోగకరములు. కొద్దివ్యయముతోఁ బ్రతిగ్రామమున నొక ఆయుర్వేద వైద్యుని నియమించిన మిగుల నుపయోగకరము. సామ్రాజ్యసభయందు నీ స్వదేశ వైద్యాభివృద్ధిచేయుట యుచితమని ఆమోదింపఁబడెను గాని యింతవఱకా విషయమున దొరతనమువారేమియును పనిచేయలేదు. మన ప్రతినిధులగు గౌరవనీయ సభ్యులు చెన్నపురి శాసనసభలో నీవిషయమయి ప్రశ్నించి త్వరలో ఫలప్రాప్తి యగునట్లు జే దురుగాక.



ఇదివఱకెన్నఁడు నెఱుఁగని మహామారీ జాడ్యము మనమండలమందు సైతము అంకురించినది. దీనిచే చీరాల గ్రామమున షుమారిరువది మంది మృతినొందిరి. గుంటూరు పురమున నిద్దరు ముగ్గురు దీనివాతఁ బడిరని వింటిమి గాని ఎండలు ముదిరిన కొలఁది నెచ్చటను దాని యుపద్రవము గాన్పించుటలేదు. వర్షాకాలమారంభమయి చలిగాలి వీచినతోడనే ప్రస్తుతము సమసియుండిన జాడ్యబీజములు మఱల నంకురించి యెక్కువ జనోపద్రవము జేయునేమో యనుభయము అందఱి మానసంబుల నంటియున్నది. కావున మండలములోని పట్టణపారిశుద్ధ్య సంఘమువారును తాలూకా జిల్లాబోర్డులవారును ప్రభుత్వమువారి యొక్కయు ప్రజల యొక్కయు అవసరమగు సహాయమును పొంది యీ రోగమును మొదలంట నిర్మూలనము చేయుట అత్యావసరము.

### ఇనుపదారులు.

గుంటూరునుండి తెనాలివఱకుండిన ఇనుపదారి యుద్ధసందర్భమగు ప్రబలావసరములనుబట్టి తీసివేయఁబడెను. ఇదిలేకపోవుట ప్రజలకు మిగుల శ్రమకరముగ నున్నది. కావున యుద్ధావసరములు తీఱినవెంటనే దీనిని తిరుగనిర్మించి సాగించుట యవసరము. గుంటూరు, గుఱిజాల మాచర్ల లైను 79 మైళ్ళ దూరముగలది. డిటైల్ సర్వే పూర్తి అయినదిగాని యుద్ధసందర్భపు టభ్యంతరములుతప్ప ఎట్టి యితరకారణములను గమనింపక జిల్లాబోర్డువారు సాధ్యమైనంతత్వరలో పనిప్రారంభించి పూర్తిచేయనవసరము. లేనిచో రూపాయి ఒకటింటికిమూడు పైసలవంతున వారు వసూలుచేయుచున్న రైల్వే సెస్సులుపుచ్చుకొనుట ధర్మముకాదు.

### రోడ్లు.

పూర్వము రోడ్డు సెస్సు అనెడి పన్నును యిప్పుడు ల్యాండు

సెస్సు అందురు. ఈవిధి మండలమునందంతటను ప్రభుత్వమువారు వసూలుచేయుచున్నారు. ప్రజల రాకపోకలకును, సరకులరవాణాకును నుపకరించురోడ్లను వేయుటకే పన్ను విధింపఁబడినది. పట్టణములకు రస్తాలు కలవుగాని పల్లెలలోఁ జాలవానికి లేవు. పట్టణములకుఁబోవు నిడివియగు రోడ్లనుండి సమీపమందలి కొన్ని పల్లెగ్రామములకు రోడ్లు వేయఁబడినవిగాని యింకను వేయవలసినవి పెక్కులుగలవు. వర్షాకాలములో రోడ్లులేక జనులు పడు బాధలిట్టివని చెప్పనలవికాదు. కేవలము పల్లెపుగ్రామముల వారి యవస్థ చెప్పనవసరమే లేదు. ఎచ్చటెచ్చట రోడ్లవసరమో కనుఁగొనుటకు జిల్లాబోర్డువారును తాలూకాబోర్డువారును వారివారి సంఘసభ్యులలో తగినుపసంఘముల నియమించి వారి నివేదికములను తెప్పించుకొని కొన్ని నియమిత సంవత్సరములపైని నొక పద్ధతి నేర్పఱచి ద్రవ్యానుకూలతను ఆవశ్యకతను అనుసరించి నిర్ణీత కాలములోపల రోడ్లనునిర్మించి ప్రజలకష్టములను నివారించుట మిక్కిలి కర్తవ్యము. ప్రస్తుతము సత్తెనపల్లెనుంచి ఫిరంగిపురమునకును పెదకూరపాడుమీఁదుగ అమరావతికిని, పల్నాడురోడ్డునుండి బెల్లంకొండ, రాజుపాలెము గ్రామములకును, నెకరికల్లునుంచి గొల్లప్రోలువద్దనున్న ముప్పాళ్ళమీఁదుగ ఫిరంగిపురమునకును, సత్తెనపల్లి రోడ్డునుంచి సిరిపురము నందిగామ గ్రామములకును, నర్సారావుపేటనుండి కోటప్పకొండకును, సొలసనుండి కొండవీటిమీఁదుగ ఫిరంగిపురమునకును రోడ్లు వేయుట యవసరము. మఱియు గుంటూరునుండి ప్రత్తిపాటికిని, పేరాలనుండి వాడరేవునకును వేయఁబడియున్న రోడ్ల సశేషమును పూర్తిచేయుటయును మంగళగిరి తాడికొండ రోడ్డులకు కంకర వేయుటయును మిక్కిలి అవసరము. వేమూరునుండి భట్టిప్రోలునకును, కయితేపల్లినుండి రేపల్లెకును, ఉప్పూడునుండి ఓలేరు, నిజాంపట్నములకును అచ్చటనుండి రాజుపాలెము కాజీపాలెము మీఁదుగ బాపట్లకును, యాజలినుండి అప్పికట్ల స్టేషనువఱకును, నందూరు, ఇటికంపాడులకును, పూండ్లమీఁదుగ మఱ్ఱిపాడువఱకును, కొయ్యలమూడినుండి చేబ్రోలువఱకును, వల్లభరావుపాలెమునుండి



నీరుకుఱ్ఱుమీఁదుగ పొన్నూరువఱకును, అప్పికట్లనుండి పూండ్లమీఁదుగ బక్కింగ్‌హామ్ కాలువ వఱకును, నల్లమడనుంచి రేటూరువఱకును, మఱియు నింక చాలరోడ్లను అవసరమని వెనుకటి సభలలో తీర్మానింపఁబడినదిగాని మనకోర్కెలు తీరినట్లుగాన్పించదు. వీనినన్నిటిని గూర్చి అధికారులు మిక్కిలి శ్రద్ధతోఁ బరిశీలించి జనులఁ గష్టముల నివారించుట ముఖ్యకర్తవ్యము.

ఈ మండలమున షుమారు 800 మైళ్ళ కంకర రోడ్లును నూట యెనుబది మైళ్ళ మట్టిరోడ్లును మాత్రమున్నవి. తక్కిన మండలములకంటె నివి మిగుల తక్కువ. పైన సూచించిన విధమునజిల్లాబోర్డువారు కార్యక్రమమును బూనుట ముఖ్యకర్తవ్యము.

## స్థానిక స్వపరిపాలనము.

1882 వ సంవత్సరమునందు ధర్మస్వరూపుఁడగు నప్పటిరాజప్రతినిధి రిప్పన్ ప్రభువు మన దేశమున స్వపరిపాలనా బీజములను వైచెను. వానినుండి లోకల్ బోర్డులును, పట్టణపాలన సంఘములును మొలకలెత్తినవిగాని దొరతనమువారి కేంద్రీకృతమగు నధికారమువలనఁ దగుపోషణములు లేక చక్కగ వికసించి యుచితరీతిని ఫలభరితములు కాలేదు. ఎట్టిసంస్థాపనలకైనను ఆదాయవ్యయ నిర్ణయాధికారము బలము. నిట్టి యధికారములేని సంస్థాపనలు నిరర్థకములు. మండలాధిపతులు (కలెక్టర్లు) మొదలగు రాజకీయోద్యోగుల యధికారము వీని యందమితముగఁగలదు. ఈ సంస్థాపనలకు స్వతంత్రాధికారములు అత్యల్పముగనున్నవి. ఇటీవల మఱిన్ని యధికారము లియ్యఁబడెను గాని అవియును నామమాత్రములే యనఁదగియున్నవి. ప్రజలకాత్మగౌరవము హెచ్చి ఉన్నతాశయము లుదయించుచున్న వర్తమానకాలమునకిట్టి సంస్థాపన లెంతమాత్రమును తగవు. ప్రస్తుతపు పరిస్థితుల కనుకూలమగు మార్పులు చేయుట దొరతనమువారికి కర్తవ్యము.

## పట్టణపాలనసంఘములు.

ఈసంఘములు 1884 సంవత్సరము నె 4 రు చెన్నరాష్ట్రీయ శాసనముచే నేర్పఱుపఁబడి పాలింపఁబడుచున్నవి. ఈశాసనమెన్ని మార్పులుజెందినను ఇందలి నిబంధనలు మున్నగునవి దొరతనమువారి యధికారప్రాబల్యమునే సూచించుచున్నవిగాని ప్రజాశయములఁబోషించుటలేదు. జనసంఖ్య ఆదాయమునుబట్టి యీసంఘములాఱుతరగతులుగ విభజింపఁబడియున్నవి. ఈసంఘసభ్యులసంఖ్య యిప్పటివలెఁగాక ఆయాపట్టణములలోని జనసంఖ్యనుబట్టియుండవలయును. వేయింటికి అధమమిద్దరైన నుండుటయుచితము.

విషయమును గూర్చి సలహానియ్యతగిన డాక్టరు, ఇంజనీయరు, పాఠశాలల పరీక్షాధికారులును తక్కువ సంఖ్యకలవారలగు ప్రజల (మైనారిటీసు) పక్షమువారును తప్పతక్కిన సభ్యులెల్లరును, ప్రజలచే నెన్నుకొనఁబడువారుగ నుండవలెను. ప్రజలనెన్నుకొనువారిలో మూడవ వంతునకు తక్కువకాకుండ పాశ్చాత్య సంఘములలోవలె పరిపాలనావిధానవ్యాప్తికొఱకు (for continuity of policy of administration) తిరిగి సంఘసభ్యులచే నెన్నుకొనఁబడవలెను. వీరి సభ్యత్వనియమితకాలము 6 సంవత్సరములుగను తక్కిన వారికి 3 సంవత్సరములుగను నుండవలెను. ఎన్నుకొనఁబడఁదగిన వారిలో ఆస్తికంటె విద్యకే ప్రాముఖ్యతయుండుట క్షేమకరము. ప్రతి ఓటరును సభ్యుఁడుగ నెన్నుకొనఁబడుట కర్హుఁడు. ప్రస్తుతపు నిబంధన సమంజసముగ నున్నట్టు గాన్పించదు. వెనుకటివలె సభ్యతార్హతలును, ఎన్నుకొనెడి వారి అర్హతలును భేదముగానుండుటయే శ్రేయోదాయకమని నాయభిప్రాయము. స్త్రీలకును ప్రతినిధుల ఎన్నుకొను నధికారముండవలెను. సంఘాధ్యక్షుఁడు దగిన అనుద్యోగియైయుండి సంఘసభ్యులచే మాత్రముగాక నిడదవోలులో జరిగిన కృష్ణా గుంటూరు మండల సభలో చేయఁబడిన తీర్మానములలో సూచించిన ప్రకారము సంఘసభ్యులుగనుండ తగిన వారలలో నెక్కువమందిచే నెన్నుకొనఁబడ



వలెను. ఇటుల జరిగినచో అట్టి ఎన్నికలయందు రాజకీయోద్యోగులు మున్నగువారి యధికార ప్రాబల్యముచే తగనివారికి అధ్యక్షత లభ్యముగాక ప్రజారంజకులును, నిర్భయముగ వారివారి నిర్ణీత విధులను పట్టణపురోవృద్ధికే చేయువారును ఆపదవికి వచ్చెదరు. రాచకీయోద్యోగముచేసి యుపకారవేతనము పొందుచున్న వారినెన్నఁడును ప్రభుత్వమువారు అధ్యక్షునిగఁగాని సభ్యునిగఁగాని నియమింపఁగూడదు. ప్రజలచే నెన్నుకొనఁబడిన సభ్యులు తిరిగి ఎన్నికలు వచ్చువఱకు నూరకుండక ఉచితరీతిని ప్రజల క్షేమముకొఱకు పాటుపడుచుండవలెను. ప్రజలును సత్పరత్వమే యాదర్శముగ నుంచుకొని సంఘసభ్యులకు సాదరభావముతోఁ దగినన్ని విధముల సాయపడవలెను. సంఘములు ఇండ్లు క్రిక్కిరిసి యిరుకుగనున్న పట్టణభాగములయందలి వీధులు సందులు మున్నగువానిని వెడల్పుచేసి ప్రజల ఆరోగ్యాభివృద్ధికి సాధనములగు జలాశయములను విరామ స్థలములను ఏర్పఱుపవలెను. ఇంకను పారిశుద్ధ్య రక్షణమునకు అవసరమగు పనులన్నిటిని నియమిత కాలములయందు సక్రమముగ చేయించుచుండవలెను. ఇటుల ప్రజలును సంఘసభ్యులును ఒకరి కొకరు సద్భావములతో సాయపడి పని చేసినగాని వారివారి పట్టణముల పురోవృద్ధి లభ్యముగాదు. ప్రభుత్వమువారి సహాయమును చాలయుండవలెను. ప్రస్తుతపు నిబంధనల ప్రకారము సంఘముల స్వాతంత్ర్యములు అల్పముగనున్నవి. హెచ్చు అధికారములను కొన్నిటిని నొసంగుచు ప్రభుత్వమువారు యిటీవల ఒక ఉత్తరువుచేసిరి గాని అదిచాలదు. పైనచెప్పిన ప్రకారము ఆదాయవ్యయ నిర్ణయాధికారము మున్నగు నధికారముల నన్నిటిని ఒసంగినఁగాని మన పట్టణములను మనమే పాలించుకొనుచున్నామని తృప్తికలుగ నేరదు.

## లోకల్ బోర్డులు.

జిల్లాబోర్డుల యొక్కయు తాలూకా బోర్డులయొక్కయు అధ్యక్షులును ఆ యా సంఘసభ్యులచే నెన్నుకొనఁబడవలెను. సంఘాధ్యక్షు

ల యొక్కయు, సంఘసభ్యుల యొక్కయు ఎన్నికలను గూర్చి పైన సూచించిన హంశములే వీనికిని వర్తించునుగాన తిరిగి వానిని నిచ్చట వివరించుట యనవసరము. ఈ సూచనల ననుసరించి నూతన నిబంధనలనేర్పఱచి వాని ప్రకారము సభ్యులను అధ్యక్షులను నెన్నుకొనినచో స్థానికపరిపాలనము మిగుల బాగుగ నుండునని నానమ్మకము. స్వపరిపాలనా సౌధనిర్మాణమునకు చిన్నగ్రామ సంస్థాపనలే బునాదులుగాన నీ విషయము మిగుల ప్రాముఖ్యమైనదియు ఆలోచనీయమైనదియునని నొక్కిచెప్ప నొప్పును.

జిల్లాబోర్డులకు అనుద్యోగీయులను అధ్యక్షులుగ నియమించిన చోట్ల ఉద్యోగీయులను ఉపాధ్యక్షులుగ నియమించియున్నారు. ఇది ఎంతమాత్రమును సమంజసముకాదు. జిల్లాబోర్డులపని చూచుచున్న అనుద్యోగీయ ఉపాధ్యక్షు లెందఱోకలరు. వీరు వారివారి విధులను మిగుల సమర్థతతో నిర్వహించుచున్నటుల ప్రభుత్వమువారే ఆయా సంఘనివేదికముల విమర్శనములలో నొప్పుకొనియున్నారు. కావున అన్నిచోట్లను అనుద్యోగీయులనే ఉపాధ్యక్షులుగను అధ్యక్షులుగను నియమించుట యవసరము. ఈ బోర్డు లేర్పడి రమారమి 34 సంవత్సరములైనను వీనికి తగుపరిపాలనా స్వాతంత్ర్యములను ప్రభుత్వమువారింక నొసంగకుండుట మిగుల శోచనీయము. పట్టణపాలన సంఘవిషయిక సందర్భమున విశదీకరించిన కారణములే యిందులకును ప్రబలకారణములవి తోచెడిని. ఈ అన్నిసంఘముల పరిపాలనము గూర్చిన శాసనములు వెంటనే సవరణకావలసియున్నవి. అవసరమగు సవరణలగూర్చి ఆయాసంఘములచే నివేదికములంపఁబడి యున్నవి.

స్థానికపరిపాలనముగూర్చి ప్రజలయాశయముల కనుకూలమగు సంస్కరణములను హైందవ ప్రభుత్వమువారు త్వరలోఁ బ్రచురపఱచనున్నారని వార్తాపత్రికల మూలమునఁదెలియుచున్నది. ఇటీవల కొన్నిసూచనలును చేయఁబడినవి. ఇదిజాతీయమహామ్మదీయ సభలవారు నివేదించిన సంస్కరణల ననుసరించి స్వపరిపాలనా సౌధనిర్మా



37

ణసాధనముగ నుండునని నమ్మెదను.

నాస్వానుభవమునుబట్టి ప్రస్తుతస్థానిక స్వపరిపాలనమునందలి లోపములను, కోరదగినమార్పులను సూచించితిని. ఈవిషయమై హిందూదేశప్రభుత్వమువారు వారంగోజులనాడొక తీర్మానమును బహిర్గతము జేసిరి. ఈతీర్మానము కొంతవరకు యభివృద్ధిని సూచింపుచున్నను, స్వపరిపాలనహస్తగతమగునని ప్రజలు నువ్విళ్ళూరుచున్న నీసమయమునకు తగినట్టుగలేక ఆశాభంగముగ గన్పట్టుచున్నయది. ప్రజలపరిపాలనా సామర్థ్యము నెడ ప్రభువులకుగల యనుమానమే నిట్టినిరాశకు ముఖ్యకారణము.

ఎన్నికసూత్రము నధికముగ నుపయోగింపవలెననియు, పన్నులువేసుకొనుట. ఆదాయవ్యయములపై స్థానికసభలకు నెక్కుడుస్వాతంత్ర్య మొసగవలెననియు, ఎన్నుకొనువారిసంఖ్య హెచ్చవలెననియు, లోకలుబోర్డులు, మ్యునిసిపాలిటీల అధ్యక్షులు సాధ్యమైనంతవరకు ఎన్నుకొనబడినవారుగ నుండవలెననియు, గ్రామపంచాయతులు కొన్ని నిజమైన అధికారములను గలిగియుండవలెననియు మున్నగుమార్పులను హిందూదేశప్రభుత్వమువారు ఈతీర్మానమందు గమ్యస్థానముగ దెల్పియున్నారు.

ఈశ్వరప్రసాదములనైన ధారాళముగానొసంగక కొన్నినియమములకు లోబరచబడినవి. వీటినియమములనందుంచుటస్థానిక ప్రభుత్వమువారిపై బెట్టిరి. దేవుఁడు వరమిచ్చినను పూజారివరమివ్వడనుభంగిస్థానిక ప్రభుత్వమువారెట్లు శృంఖలముల బంధింతురో చూడవలసియున్నది.

లోకల్ బోర్డులలో కొద్దిమంది ఉద్యోగసభ్యులుండవలెనని ప్రభుత్వమువారు దెల్పుచున్నారు. వీరికి వోటింగు అధికారము లేకున్నను వీరిజోక్యము ప్రజాస్వాతంత్ర్యమునకు భంగకరముగ నుండకతీరదు. మ్యునిసిపల్ సంఘములకు లోకల్ బోర్డులకు ఉద్యోగులును అధ్యక్షులుగనుండు టకవకాశము గలదు. ఇట్టియవకాశము స్థానికస్వపరిపాల

నాసౌష్ఠవము నొందింపజాలదు. ఉద్యోగులుగాని వారధ్యక్షులుగ నున్నప్పుడు ఉపాధ్యక్షులుగ సర్కారుద్యోగులుండవలెననియు, ప్రజల అతృప్తికి ఆకరముగానుండిన మ్యునిసిపల్ సెక్రటరీలనుగురించి ఏమియు నుదహరింపకుండుటయు, కౌన్సిలును, తీర్మానములను సస్పెండుచేయు నధికారమును స్థానికప్రభుత్వములవారయిన నుంచుకొనక జిల్లాయధికారులకే నొసంగుట సమంజసముగాదు.

## ధరల నిర్ణయము.

యుద్ధమను నెపమునయుద్ధ సమస్యలలో నెట్టిసంబంధము లేని ఆహార పదార్థములు మొదలగు వాని ధరలను మన దేశవర్తకులు అపరిమితముగ హెచ్చించియున్నారు. దీనిచే కృష్ణామండలము మున్నగు కొన్నిచోట్ల జరిగిన దోపిడులవలన జనులలో మిగుల సంక్షోభము గలిగినది. జనులు ఆఁకలిచే మలమల మాడుచు జీవితాశలనుసైతము వదలి నిస్పృహులైనప్పు డెంతపనినైనఁ జేయవెరవరు. పారమార్థికమటుండ మనయాస్తిని ప్రాణములను కాపాడుకొనుటకైనను కొంత నష్టమునకైనను ఒప్పుకొని ధరలను నిర్ణయించి బీదజనులకు సాయపడవలెను. ఈవిషయమై బొంబాయి మొదలగు దేశములయందు తగుప్రయత్నములు జరుగుచున్నవి. గుంటూరులో సైతము పురపాలక సంఘసభ్యులు మున్నగువారొక యుపసంఘముగ నేర్పడి కొంతపని జేయుచున్నారు. ప్రతిచోట నటులనేచేసి బీదలకు సాయపడుట ముఖ్యకర్తవ్యము. ఎల్లరకును క్షేమకరము.

## పల్లపు సేద్యపు జలాధారములు.

కృష్ణా వెస్టర్న డెల్టాలో పెద్దకాలువలు మూఁడుకలవు. సీతానగరమువద్దనుండి రేవేంద్రపాటివఱకును ఒక పెద్ద కాలువయును అచ్చట లాకు వెలుపలనుండి అవి రెండుకాలువలుగాఁ జీలి ఒకటి తూర్పుగా బ్యాంకు కెనాల్ అనుపేరట రేపల్లెతాలూకా గంగెనపాలెము సివారు అడవిపాలెము లాకువఱకును రెండవది కొంతవఱకు



38

పడమరగాను కొంతవఱకు దక్షిణముగాను బక్కింగుహాము కెనాల్ అను పేరట చెన్నపట్టణమువఱకును పోవును. బక్కింగుహాము కెనాల్ లోనుండి దుగ్గిరాలవద్ద ఒక శాఖ చీలి తెనాలిగుండా నిజాంపట్ణమువఱకు వ్యాపించియున్నది. ఈ కాలువనుండి పలువిధములగు పంటకాలువలుగలవు. పూర్వము గొన్నిచోట్ల పెద్దకాలువలనుండియు చాలచోట్ల చిన్న పంటకాలువలనుండియు దాదాపుగ డెల్టాలోని ప్రతినెంబరు భూమిలోనికిఁ దగినంత పరిమితిగల తాటితూములుగాని ఱాతితూములుగాని గచ్చుతూములుగాని యుండినవి. అప్పుడు కాలువలకు సమీపముననున్న భూములకును దూరముననున్న భూములకును కావలసినప్పుడెల్ల నెట్టిఆటంకములు లేక నీరు పాఱుదలగుచుండినది. ఇట్లుండ కృష్ణనుండి వచ్చు నీటి సప్లయి తగ్గకుండినను షుమారు 5 సం॥ రముల క్రిందట పూర్వము తూములను తీసివేసి గాజుతూముల నచ్చటచ్చట డి. పి డబ్లియు. డిపార్టుమెంటువారేర్పఱచిరి. ఈ తూముల విస్తీర్ణము అత్యల్పము. 4 అంగుళములనుంచి రమారమి 10 అంగుళముల వఱకు నుండవచ్చును. ప్రతి తూమునకును మొదట 60 ఎకరములనుండి 100 యెకరములకుపైగా ఆయకట్టును క్రమక్రమముగా పెంచి తూముల సంఖ్యను సహా తగ్గించి లోఁగడనుండు నీటివసతులను అమితముగ నష్టపఱచిరి. ప్రతి రయితును దన పొలమునకుఁ బూర్వమువలెఁ బ్రత్యేకపు పెద్ద తూము నుండి నేరుగా నీరు పెట్టుకొనుటకు వీలులేక ఒకటే చిన్న తూము నుండి ఇతర రయితుల పొలములలోగుండ ఎగుదలనుండే పొలములు తడిసిన తర్వాత ఆ రయితుల యిష్టముమీఁదఁ దన పొలమునకు నీరు పెట్టుకొనవలసి వచ్చినది. ఇందువలన సకాలములో నీరు దొరకక మిగుల నష్టము గలుగుచున్నది. నారుమడికైనను నీరు లభ్యమగుట లేదు. రెండు సంవత్సరములనుండి కురియుచున్న అతివర్షములచే కృష్ణనీరు దొరకినను లేకున్నను నీటిలోపము అంతగా లేక ఏదో ఒకవిధముగా సేద్యము చేసికొనుచున్నారు. అట్టివర్షములు లేక సామాన్యపు స్థితిలో కాలువకుఁ దూరముననున్న రయితు లనుభవించెడి

నష్టమునకు మితిలేదు. అట్టివారికి సకాలములో నీరు లేకున్నను తమ భూములను ఆనుకొని కాని సమీపమునగాని యున్న భూములలోని నీటియూరకవలనఁ దమ భూములు చవుడువేసి చెడిపోవుచున్నవి. అట్టితఱి మెట్టసేద్యమైనను చేసికొనుటకు పనికిరావు. కొన్ని మాగాణి భూములకు ఆనుకొని మధ్యగానున్న మెట్టభూములకు నీటిసప్లయికి లోపము లేకున్నను, సులభముగా నీరు పారుదలవ్యవసతులున్నను ఎట్టివిమర్శనచేయక ఆయకట్టులో చేరలేదనే నెపముమీదఁ నీటిదరఖాస్తులను మంజూరుచేయుటలేదు. అట్టిరయితులు గత్యంతరములేక దరఖాస్తులను పెట్టినపిదప పడరాని కడగండ్లుపడి నీరు పెట్టుకొన్నచో రెండు మొదలు పదిరెట్లవఱకు అపరాధపుశిస్తు గవర్నమెంటువారు విధించుచున్నారు ఇదిన్యాయముకాదనియు మఱియొకవిధముగాఆభూములనుపయోగపఱచుకొనుటకు వీలులేదనియు ఎన్నిసార్లు మొఱలిడినను ఆలకించువారులేరు. తూములసంఖ్యను పరిమాణమును తగ్గించుటవలనఁగలిగిన అపరిమితబాధలను అధికారులకు జెప్పుకొనినను తగుఫలితము లభ్యపడలేదు. గౌరవసభ్యులును ఇతర ప్రజానాయకులును ఇందునుగూర్చి యెంతప్రయత్నించినను ఇంకను తగినలాభమేమియుకాన్పించదు. విశేషముగనీరు సముద్రగామియైపోవుచున్నదిగనుకను కావలసిన సప్లయికి లోపమేమియులేదు గనుకను ప్రభుత్వమువారీవిషయమునుగూర్చి మరల బాగుగా విమర్శించి మునుపటివలె హెచ్చువిస్తీర్ణముగల తగినన్ని తూముల నేర్పఱచి ప్రజలకష్టముల వెంటనే నివారించుట అత్యవసరము. మఱియు మురుగు కాలవల వసతులును ఎంతమాత్రము తృప్తిగాలేవు. ఇందువల్ల నేమాత్రము హెచ్చువరదలువచ్చినను అమితముగ పంటనష్టము గలుగుటయు సంభవించునది. ఏయేమురుగుకాలవ లత్యవసరమో, యేయేట జరుగు జిల్లా సభలలో చర్చించి తీర్మానములుగావించి ప్రభుత్వమువారికి మనవిచేయఁబడుచున్నను ఇంతవఱకట్టి పనులేమియును జరుగలేదు. ఇకనైనను ఇందునుగూర్చి తగు నేర్పాటులుచేయుట కర్తవ్యము.



39

## జిల్లా సంఘము.

ఈసంఘము మండలసభల తీర్మానముల ననుసరించి పనులుచేయుటయేగాక మండల జనులకు సంబంధించిన రాజకీయసాంఘిక ఆర్థికవిషయములన్నిటిలో వారికి సహకారులైవారిని జాతీయసభ్యతకుఁ దగినవారుగఁ జేయుటకు అవసరములగు పనులన్నియుఁ జేయుట కర్తవ్యము. మఱియు పెక్కుగ్రామములనుండి సభ్యులనుచేర్చుకొనుట యవసరము. ఈవిషయమునను ఇతరకార్యక్రమమునను కృష్ణాజిల్లా సంఘమువారు చూపినమార్గము లవలంబనీయములు. కొన్నివందల సభ్యులనుచేర్చుకొని జిల్లాప్రజలపక్షమునఁదగిన ప్రాతినిధ్యమును సమకూర్చి సభ్యులలో నొక్కొక్కరికి సం॥ రమునకొకరూపాయి వంతున చందా నేర్పఱచి పుస్తకభాండాగారములు మున్నగునవి వృద్ధిచేయవలయును. ఈపనిని చక్కఁగఁ జేయుటకొకసంచారకార్యదర్శి కావలయును. వీరి వేతనమునకు వలయుద్రవ్యమును వెంటనే సమకూర్చి తగినవారిని నియోగించి పనిసాగించవలెను. ఈపనులు సక్రమముగఁ జేయనిది యేయేట మండలసభలు మాత్రము జరుపుటవలన ప్రయోజనమేమియులేదు. కావునకృష్ణాజిల్లా సంఘపుకార్యక్రమము నేర్పఱచి పనులుజరిపి యీసంవత్సరాంతమున నివేదికమును ప్రచురపఱచ ఈజిల్లా సంఘకార్యదర్శులు ప్రార్థితులు.

## పలువిషయములు.

చర్చనీయాంశము లింకను అనేకములున్నను స్యవధిచాలమింజేసి కొన్నిటినిమాత్రము చర్చించి మిగిలినవాని నూరక సూచించుచున్నాను. గాన వానిచర్చ మీరే చేయఁగోరెదను. 3966 జనసంఖ్యగలిగి చిరకాలముగ తాలూకాముఖ్యస్థానమై రెండుప్రత్తిమరలుండి వర్తకము విరివిగఁ జేయుచున్న వైశ్యసోదరులనేకులుగల సత్తెనపల్లిగ్రామమున టెలిగ్రాఫ్ ఆఫీసు లేకపోవుట గొప్పలోపము. మఱియుపూర్వము విశ్వవిద్యాలయమునకు నెలవులగు అమరావతి

ధనకటక గ్రామములయందిప్పటికొక అసంపూర్తియగు బాలుర సెకండరీపాఠశాలయును గవర్నమెంటు బాలికాపాఠశాలయును లేకుండుట మిగుల శోచనీయము. ఈ తాలూకాసంఘమైనను ఇది యవసరమని ప్రభుత్వమువారికి నివేదించకపోవుటయే దీనికిఁ గారణమని నేను తలంచెదను. ఇప్పుడైనను బాగుగ చర్చించి యీ విషయములగురించి తీర్మానములఁ గావించి ప్రభుత్వమువారికి నివేదించినచో నచిరకాలమున మన కోరికలు సఫలమగునని నాకు గట్టినమ్మకము గలదు.

## సహకారసంఘములు

ఈ సంఘముల యభివృద్ధికొఱకిప్పటికి నీ మండలమున మూడు సభలు జరిగినవి. ఈసభల ముఖ్యోద్దేశములు స్వయం సహాయబుద్ధి స్వయంకృషి పరిశ్రమలచు వృద్ధిచేయుటయే. మన దేశములో ప్రభుత్వము వారిమదింపునుబట్టియే సం॥ రమునకు మనిషి 1కి యిరువదియేడు రూపాయలుమాత్రము ఆదాయమై యున్నది. ఇంత దరిద్రస్థితిలో మఱి యేదేశమున్నట్లు గాన్పించదు గాన నీ సంఘసంస్థాపన మూలముగ దరిద్రస్థితి నివారణ కావలసి యున్నది. మన దేశములో షుమారు మూఁడవ వంతు విస్తీర్ణము గల జర్మనీ యీ సంఘములకు జన్మస్థానము. ఇప్పుడా దేశమున 14,993 సహకారసంఘములున్నవి. వానిలో 1,447,799 సభ్యులు గలరు. పిమ్మట రుష్యా, ఇంగ్లాండు, ఇటలి, ఆస్ట్రియా, ఫ్రాన్సు, ఐర్లాండు, స్విట్జర్‌లాండు డెన్మార్కు దేశములకుఁ గూడ వ్యాపించి వృద్ధిగాంచున్నవి. ఆస్ట్రియాలో 12,000, ఫ్రాన్సులో 4,000, రష్యాలో 37,000, సంఘములు గలవు. ప్రభుత్వమువారి సహాయముచే నీయుద్యమ మింత యభివృద్ధి జెందినది. మన దేశమునఁగూడ ప్రభుత్వమువారు కొంతవఱకు సహాయముచేయుచున్నను ప్రజలు మెక్కువగ ప్రయత్నించినఁగాని తగినంతవృద్ధి యగుట కవకాశముండదు. సహకార సంఘములు, సహకార పరపతి సంఘములుకూడ అవసరము ఇవి వ్యవసాయము, పరిశ్రమములు, మున్నగువాని యభివృద్ధికి సాధనములు. (1) పశువుల భీమాసంఘ



ములు, పశువుల యభివృద్ధిసంఘములు. (2) విత్తనముల మెరుగుల సంఘములు. (3) వ్యవసాయపనిముట్లు వగైరా సంఘములు (4) క్షీరశాలలు మొదలగు సంఘములును పరిశ్రమలవృద్ధి సాధకములగు నేతగాండ్ర సంఘములు, గృహనిర్మాణసంఘములు మున్నగునవి, ఇందలిశాఖలు మన దేశమున సహకారపరపతి సంఘములు మాత్రమే వృద్ధిపొందుచున్నవిగాని తక్కినవి అంత బాగుగ లేవు.

గత సం॥రము జూన్ ఆఖరువఱకు మన మండలమున 78 సంఘములుఁగలవు. అందు గుంటూరుజిల్లా బ్యాంకింగు యూనియన్ తెనాలిలో కలదు. ఈసంఘము తక్కినసంఘములకు ఋణములిచ్చుచుండును. సంఘముల స్థితిగతులను కార్యక్రమములను గుఱించి తనిఖీజేయుటకు తెనాలి, పొన్నూరు యూనియనులు అను పేర రెండు యూనియనులు గలవు. మఱియు 65 వ్యవసాయ పరపతిసంఘములును, వ్యవసాయ సహకారసంఘములును, 8 వ్యవసాయేతర పరపతిసంఘములును, మున్నవలో నొక సహకారస్టోరుసంఘమును, తెనాలి తాలూకా చినగాజులవఱ్ఱుగ్రామములో డేవిస్ పేట గృహనిర్మాణ సంఘము పేరుతో నొక వ్యవసాయేతర సహకారసంఘమును, గుంటూరులో మునిసిపల్ నౌకర్ల సహకార పరపతిసంఘమును కూడ కలవు. సత్తెనపల్లి, వినుకొండ, పల్నాడు తాలూకాలలో నిట్టి సంఘములు లేనే లేవు. గుంటూరు, ఒంగోలు, నర్సారావుపేట తాలూకాలలో నీసంఘముల సంఖ్య బహు స్వల్పముగా నున్నదిఁ తెనాలి, రేపల్లె, బాపట్ల తాలూకాలలో నీ సంఘము లెక్కువగ గలవు. ఈమండల సంఘము లన్నిఁటిలో 836 బ్రాహ్మణులును, 2356 బ్రాహ్మణేతరులును, 143 మహమ్మదీయులును, 157 పంచములును 41 క్రైస్తవులును మెంబర్లుగ నున్నారు. లేని తాలూకాలలో సంఘముల నేర్పఱచి, సంఘములున్నచోట్ల వానియందు జనుల కెక్కువ యభిమానమును కలుగఁజేసి, సామాన్యముగ బీదజనులకే ముందుగ ఋణములిచ్చి మండల సమస్యల నభివృద్ధి పఱచుట మన ముఖ్యకర్తవ్యము.

## శాశ్వత భూశిస్తు మదింపు.

పట్టాదారులకు శాశ్వతపు నొకతరము నేర్పఱుపక పోవుట అనేకకష్టములకుం గారణముగనున్నది. భూమియెక్కువ సారవంతముగుటకు తగినవసతులను ప్రభుత్వమువారేర్పఱచినను లేకున్నను షుమారు 30 సంవత్సరములకొకసారి తరముశిస్తు హెచ్చుచేయుచున్నారు. పంటపదార్థముల ధరలనుబట్టి అటులచేయుచున్నట్టు కనుపడుచున్నది. ఇదిసరికాదు. శాశ్వతముగ తరము నేర్పఱచు విషయమై వాగోపవాదములనేకసార్లు జరిగినవి. భూమిహక్కు ప్రభువుదయినను ప్రజలదయినను కష్టమంతయు రయితుదిగనుకను అట్టిరయితులను కాపాడుట ప్రభువులకు ధర్మమైయున్నది కావున శాశ్వతమగు తరము నేర్పఱచి పట్టాలనిచ్చుట ప్రభుత్వమువారి ముఖ్యకర్తవ్యము.

## అడవి పంచాయతీలు.

పల్నాడుతాలూకాలో దాక్వేముల, మాడుగుల, సీతారామపురము, పిడుగురాళ్ళ, వెల్దుర్తి, దాచేపల్లి, ముటుకూరు; వినుకొండతాలూకాలో ముప్పాళ్ళ, అందుగులపాడు, నరసాయపాలెం, పమిడిపాడు, గోకనకొండ; నర్సారావుపేటతాలూకాలో ఉప్పుమాగులూరు, నగరాజుపల్లి, ముక్తేశ్వరము, గొట్టిపాడు, కొప్పరము, యెల్లమంద, కూకుట్లపల్లి; గుంటూరు తాలూకాలో మోతడక, కర్లపూడి పెదమద్దూరు; సత్తెనపల్లి తాలూకాలో కండిపూడి; రేపల్లి తాలూకాలో పిట్టలవారిపాలెము, ఒంగోలు తాలూకాలో చీమకుర్తి; బాపట్ల తాలూకాలో ఫుల్లావారిపాలెము మోటుపల్లి; మొత్తము 29 పంచాయితీ కమిటీలీమండలమునంగలవు వీనియందుం బెక్కుకమిటీలలో 9 మందియు, కొన్నిటిలో 7 గురును ఒకదానిలో 5 గురును పంచాయితీదార్లు గలరు. ఈపంచాయితీ సంఘములు ప్రభుత్వమువారికి కరార్నామాలు వ్రాసియిచ్చి ఒకసంవత్సరమువఱకు అమలు జరుపుదురు. వీరికి కొన్నిగ్రామముల సముదాయములోని అడవిరిజర్వులమీఁద అధికారముగలదు. ఆయా



పంచాయితీల రిజర్వులకు సర్కారువారికి కొంతమొత్తముచెల్లించి పశువులు మేపుకొనుటకు రైతులకు సెలవొసంగినవారివలన ఫీజువసూలుచేసికొనడము మూలముగ భర్తీచేసికొందురు. కొన్నిచోట్ల కొంత లాభమునుగావచ్చును. వారివారి రిజర్వులలోనుండు గడ్డినిమేపుకొనుటకు (పర్మిట్లు) అధికారపత్రముల నిచ్చుటగాక అందులోని తంగేడు రేలచెట్లు తప్ప తక్కినచెట్లనుకొట్టుకొనుటకును అధికారముగలదు. ఆరిజర్వులలోని గడ్డివగైరాలను కాల్చుట మొదలగు మార్గములచే నష్టపఱచువారి పశువులను రానియ్యకుండుటకును వీరి కధికారము గలదు. రివిన్యూ ఇన్స్పెక్టరు, ఫారెస్టు రేంజర్లకు తక్కువ హోదాగల వారీ పంచాయితీదార్ల పరిపాలన క్రిందనున్న రిజర్వులను తనిఖీ అయిన చేయవలను కాదు. వీరు రివిన్యూ డివిజనల్ ఆఫీసర్ల యుత్తర్వులకు లోనై పని జరుపుచుండవలెను. పంచాయితీదార్లలో ఖాళీవచ్చినప్పుడు తక్కిన పంచాయితీదార్లు ఖాళీ అయిన స్థానమునకు ఇతరుల నెన్నుకొని రివిన్యూ డివిజనల్ ఆఫీసరుగారి కంగీకారమునకు పంపవలెను. వారు అంగీకరించిన తోడనే తక్కిన పంచాయితీదార్లతో పాటు వ్యవహరించు నధికారము నూతనముగ నెన్నుకొనంబడినవారికి వచ్చును. జిల్లాకలెక్టరుగారు పంచాయితీదార్ల నందఱిని తొలగింపవచ్చును. వారి హక్కులు బాధ్యతలు యింకను గలవు. ఈ పంచాయితీల పనినిగూర్చి రాష్ట్రీయప్రభుత్వమువారి అభిప్రాయమును యేమియు తెలిపినట్లు గాన్పించదుగాని ఆయా రివిన్యూ డివిజనల్ ఆఫీసర్లు కొన్ని సందర్భములలో వీరి పని తృప్తికరముగా నున్నదని యభిప్రాయపడినట్టు కనంబడుచున్నది. ఈ పంచాయితీలమీఁద తీక్ష్ణమగు ఫిర్యాదు లేమియును వచ్చినట్టులేదు. కావున మొత్తముమీఁద వీరు బాగుగనే పనిచేయుచున్నట్టు లెంచవచ్చును. తక్కినచోట్లకును ఈ పంచాయతీ పద్ధతులను వ్యాపింపఁజేయుట ప్రభుత్వమువారి కర్తవ్యము.

## ముగింపు.

సోదరులారా! సామ్రాజ్య సంరక్షణ కొఱకు సార్వభౌముని

యీదేశమును. ప్రధానమంత్రిగారి విజ్ఞప్తియు, ఢిల్లీసమావేశ సమయమున రాజప్రతినిధిగారునుడివిన ఉత్సాహజనకమగు మాటలును మన మనముల గాఢముగనిడుకొని తగినంత ద్రవ సహాయముచేయుటయేకాక మనుష్యబలమును సమకూర్చుటయు, సామ్రాజ్యములోని శక్తినవారి తోడ్పాటుచేయుటమనకును విధియే. కనుక నీకార్యములను దైవకార్యములుగ భావించి సత్వరముగఁ జేయవలెను. మఱియు వర్తమాన పరిస్థితులనుబట్టి దైవికముగ లభ్యమైన యవకాశములను విడనాడక పైన విశదీకరించినరీతిని స్వపరిపాలనా లబ్ధికి కావలసిన సక్రమాందోళనము చేయుఁడు. స్వదేశ పరిశ్రమల నారంభించి యుద్ధరింపుఁడు. ప్రజలకు ప్రబోధించి దేశీయాభివృద్ధికి కాఁగలపనులను నిర్వర్తింపుఁడు. మనయందు నిబిడీకృతములైన భావముల నుద్యమింపజేసి దేశౌన్నత్యమునకు వలయుమార్గము లన్వేషింపుఁడు. చరిత్రయందు ప్రఖ్యాతిఁగాంచిన మనదేశమును, మనమండలములను, మనప్రభువులయొక్కయు, ఆంగ్ల ప్రజలయొక్కయు సహాయమువలన సర్వవిధముల నున్నతదశకుఁ దెచ్చుటకు కావలసిన ఉత్సాహమును, శక్తియును మీకొసంగునటుల చక్రవర్తులకుఁ జక్రవర్తియగు ఈశ్వరుని ప్రార్థించుచు నింతటితో విరమించుచున్నాడను.

వందేమాతరమ్.

# 27 వ గుంటూరుమండలసభ.

## ఆహ్వానసంఘము.

1. ఉన్నవ లక్ష్మీనారాయణపంతులుగారు, బార్ - అట్ - లా.,
   ఆహ్వానసంఘాధ్యక్షుఁడు.
2. కోట చిదంబరరావుగారు, ప్లీడరు - యూనియన్ చైరుమన్.
3. వెచ్చా లక్ష్మీనరసింహముగారు. వర్తకులు
4. వెల్చూరి అప్పయ్యగారు, డిటో
5. పాటిబండ సూర్యనారాయణపంతులుగారు, ప్లీడరు.
6. అత్తలూరి సుబ్బారావుగారు, ప్లీడరు.
   ఆహ్వానసంఘ కార్యదర్శులు.
7. అత్తలూరి హయగ్రీవరావుగారు, సహాయ కార్యదర్శి.
8. భవిరిశెట్టి వెంకటప్పయ్యగారు, కోశాధిపతి.

Sectt. II—8 (a)—160,004—16-1-17.

# NOTES.

47

Page

Home MS. Depts

4317
—
19.

Guntur Dt. Conference

from the Secy. of the Dt. Association, Guntur

dated 8.5.19

A draft acknowledgement is submitted

2. It is for consideration whether translations should be obtained of the resolutions mentioned by the Secy. in his letter. If so the draft memo. to the Telugu Translator is for approval.

[initials] 20/5/19

[initials] 14.5.19

Rec. 17.5.19

Letter no. 4317-1, d. 20.5.19 to the Secretary, the Association, Guntur.

Memo. no. 4317-2 d. 20.5.19 to the Telugu Tr. to Govt.

From — do — no. 149 dated 20...

C. 4848

Please see the translations of the resolutions on pages 4-9 c.f. This Dept is concerned with the resolution ~~no. 16~~ regarding the move of Govt to the Hills on p. 7 c.f. and no action, it is submitted, appears necessary in regard to the same.

The file may be sent u.o. to the Depts.* of the Secretariat noted on the margin for any action that may be considered necessary.

REGISTRAR HOME DEPARTMENT
44 E
4 JUL 1919
SECRETARIAT

* Home (Edn)
P. W. D. (Genl. & Irrgn.)
Revenue.
& L. and M. (Medical). Rev.

[initials] 30-6-19

Recd. 1.7.19

[initials] 2.7.19

Home (Edn) no. ...

Home (Misc) no. 4317-3

43

Home (Edn.) Dept.

pages 4 & 8 of c.f.

Resolutions No 10 & 24 of the conference relate to this Dept. (and no action seems necessary in regard to them) They may be perused & the file passed on to P.W.D.

SK 4.7.19.

6.7.19

7/7/19

4.7.19

P.W.D.

Edn. No. 1580 A-1. 7.7.19

P.W.D. (B&R)

PUBLIC WORKS SECRETARIAT 8 JUL 1919

[redacted] JS

P.W. C. No 2090 Ad. 10.7.19

Resolution 11 (1) of the conference relating to the opening of Telegraph offices in the Villages of Sattenapalli & Macher... concerns this Dept. An extract has been taken for separate action – please see the procedure laid down for dealing with such resolutions in the ... with G.O. No 1002 Public § 30 The file may be passed on to P.W.D. (I) ...

II, ... Vide X on page 4 of notes to the G.O. – flag (J) in linked file.

P.W.D. I.

5.8.19

8.8.

P.W. No 2090 ...

MADRAS 1 AUG 1919

4916 A

3

44 P.W.D (Irr.)

4916/19-A

D.S.

pp 5-9 C.F.

Resolutions No. 15, 17, 19, 22 and 26 pertain to Irrigation. An extract has been taken for separate action. Vide linked file. This case may be passed on to Revenue

released.

14.8.19

14.8.19

16.8.19

P.W.D (I) No. 6
No. 4916/19A-1
18.8.19

Revenue U.O.

Rev. Dept.

Rev. 1820 D
Regd 19-8-19

The Under Secretary

pp. 7-8 C.F.

This dept. is concerned with the resolution No. 18 copy of which has been taken for separate action. Submitted the file may be passed on to Rev. Spl. dept. with reference to resolution No. 13 at pp. 4-5 C.F.

× Papers have been called for from Madras re. Sir Atkinson's remarks referred to in the resolution

15.8.19

28.8.19

Rev. Spl. 1 c/f

UNDER SECY. TO GOVT. REVENUE DEPT 1 AUG 1919

Rev. (Spl.) Dept.

To ~~Under Secy~~ Dy Collr

Rev. U.O. No. 1820 D/19-1
25.8.19

This dept. is concerned with resolution No. 13 on pp 4-5 C.F. extract of this resolution has been taken and is being submitted separately. File may be passed on to L & M (Medical) dept.

No. 1667 ... 20 AUG 1919 ... LOCAL AND MUNICIPAL DEPARTMENT

22.8.19

C. No. 2142 ... 1-9-19

22.8.19

L & M (Medical)

L&H (Medl.)

The duty of providing for medical relief in rural areas is primarily laid on local boards; Govt: only aid them with grants if their funds are inadequate for the purpose. The District and Taluk Boards concerned should have been approached by the Dt. Conference.

Thro' ~~Local Section~~

3/9

3/9 See

4.9.19

L&H No. 2142 ... 5-9-19

Home (Mis) Dept.

For the Regr.

~~Resolution No~~

Resolution No 11(2) regarding postal arrangements at Sattenapalli and resolution No 16 regarding the move of Govt. to the Hills relate to this Dept. and no special action seems necessary in regard to them.

It is for orders whether the papers may be 'recorded' after perusal by H.M. Draft submitted.

C No. 5754 Home (Mis) 5-5-19

REGISTRAR HOME DEPARTMENT -5 SEP 1919 SECRETARIAT MADRAS

SECRETARIAT GOVERNMENT OF MADRAS 15 SEP 1919 HOME DEPARTMENT

9.9.19

10.9.19

11.9.19

13/9/19

13/9/19

Guntur District Conference

Home (Mis) 46 DEPARTMENT.

Dectt. II-10 (a)—5,002 13-1-19. (6)

Recording the resolutions passed at the 27th Guntur District Conference held Sattenapalle in June 1918.

READ AGAIN G.O. No. ..., dated ... 191 .

" " " " ... " ... 191 .

READ ALSO:—

[C. No. 4317,] From the Secy Guntur District Association, No. —, dated 8. 5. 1919.

" " Memo to the Telugu Translator to Govt. No. 4317-2 d/20.5.1919.

[C. No 4848] " From the Telugu Tran. to Govt. No 149 d/20. 6. 1919.

ORDER. No. 1312, dated 15-9-1919.

Mis

Recorded

precedent vide G.O. No. 661 Home (Mis) 14.9.18

(K)

9.9.19

10.9.19

11.9.19

When given for copying
When copied ______
When examined ______
When signed ______ } 191 .

READ AGAIN G.O. No. 191 . DATED

CURRENT No.

ENCLOSURES TO C. No.

ORDER OF GOVERNMENT .. .. .. A A A A A A A

LETTER OF GOVERNMENT.

STATEMENT WITH DITTO.

PAPERS NOT FILED UP, BEING MEANT FOR DESPATCH IN ORIGINAL.

N.B.—

A = Copy in full.
B = Not to be copied.
P = Copy abstract only.
Q = Copy heading only.